RNI TELTEL/2024/89620

నేటి
# శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

Gk MEDiA

పచురణ : హైదరాబాద్, రంగారెడ్డి, సంపుటి 02, సంచిక 133, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, ఆదివారం - 24 - ఆగష్టు - 2025 , వెల రూ.5/-

## ఈ ప్రపంచంలో ఏదీ వృథా కాదు

ఆలోచనా విధానం మారితేనే స్వర్ణాంధ్ర సాధ్యమన్న సీఎం

అక్టోబర్ 2 నాటికి మున్సిపాలిటీలలో చెత్త పూర్తి తొలగింపునకు హామీ

గత ప్రభుత్వం చెత్తపై పన్ను వేసి, తొలగింపును గాలికొదిలేసిందని విమర్శ

పెద్దాపురంలో 100 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేస్తామని ప్రకటన

సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేసి చూపామని వెల్లడి

సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వానికి రెండు కళ్లలాంటివని స్పష్టం




అమరావతి: రాష్ట్ర ప్రజల ఆలోచనా విధానంలో మార్పు వచ్చినప్పుడే స్వర్ణాంధ్ర నిర్మాణం సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. పరిశుభ్రమైన ఆలోచనలతోనే రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించగలమని ఆయన స్పష్టం చేశారు. శనివారం కాకినాడ జిల్లా పెద్దాపురంలో నిర్వహించిన 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' మిగతా.. 2లో




## జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఎన్నికల్లో అధికార పార్టీకి అవకాశమివ్వాలి

పొన్నం ప్రభాకర్

- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలన్న మంత్రి
- జూబ్లీహిల్స్‌లో 6 వేల కొత్త రేషన్ కార్డులు ఇచ్చామన్న మంత్రి
- పెండింగ్‌లో ఉన్న ప్రభుత్వ పథకాలను పూర్తి చేయాలని సూచన

## బాబు సర్కార్ అప్పులు.. కాగ్ నివేదికపై వైఎస్ జగన్ రియాక్షన్

### ఏపీ ఆర్థిక పరిస్థితిపై వైఎస్ జగన్ ఆందోళన

ఆదాయాలు తగ్గిపోయి, అప్పులు పెరిగి పోవడంపై వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై కాగ్ నివేదికలు ఆందోళన కలిగిస్తున్నాయి





తాడేపల్లి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆందోళ వ్యక్తం చేశారు. ప్రధానంగా ఆదాయాలు తగ్గిపోయి, అప్పులు పెరిగిపోవడంపై వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు కాగ్ నివేదికలను ఉటంకిస్తూ వైఎస్ జగన్ తన సోషల్ మీడియా అకౌంట్ 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. 'రాష్ట్ర ప్రభుత్వ ఆదాయాలు భారీగా తగ్గి, అప్పులు పెరిగి పోతున్నాయి. కూటమి ప్రభుత్వ విధానాలతోనే ఈ పరిస్థితి ఏర్పడింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై కాగ్ నివేదికలు ఆందోళన కలిగిస్తున్నాయి. 2019-24 మధ్య మిగతా.. 2లో



## హైదరాబాద్ వచ్చేయండి..

- ఓపెన్ ఏఐ సీఈఓకు కేటీఆర్ ఆహ్వానం
- వచ్చే నెల భారత్ కు వస్తున్న ఓపెన్ ఏఐ సీఈవో
- ఓపెన్ ఏఐకి హైదరాబాద్ సరైన ప్రవేశ ద్వారమన్న కేటీఆర్
- భారత్ లో తొలి కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని విన్నపం మిగతా.. 2లో

## నిండుకుండలా జూరాల ప్రాజెక్టు..

### ప్రకాశం బ్యారేజ్ నుంచి సముద్రంలోకి లక్షల క్యూసెక్కుల నీరు

కర్ణాటక, మహారాష్ట్రలలో భారీ వర్షాలతో కృష్ణానదికి పోటెత్తిన వరద




జూరాల ప్రాజెక్టు నుంచి వచ్చిన నీటిని వచ్చినట్టే వదులుతున్న అధికారులు

ప్రకాశం బ్యారేజీ నుంచి సముద్రంలోకి వెళుతున్న 3 లక్షల క్యూసెక్కులకు పైగా నీరు




## మోదీ చైనా, జపాన్ పర్యటనల షెడ్యూల్ ఖరారు...

- ఈ నెల 29 నుంచి ప్రధాని మోదీ విదేశీ పర్యటన
- జపాన్, చైనా దేశాల్లో నాలుగు రోజుల పాటు పర్యటన
- ఏడేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత చైనాకు వెళ్లనున్న మోదీ
- జపాన్ కొత్త ప్రధాని ఇషిబాతో తొలి సమావేశం

## "వదల బొమ్మాళీ" అంటున్న వైసీపీని

# భూస్థాపితం చేయాలి

### పెద్దాపురం సభలో చంద్రబాబు ఫైర్

పెద్దాపురంలో సీఎం చంద్రబాబు పర్యటన

వైసీపీ చేసేవి విష రాజకీయాలంటూ విమర్శలు

ఫేక్ ప్రచారాలే వైసీపీ సిద్ధాంతం అని ఆగ్రహం

రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా కుట్రలు చేస్తున్నారని ఆరోపణలు




అమరావతి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఫేక్ ప్రచారాలు, రౌడీయిజం, తప్పుడు విధానాలనే సిద్ధాంతాలుగా చేసుకుని పనిచేస్తోందని, వారిది విషపూరిత రాజకీయమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పెద్దాపురంలో జరిగిన ఓ బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, గత పదేళ్లలో వైసీపీ అనుసరించిన కుట్రపూరిత రాజకీయాలను పది కీలక సంఘటనలతో ప్రజల ముందుంచారు. ఎన్నికల్లో ఘోర పరాజయం పాలైనా వైసీపీ తీరు మారలేదని, 'అరుంధతి' సినిమాలో భూతంలా 'నిన్ను వదల బొమ్మాళీ' అంటూ మళ్లీ ప్రజలను పీడించేందుకు ప్రయత్నిస్తోందని, అలాంటి పార్టీని పూర్తిగా భూస్థాపితం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. గత 10 ఏళ్లలో జరిగిన ఓ 10 ఘటనలు మీకు చెబుతాను. వాటి ద్వారా మన రాష్ట్రంలో ఎలాంటి రాజకీయ పార్టీ ఉందో, వాళ్ల క్రిమినల్ పాలిటిక్స్ ఎలా ఉంటాయో మీరే అర్థం చేసుకోండి.

1. వివేకా హత్య కేసు: బాబాయి హత్య అనేది దేశంలోనే క్రిమినల్ పాలిటిక్స్‌కు కేస్ స్టడీ.. అవునా, కాదా? తప్పుడు ప్రచారం చేసి ఎన్నికల్లో లబ్ధి పొందారా లేదా? 2. కోడి కత్తి డ్రామా: ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నాడు కోడి కత్తి డ్రామా ఎలా ఆడారో....అధికారంలోకి వచ్చిన తరువాత ఆ కేసు ఎటుపోయిందో మీరు గుర్తుతెచ్చుకోవాలి. దీన్ని మిస్టరీగా మార్చారు.

3. గులకరాయి దాడి: సీఎంగా ఉండి గులకరాయితో హత్యాయత్నం అంటూ కట్టు కట్టుకుని ఎన్నికల డ్రామా ఆడారు.

4. డయాఫ్రమ్ వాల్: అసమర్థతో, నిర్లక్ష్యంతో, అహంకారంతో పోలవరం ప్రాజెక్టు డయాఫ్రమ్ వాల్ కొట్టుకుపోవడానికి కారణమై...ఆ నెపాన్ని మాపైనే నెట్టారు.

5. పింఛన్ల నిలిపివేత: 2024 ఎన్నికల సమయంలో వాలంటీర్లతో పింఛన్లు ఇవ్వొద్దంటే ఏకంగా ఇంటి కెళ్లి పింఛను ఇవ్వడమే ఆపేశారు. మండుటెండల్లో 16 మంది వృద్ధుల ప్రాణాలు తీసి దానికి చంద్రబాబు కారణం అని సొంత మీడియా ద్వారా ఊదర గొట్టారు.

6. సింగయ్య మృతి: పరామర్శల పేరుతో యాత్రలు చేస్తున్నారు. ఈ రాజకీయ ఉనికి యాత్రల కోసం అమానుషంగా తమ వెహికల్‌తో తొక్కించి సింగయ్య అనే కార్యకర్త ఉసురు తీశారు. వీడియో బయటపడే వరకు అసలు ఏం జరిగిందనే విషయాన్ని దాచిపెట్టారంటే ఏ స్థాయి క్రిమినల్స్ అనేది అర్థం చేసుకోవాలి. మిగతా.. 2లో

అంతరిక్ష రంగంలో 'ప్రైవేట్'కు

## ప్రధాని మోదీ భారీ టార్గెట్

రాబోయే ఐదేళ్లలో 5 యూనికార్న్‌లు సృష్టించాలని పిలుపు




ప్రస్తుతం ఐదుగా ఉన్న రాకెట్ ప్రయోగాలను ఏటా 50కి పెంచాలని సూచన

గత 11 ఏళ్ల సంస్కరణలతో 350 స్టార్టప్‌లు వచ్చాయన్న ప్రధాని

యోగి చేశాడా.. అమిత్ షా చేశాడా..

## నేనెందుకు రాజీనామా చేయాలి?: సిద్ధరామయ్య

ప్రతిపక్ష ఎమ్మెల్యేల డిమాండ్ పై కర్ణాటక సీఎం సిద్ధరామయ్య ఫైర్




బీజేపీ మంత్రులు రాజీనామా చేయలేదేమని ప్రశ్న

చిన్నస్వామి స్టేడియం తొక్కిసలాట ఘటనపై అసెంబ్లీలో రచ్చ

## కాళేశ్వరంపై సీబీఐ విచారణ జరపాలి కిషన్ రెడ్డి డిమాండ్

కాళేశ్వరంపై కమిషన్ నివేదిక ప్రకారం సీబీఐ విచారణ జరపాలన్న కిషన్ రెడ్డి

హైదరాబాద్‌లో 4 లక్షల బోగస్ ఓట్లు ఉన్నాయని ఆరోపణ

రాష్ట్రానికి మరో 50 వేల టన్నుల యూరియా సరఫరాకు హామీ



హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదిక ప్రకారం సీబీఐ విచారణ జరిపించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ నివేదికపై రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచి చూస్తామని మిగతా.. 2లో

వాట్సాప్‌లో పెళ్లి పిలుపు.. క్లిక్ చేస్తే ఖాతా ఖాళీ!...

## కొత్త స్కామ్‌తో జాగ్రత్త!

పెళ్లి పత్రికల పేరుతో వాట్సాప్‌లో కొత్త తరహా సైబర్ మోసాలు




మహారాష్ట్రలో ప్రభుత్వ ఉద్యోగి ఖాతా నుంచి రూ.1.90 లక్షలు చోరీ

ఏపీకే ఫైల్ డౌన్‌లోడ్ చేయించడమే నేరగాళ్ల లక్ష్యం

## పాక్‌తో వ్యవహారాల్లో మూడో వ్యక్తి జోక్యం అంగీకరించబోం

భారత్-పాక్ మధ్యవర్తిత్వంపై ట్రంప్ వ్యాఖ్యలు... జైశంకర్ కీలక వ్యాఖ్యలు

భారత్-పాక్ మధ్యవర్తిత్వంపై ట్రంప్ వాదనల ఖండన




- ట్రంప్ వ్యాఖ్యలను కొట్టిపారేసిన విదేశాంగ మంత్రి జైశంకర్
- 50 ఏళ్లుగా ఇదే భారత విధానమని స్పష్టీకరణ
- దేశ ప్రయోజనాల విషయంలో ప్రభుత్వం చాలా స్పష్టంగా ఉంది

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక



# మోదీ చైనా, జపాన్ పర్యటనల షెడ్యూల్ ఖరారు...

ఢిల్లీ: ఏడేళ్ల తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చైనాలో పర్యటించనున్నారు. అమెరికాతో భారత్ కు గ్యాప్ పెరిగిన నేపథ్యంలో ఈ పర్యటన ప్రస్తుతం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ నెలాఖరులో జపాన్, చైనా దేశాల్లో ఆయన నాలుగు రోజుల పాటు అధికారికంగా పర్యటించనుండగా, ఇందుకు సంబంధించిన షెడ్యూల్ ఖరారైంది. ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకోవడమే లక్ష్యంగా ఈ పర్యటన సాగుతుంది. షెడ్యూల్ ప్రకారం, ఆగస్టు 31, సెప్టెంబర్ 1వ తేదీల్లో మోదీ చైనాలో పర్యటిస్తారు. అక్కడ తియాన్‌జిన్‌లో జరగనున్న షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) శిఖరాగ్ర సదస్సులో ఆయన పాల్గొంటారు. ఏడేళ్ల క్రితం 2018లో కింగ్‌డావోలో జరిగిన ఎస్‌సీవో సదస్సు కోసం మోదీ చివరిసారిగా చైనా వెళ్లారు. ఇరు దేశాల మధ్య సంబంధాలను మెరుగుపరుచుకునే ప్రయత్నాలు జరుగుతున్న ప్రస్తుత తరుణంలో ఈ పర్యటనకు రాజకీయంగా ఎంతో ప్రాధాన్యత ఏర్పడింది. ఈ సదస్సులో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు పుతిన్ వంటి కీలక నేతలు కూడా పాల్గొననున్నారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ తొలుత జపాన్ వెళ్తారు. ఆ దేశ ప్రధాని షిగేరు ఇషిబా ఆహ్వానం మేరకు ఆగస్టు 29, 30 తేదీల్లో అక్కడ పర్యటిస్తారు. ఇది ప్రధాని మోదీకి 8వ జపాన్ పర్యటన కాగా, ఆ దేశ నూతన ప్రధాని ఇషిబాతో జరగనున్న తొలి శిఖరాగ్ర సమావేశం కావడం విశేషం. ఈ 15వ భారత్-జపాన్ వార్షిక శిఖరాగ్ర సమావేశంలో ఇరు దేశాల అధినేతలు పాల్గొంటారు. ఈ సమావేశంలో రక్షణ, భద్రత, వాణిజ్యం, ఆర్థిక వ్యవస్థ, సాంకేతికత, ఆవిష్కరణలు వంటి కీలక రంగాలపై ప్రధానంగా చర్చించనున్నట్లు తెలుస్తోంది. వీటితో పాటు ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై కూడా ఇద్దరు నేతలు తమ అభిప్రాయాలను పంచుకోనున్నారు. ఈ పర్యటన ద్వారా ఇరు దేశాల మధ్య స్నేహపూర్వక సంబంధాలు మరింత పటిష్టం కానున్నాయి.

# యోగి చేశాడా.. అమిత్ షా చేశాడా.. నేనెందుకు రాజీనామా చేయాలి?: సిద్ధరామయ్య

కర్ణాటక: బెంగళూరు చిన్నస్వామి స్టేడియంలో జరిగిన తొక్కిసలాట ఘటన అంశం కర్ణాటక అసెంబ్లీని కుదిపేసింది. ఈ ఏడాది జూన్ 4న జరిగిన ఈ దురదృష్టకర ఘటనలో పదకొండు మంది చనిపోయిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదానికి నైతిక బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తన పదవికి రాజీనామా చేయాలని ప్రతిపక్ష బీజేపీ ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ పై సిద్ధరామయ్య స్పందిస్తూ.. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఇలాంటి ప్రమాదాలు జరిగినపుడు అక్కడి ముఖ్యమంత్రులు రాజీనామా చేయలేదేమని ప్రశ్నించారు. ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ లో కుంభమేళా సందర్భంగా తొక్కిసలాట జరిగి 39 మంది చనిపోయారని గుర్తుచేస్తూ.. నైతిక బాధ్యత వహిస్తూ యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ఎందుకు రాజీనామా చేయలేదని నిలదీశారు. 2008లో హిమాచల్ ప్రదేశ్ లోని నైనా దేవీ ఆలయంలో తొక్కిసలాట జరిగి 162 మంది భక్తులు ప్రాణాలు కోల్పోయారని, అప్పుడు కూడా ఆ రాష్ట్రాన్ని పాలించిన బీజేపీ సీఎం ప్రేమ్ కుమార్ ధుమాల్ కూడా రాజీనామా చేయలేదని గుర్తుచేశారు. 2008 సెప్టెంబర్ 30న రాజస్థాన్ లోని జోధ్ పూర్ చాముండి దేవీ ఆలయంలో తొక్కిసలాట జరిగి 250 మంది చనిపోయారని, అప్పుడు సీఎం పదవిలో ఉన్న బీజేపీ నేత వసుంధరా రాజే కూడా రాజీనామా చేయలేదని గుర్తుచేశారు. 2022లో ఐపీఎల్ టైటిల్ గెల్చుకున్న గుజరాత్ టైటాన్ జట్టు కరోనా వ్యాప్తి పీక్ స్టేజీలో ఉన్న సమయంలోనూ విజయోత్సవాలు జరుపుకుందని, అందులో సాక్షాత్తూ కేంద్ర హోంమంత్రి అమిత్ షా కుటుంబం, గుజరాత్ సీఎం భూపేంద్ర పాటిల్ కూడా పాల్గొన్నారని చెప్పారు. ఓవైపు మహమ్మారి వేగంగా వ్యాపిస్తున్న సమయంలో విజయోత్సవాల పేరుతో భారీగా జనం గుమిగూడినా ఎవరూ నైతిక బాధ్యత వహించలేదని కర్ణాటక సీఎం సిద్ధరామయ్య తీవ్రంగా మండిపడ్డారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎంతటి ఘోరం జరిగినా ఎవరూ నైతిక బాధ్యత వహించరు, బీజేపీ సీఎంలు, మంత్రులు రాజీనామా చేయరు కానీ కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు మాత్రం రాజీనామా చేయాలని అదే బీజేపీ నేతలు డిమాండ్ చేస్తారంటూ సిద్ధరామయ్య ఎద్దేవా చేశారు.

## నిండుకుండలా జూరాల ప్రాజెక్టు..
### ప్రకాశం బ్యారేజ్ నుంచి సముద్రంలోకి లక్షల క్యూసెక్కుల నీరు

అమరావతి: ఎగువ రాష్ట్రాలైన కర్ణాటక, మహారాష్ట్రలలో గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కృష్ణానది ఉగ్రరూపం దాల్చింది. నదికి వరద పోటెత్తడంతో జోగులాంబ గద్వాల జిల్లాలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు భారీగా నీరు వచ్చి చేరుతోంది. దీంతో అప్రమత్తమైన అధికారులు ప్రాజెక్టుకు ఉన్న 37 గేట్లను ఎత్తివేసి, వచ్చిన నీటిని వచ్చినట్లే దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం జూరాల ప్రాజెక్టులోకి 3,77,000 క్యూసెక్కుల వరద నీరు వస్తుండగా, అధికారులు దాదాపు అంతే స్థాయిలో అంటే 3,69,874 క్యూసెక్కుల నీటిని 37 గేట్లు, విద్యుత్ కేంద్రం నుంచి కాలువల ద్వారా కిందకు వదులుతున్నారు. ఈ సీజన్‌లో జూరాల గేట్లు ఎత్తడం ఇది ఐదోసారి కావడం గమనార్హం. జూరాల నుంచి విడుదలైన వరద నీరు శ్రీశైలం జలాశయానికి పోటెత్తుతోంది. దీంతో శ్రీశైలం డ్యామ్ అధికారులు కూడా 8 క్రస్ట్ గేట్లను ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నారు. కృష్ణానది పరవళ్లు తొక్కుతుండటంతో, ఈ జలదృశ్యాన్ని వీక్షించేందుకు పర్యాటకులు శ్రీశైలానికి పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్, పులిచింతల మీదుగా ప్రకాశం బ్యారేజీ వరకు కృష్ణా నదిపై ఉన్న అన్ని ప్రధాన ప్రాజెక్టుల గేట్లను అధికారులు ఎత్తి ఉంచారు. వరద ఉధృతిని నియంత్రించేందుకు ఎప్పటికప్పుడు నీటిని దిగువకు వదులుతున్నారు. ఫలితంగా, ప్రకాశం బ్యారేజీ నుంచి సుమారు 3 లక్షల క్యూసెక్కులకు పైగా వరద నీరు నేరుగా సముద్రంలో కలిసిపోతోంది.

# “వదల బొమ్మాళీ” అంటున్న వైసీపీని భూస్థాపితం చేయాలి

7. వీడియో మార్ఫింగ్: జనం తనకోసం ఎగబడుతున్నట్లుగా బిల్డప్ ఇష్యూ ప్రజలను మోసం చేస్తున్నారు. నెల్లూరు పర్యటనలో బంగారుపాళ్యం జనాన్ని చూపించి మిక్స్ చేసి చూపించారు.

8. మునిగింది రాజధాని కాదు...వైసీపీ: రాజధాని అమరావతిపై ఎప్పుడూ విషం కక్కే వైసీపీ...అమరావతి మునిగింది అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారు. అమరావతిపై విషం చిమ్మలనే ప్రయత్నంలో రాష్ట్ర బ్రాండ్ ను కూడా దెబ్బ తీస్తున్నారు. రాజధాని మునగలేదు...విష ప్రచారంలో వైసీపీ మునిపోయింది. రాజకీయంగానూ పూర్తిగా మునిగిపోతుంది.

9. పెట్టుబడులు వద్దంటూ లేఖలు: తాము అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రంలో కంపెనీలను వెళ్లగొట్టిన వైసీపీ పాలకులు... ప్రతిపక్షంలోనూ కుట్రలు కొనసాగిస్తూ చేస్తున్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు రానివ్వకుండా సంస్థలకు లేఖలు రాస్తున్నారు. 10. పింఛన్లపై తప్పుడు ప్రచారాలు: ఇప్పుడు మళ్లీ పింఛన్లపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. వాళ్ల హయాంలో వేలు, లక్షల మంది అనర్హులకు,పార్టీ కార్యకర్తలకు పింఛన్లు ఇచ్చారు. వీటిపై వెరిఫికేషన్ జరుగుతుంటే...4 లక్షల పింఛన్లు తీసేశారు అని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఒక్క పింఛను కూడా ఇప్పటివి తీయలేదు. అర్హులైన ఏ ఒక్క పింఛను కూడా తీసేది లేదు. అనర్హులకు తప్పుడు పత్రాలతో పింఛన్లు ఇప్పించారు. అలాంటి వారి పింఛన్లు తొలగిస్తాం. ఇదీ... వైసీపీ నీచ రాజకీయం......ఇవి కేవలం 10 ఉదాహరణలు మాత్రమే, వాళ్ల రాజకీయం ఏంటో...వాళ్ల పోకడలు, విషపు ఆలోచనలు ఏంటో ప్రజలు అర్థం చేసుకోవాలి... 2024 ఎన్నికల తీర్పు తరువాత వాళ్లు మారలేదు. మీరంతా పాతాళానికి తొక్కేసినా అరుంధతి సినిమాలో భూతం “నిన్ను వదల బొమ్మాళీ వదల” అంటూ వెనుక పడినట్లు మళ్లీ బయటకు వస్తున్నారు. పూర్తిగా భూ స్థాపితం చేయాల్సిందే... అని చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రస్తుతం పింఛన్ల వెరిఫికేషన్ జరుగుతుంటే, నాలుగు లక్షల పింఛన్లు తీసేశారంటూ మరో దుష్ప్రచారానికి తెరలేపారని అన్నారు. “వారి హయాంలో వేలమంది అనర్హులకు, పార్టీ కార్యకర్తలకు పింఛన్లు ఇచ్చారు. వాటిని మాత్రమే తొలగిస్తాం. అర్హులైన ఒక్కరి పింఛను కూడా తీసేది లేదు” అని ఆయన స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో ఒక తప్పుడు పోస్టు పెట్టడం, దాన్ని తమ అనుకూల మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయడమే వైసీపీ రాజకీయమని చంద్రబాబు విమర్శించారు. తమది అభివృద్ధి, సంక్షేమం, విజన్‌తో కూడిన రాజకీయమైతే, వైసీపీది అనర్థం, సంక్షోభం, క్రిమినల్ రాజకీయమని అభివర్ణించారు. ఇలాంటి పార్టీ రాష్ట్రానికి అవసరం లేదని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.

## ఫిరాయింపు ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు.. బీఆర్ఎస్‌కు ప్లస్?

హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు స్పీకర్ గడ్డం ప్రసాద్ తాజాగా నోటీసులు ఇచ్చారు. పార్టీ ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలలో నిన్న ఐదుగురికి నోటీసులు పంపించారు. నేడు మరో ఐదుగురికి నోటీసులు ఇవ్వనున్నట్టు సమాచారం. కాగా, సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చారు. కాగా, న్యాయ నిపుణులతో చర్చించిన తర్వాత నోటీసులు ఇచ్చినట్టు తెలుస్తోంది. స్పీకర్ నోటీసులతో ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఏం చేస్తారనే అంశంపై ఉత్కంఠ నెలకొంది. దీంతో, తెలంగాణ రాజకీయాలు మరోసారి చర్చనీయాంశంగా మారాయి. అయితే, స్పీకర్ నోటీసులతో ఫిరాయింపు నేతలు తిరిగి బీఆర్ఎస్ గూటికి చేరుతారా? లేక రాజీనామా చేస్తారా? అనేది తేలాల్సి ఉంది. ఇక, బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరారంటూ గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి స్పీకర్ నోటీసులు జారీ చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన ఫిర్యాదులపై వెంటనే వివరణ ఇవ్వాలని ఆ నోటీసులలో పేర్కొన్నారు. అదేవిధంగా మరో నలుగురు ఎమ్మెల్యేలకు కూడా స్పీకర్ నుంచి నోటీసులు అందినట్లుగా సమాచారం. అయితే, స్పీకర్ ప్రసాద్ కుమార్ నోటీసులపై ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. తనకు వచ్చిన నోటీసులకు త్వరలోనే సమాధానమిస్తానని అన్నారు. తాను అసలు పార్టీ మారలేదని.. కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లలేదని స్పష్టం చేశారు. గద్వాల నియోజకవర్గ అభివృద్ధి కోసమే తాను సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశానని చెప్పుకొచ్చారు. ఇప్పటికీ బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతున్నానని ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. మరోవైపు.. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌కు ఇంకా స్పీకర్ నోటీసులు అందలేదు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలోకి దిగి జగిత్యాల ఎమ్మెల్యేగా గెలుపొందిన సంజయ్. ఆ తర్వాత కాంగ్రెస్‌తో కలిసి పనిచేస్తున్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్. అయితే, కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వం తీసుకోకపోవడంతో ఎమ్మెల్యేకి నోటీసులపై ఉత్కంఠ నెలకొంది. ఇప్పటివరకూ బీఆర్ఎస్‌కు రాజీనామా చేయని సంజయ్. దీంతో, సంజయ్‌కు నోటీసులు ఇస్తారా? లేదా? అని స్థానికంగా చర్చ నడుస్తోంది.

# కాళేశ్వరంపై సీబీఐ విచారణ జరపాలి

మొదటి పేజి తరువాయి

ఈ నివేదికపై రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచి చూస్తామని ఆయన అన్నారు. ఈరోజు మీడియాతో మాట్లాడుతూ, హైదరాబాద్‌లో దాదాపు 4 లక్షల డబుల్ ఓట్లు ఉన్నాయని, రాష్ట్రంలో ఓటర్ల జాబితాను సమగ్రంగా సవరించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. తాము ఓట్ల చోరీకి పాల్పడితే లోక్‌సభలో తమ పార్టీ సీట్లు ఎందుకు తగ్గాయని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రానికి యూరియా సరఫరా అంశంపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనతో ఫోన్‌లో మాట్లాడారని కిషన్ రెడ్డి తెలిపారు. తెలంగాణకు అదనంగా 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా కావాలని కోరారని, రాష్ట్రానికి రావాల్సిన వాటాను తప్పకుండా పంపిస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం సాంకేతిక కారణాల వల్ల రామగుండం ఫ్యాక్టరీలో యూరియా ఉత్పత్తి నిలిచిపోయిందని ఆయన వివరించారు. పార్టీ ఫిరాయింపుల అంశంపై స్పందిస్తూ, ఈ విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండూ దొందూ దొందేనని విమర్శించారు. బీజేపీలోకి ఎవరైనా రావాలనుకుంటే, తమ పదవులకు రాజీనామా చేసి రావాలని ఆయన స్పష్టం చేశారు. మొయినాబాద్ ఫాం హౌస్ కేసుతో తమ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని మరోసారి తేల్చి చెప్పారు. హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టుపై మాట్లాడుతూ, మెట్రో ప్రస్తుతం నష్టాల్లో నడుస్తోందని, దీంతో కొత్త లైన్ల నిర్మాణానికి ఎల్ అండ్ టీ సంస్థ సుముఖంగా లేదని అన్నారు. అయితే, మెట్రో రెండో దశ విస్తరణకు కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని భరోసా ఇచ్చారు. బీహార్‌లో బీజేపీ తప్పకుండా అధికారం చేపడుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# ఈ ప్రపంచంలో ఏదీ వృథా కాదు

‘స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర’ సభలో పాల్గొన్న ఆయన, ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ ప్రపంచంలో ఏదీ వృథా కాదని, చెత్త నుంచి కూడా సంపదను సృష్టించవచ్చని అన్నారు. పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని సీఎం గుర్తుచేశారు. అపరిశుభ్రత కారణంగానే అంటువ్యాధులు ప్రబలుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. గత వైకాపా ప్రభుత్వం చెత్తపై పన్ను విధించిందే తప్ప, దానిని తొలగించే బాధ్యతను పూర్తిగా విస్మరించిందని ఆయన విమర్శించారు. “ప్రజారోగ్యాన్ని గత పాలకులు ఏమాత్రం పట్టించుకోలేదు. రాబోయే అక్టోబర్ 2వ తేదీ నాటికి రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలను చెత్త రహితంగా మారుస్తాం” అని చంద్రబాబు హామీ ఇచ్చారు. చెత్త నుంచి సంపద సృష్టించడంతో పాటు, ఈ-వేస్ట్‌ను రీసైక్లింగ్ చేసే విధానాలపై ప్రభుత్వం దృష్టి సారించిందని తెలిపారు. ఈ సందర్భంగా పెద్దాపురంలో 100 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. సంపద సృష్టించి, ప్రజల ఆదాయాన్ని పెంచడం తమ ప్రభుత్వానికి తెలుసని చంద్రబాబు అన్నారు. “అప్పులు చేసి సంక్షేమ పథకాలు అమలు చేస్తే అవి ఎక్కువ కాలం నిలవవు. సూపర్ సిక్స్ అసాధ్యమన్న వారి విమర్శలను తిప్పికొట్టి, దానిని సూపర్ హిట్‌గా మార్చాం” అని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అన్నదాత సుఖీభవ కింద రైతులకు నగదు జమ చేస్తోందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏటా మూడు గ్యాస్ సిలిండర్లు అందిస్తోందని వివరించారు. రాష్ట్రంలోని 40 వేల హెయిర్ కటింగ్ సెలూన్లకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని, పీ-4 కార్యక్రమం ద్వారా పేదరిక నిర్మూలనకు కృషి చేస్తున్నామని చెప్పారు. “ప్రతి ఒక్కరి ఆదాయం పెరిగి, అందరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే నా ఆకాంక్ష” అని ముఖ్యమంత్రి తెలిపారు. సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేసుకుంటూ అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసేలా తమ ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు.

# బాబు సర్కార్ అప్పులు.. కాగ్ నివేదికపై వైఎస్ జగన్ రియాక్షన్

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై కాగ్ నివేదికలు ఆందోళన కలిగిస్తున్నాయి. 2019-24 మధ్య మా ప్రభుత్వంపై టీడీపీ, జనసేన పార్టీలు పదేపదే అబద్దాలు చెప్పాయి. రాష్ట్రంలో ఆదాయ వృద్ధి తగ్గిందనీ, అభివృద్ధి అనేదే లేదని తప్పుడు ప్రచారం చేశాయి. తాము అధికారంలోకి వస్తే సంపద సృష్టిస్తామంటూ కూటమి నేతలు నమ్మబలికారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ఆదాయాలు భారీగా తగ్గాయి. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వ సొంత ఆదాయాలు కేవలం 3.08% మాత్రమే పెరిగాయి. కేంద్ర ప్రభుత్వ ఆదాయాల వృద్ధి 12.04% పెరగగా, ఏపీ ఆదాయం భారీగా తగ్గిపోయింది. కూటమి ప్రభుత్వం చెప్పినట్టు నిజంగానే ఏపీ ఆర్థిక వృద్ధి 12.02% ఉంటే, మరి ఆదాయం పెరుగుదల 3.08% దగ్గరే ఎందుకు ఆగిపోయింది?, గతేడాదితో పోల్చితే ఈఏడాది కొంత ఆశాజనకంగా ఉంటుందనుకుంటే మొదటి నాలుగు నెలల్లో కూడా అదే పరిస్థితి నెలకొంది.

బాబు సర్కార్ అప్పులు.. కాగ్ నివేదికపై వైఎస్ జగన్ రియాక్షన్

ప్రజల్లో కొనుగోలు శక్తి కూడా బాగా తగ్గిపోయింది. కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఆదాయాల వృద్ధి పది శాతం ఉండాల్సి ఉండగా, కేవలం 2.39% మాత్రమే ఉంది. మా హయాంలో అన్ని రకాల అప్పులు కలిపి రూ.3,32,671 కోట్లు మాత్రమే. కానీ టీడీపీ కూటమి ప్రభుత్వం ఈ 14 నెలల్లోనే ఏకంగా రూ. 1,86,361 కోట్లు అప్పు చేసింది. అంటే మా ఐదేళ్ల హయాంలో చేసిన అప్పుల్లో ఇప్పటికే 56% చేశారు. ఆదాయాలు తగ్గి, అప్పులు పెరిగిపోతున్న ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం పునరాలోచన చేయాలి. అన్ని స్థాయిల్లో పెరిగిన అవినీతిని అరికట్టాలి’ అని వైఎస్ జగన్ డిమాండ్ చేశారు.

## ఇది సహజంగా ఏర్పడిన కొరత కాదు...
## కూటమి నేతలు సృష్టిస్తున్న కృత్రిమ సంక్షోభం: షర్మిల

అమరావతి: రాష్ట్రంలో రైతులు తీవ్ర యూరియా కొరత ఎదుర్కొంటున్నారంటూ ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కూటమి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఇది సహజంగా ఏర్పడిన కొరత కాదని, అధికార పార్టీ నేతలు సృష్టిస్తున్న కృత్రిమ సంక్షోభమని ఆమె ఆరోపించారు. ఖరీఫ్ సీజన్‌లో ఎరువుల కోసం రైతులు పడుతున్న అవస్థలు వర్ణనాతీతంగా ఉన్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ.. ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారం రూ. 266కు అమ్మాల్సిన యూరియా బస్తాను బహిరంగ మార్కెట్‌లో రూ. 500కు అమ్ముతున్నారని, దీని వెనుక పెద్ద దందా నడుస్తోందని ఆరోపించారు. రాష్ట్రానికి ఇప్పటికే 6.34 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కోటా చేరినట్లు ప్రభుత్వం చెబుతోందని, మరి ఆ నిల్వలు ఏమయ్యాయని ఆమె ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. రైతులకు అందాల్సిన యూరియాను అక్రమంగా గోదాములకు తరలించి, బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరలకు అమ్ముకుంటున్నారని ఆమె దుయ్యబట్టారు. రైతులు తెల్లవారుజాము నుంచే కిలోమీటర్ల మేర క్యూలలో నిలబడినా ఎరువులు దొరకడం లేదని, రైతు సేవా కేంద్రాల వద్ద ‘నో స్టాక్’ బోర్డులు దర్శనమిస్తున్నాయని షర్మిల తెలిపారు. వ్యవసాయ, విజిలెన్స్ శాఖలు ఈ అక్రమ రవాణాను ఎందుకు అడ్డుకోవడం లేదని నిలదీశారు. కూటమి ప్రభుత్వానిది సాగుకు పెద్దపీట వేయడం కాదని, రైతు మెడపై కత్తిపీట పెట్టడమేనని ఆమె ఘాటుగా విమర్శించారు. ఈ యూరియా సంక్షోభంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెంటనే స్పందించి సమాధానం చెప్పాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. బ్లాక్ మార్కెట్ దందాను తక్షణమే అరికట్టి, ప్రైవేట్ వ్యాపారులపై విజిలెన్స్ దాడులు నిర్వహించాలని కోరారు. యూరియాను అక్రమంగా నిల్వ ఉంచిన వారిపై నిత్యావసర వస్తువుల చట్టం కింద కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఖరీఫ్ సీజన్‌కు అదనంగా అవసరమైన 1.5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను వెంటనే సొసైటీల ద్వారా రైతులకు సరఫరా చేసి ఆదుకోవాలని ఆమె ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని
# కలిసిన బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మల్కాజ్‌గిరి ఎంపీ, బీజేపీ నేత ఈటల రాజేందర్ కలిశారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపు అంశంపై ఆయన మంత్రిని కలిశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణకు కేంద్రం నుంచి ఎక్కువ నిధులు రావాలని బీజేపీ ఎంపీలుగా తాము కూడా కోరుకుంటామని అన్నారు. బీజేపీ ఎంపీలం అయినప్పటికీ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం అవసరమైన అనుమతులు, నిధులు ఇవ్వాలని కేంద్రాన్ని కోరుతున్నామని చెప్పారు. యూరియా సమస్య కూడా పరిష్కారం కావాలని ఆశిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర మంత్రులు బాధ్యతగా ఉండాలని, అనవసరంగా కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేయవద్దని కోరారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో తమను సంప్రదించలేదని ఈటల ఆరోపించారు. తమ దృష్టికి వచ్చిన కొందరు పేదల జాబితాను మంత్రికి ఇచ్చామని తెలిపారు. ఇందిరమ్మ పథకం కింద ఇంటి నిర్మాణం రూ. 5 లక్షలతో పూర్తయ్యే పరిస్థితి లేదని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద కనీసం రూ. 12 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించకపోవడంతో వాటిలో దొంగలు పడుతున్నారని విమర్శించారు. జవహర్ నగర్‌లో మాజీ సైనికోద్యోగులకు సంబంధించిన భూముల్లో 30 ఏళ్ల క్రితం నిర్మించిన ఇళ్లను కూల్చడం సరికాదని అన్నారు.

## అధికారిక లాంఛనాలతో సురవరం అంతిమయాత్ర... రేవంత్ రెడ్డి ఆదేశం

హైదరాబాద్: సీపీఐ సీనియర్ నేత, ఆ పార్టీ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి అంతిమయాత్రను అధికార లాంఛనాలతో నిర్వహించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారు. ఈ మేరకు తక్షణమే ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆయన ఆదేశించారు. వృద్ధాప్యం, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న సురవరం నిన్న రాత్రి గచ్చిబౌలిలోని కేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచిన విషయం తెలిసిందే. నేడు ఉదయం 9 గంటలకు గచ్చిబౌలి కేర్ ఆసుపత్రి నుంచి సురవరం భౌతికకాయాన్ని పార్టీ రాష్ట్ర కార్యాలయమైన మఖ్దూం భవన్‌కు తరలిస్తారు. అక్కడ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజల సందర్శనార్థం ఉంచుతారు. మధ్యాహ్నం 3 గంటలకు మఖ్దూం భవన్ నుంచి గాంధీ మెడికల్ కాలేజీ వరకు అంతిమయాత్ర కొనసాగుతుంది. ఊరేగింపు ప్రారంభానికి ముందు ప్రభుత్వ లాంఛనాలతో పోలీసులు ఆయన పార్థివ దేహానికి గౌరవ వందనం సమర్పిస్తారు. సాయంత్రం 5 గంటలకు వైద్య విద్యార్థుల పరిశోధనల కోసం సురవరం పార్థివ దేహాన్ని గాంధీ మెడికల్ కాలేజీకి అప్పగిస్తారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడుతో పాటు పలు పార్టీల నాయకులు హాజరయ్యే అవకాశం ఉంది.

## పాక్‌తో వ్యవహారాల్లో మూడో వ్యక్తి జోక్యం అంగీకరించబోం

ఢిల్లీ: భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలను తగ్గించేందుకు తాము మధ్యవర్తిత్వం చేశామంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలను భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ తీవ్రంగా ఖండించారు. పాకిస్థాన్‌తో ద్వైపాక్షిక సంబంధాల్లో మూడో దేశం జోక్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని ఆయన స్పష్టం చేశారు. ఢిల్లీలో జరిగిన ‘ఎకనామిక్ టైమ్స్ వరల్డ్ లీడర్స్ ఫోరమ్ 2025’ సదస్సులో ఆయన మాట్లాడుతూ, ఈ ఏడాది మే నెలలో భారత్-పాక్ మధ్య నాలుగు రోజుల పాటు నెలకొన్న ఉద్రిక్తతల సమయంలో అమెరికా జోక్యం చేసుకుందని ట్రంప్ పదేపదే చెబుతున్న మాటల్లో నిజం లేదని తేల్చిచెప్పారు. “పాకిస్థాన్‌తో మా సంబంధాల్లో మధ్యవర్తిత్వాన్ని మేం అంగీకరించబోమని 1970ల నుంచి, అంటే దాదాపు 50 ఏళ్లుగా దేశంలో ఒక జాతీయ ఏకాభిప్రాయం ఉంది” అని జైశంకర్ అన్నారు. భద్రత, ఆర్థిక సహకారం వంటి రంగాల్లో అమెరికా-పాకిస్థాన్ సంబంధాలు మళ్లీ బలపడుతున్న తరుణంలో జైశంకర్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇటీవలి కాలంలో పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్ రెండుసార్లు అమెరికాలో పర్యటించారు. ఈ పర్యటనల్లో వాణిజ్యం, ఆర్థికాభివృద్ధి, క్రిప్టోకరెన్సీ నిబంధనల వంటి అంశాలపై చర్చలు జరిగినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా జైశంకర్, దేశ ప్రయోజనాల విషయంలో తమ ప్రభుత్వ వైఖరిని కూడా స్పష్టం చేశారు. “రైతుల ప్రయోజనాలు, దేశ వ్యూహాత్మక స్వయంప్రతిపత్తి, మధ్యవర్తిత్వ వ్యతిరేకత వంటి అంశాల్లో ఈ ప్రభుత్వం చాలా నిక్కచ్చిగా ఉంది” అని ఆయన అన్నారు. తమ ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించే వారు, ఆ విషయాన్ని భారత ప్రజలకు ధైర్యంగా చెప్పాలని ఆయన సవాల్ విసిరారు. “రైతుల ప్రయోజనాలను కాపాడటానికి మీరు సిద్ధంగా లేరని ప్రజలకు చెప్పండి. వ్యూహాత్మక స్వయంప్రతిపత్తికి మీరు విలువ ఇవ్వరని చెప్పండి. మేం మాత్రం వీటికి కట్టుబడి ఉంటాం. వాటిని కాపాడుకోవడానికి ఏం చేయాలో అది చేస్తాం” అని జైశంకర్ గట్టిగా చెప్పారు.

## వాట్సాప్‌లో పెళ్లి పిలుపు.. క్లిక్ చేస్తే ఖాతా ఖాళీ!...
# కొత్త స్కామ్‌తో జాగ్రత్త!

ఢిల్లీ: టెక్నాలజీ పెరిగేకొద్దీ సైబర్ నేరగాళ్లు కూడా కొత్త పంథాల్లో రెచ్చిపోతున్నారు. వివాహ శుభలేఖ పంపినట్లు నమ్మించి, బ్యాంకు ఖాతాలను ఖాళీ చేస్తున్న ఓ కొత్త తరహా మోసం ఇప్పుడు కలకలం రేపుతోంది. మహారాష్ట్రలో ఓ ప్రభుత్వ ఉద్యోగి ఇలాంటి మోసంలో చిక్కుకొని ఏకంగా రూ.1.90 లక్షలు పోగొట్టుకున్నారు. ఈ ఘటన సైబర్ మోసాల తీవ్రతకు అద్దం పడుతోంది. మహారాష్ట్రలోని హింగోలీకి చెందిన ప్రభుత్వ ఉద్యోగికి వాట్సాప్‌లో గుర్తుతెలియని నంబర్ నుంచి ఓ సందేశం వచ్చింది. “ఆగస్టు 30న మా వివాహం, తప్పకుండా రండి. ఆనందం అనే గేట్లు తెరిచే తాళం ప్రేమే” అంటూ ఆకర్షణీయమైన మాటలతో పాటు ఓ ఫైల్‌ను జతచేశారు. దాన్ని పెళ్లి పత్రిక అనుకుని భావించిన బాధితుడు ఏమాత్రం ఆలోచించకుండా క్లిక్ చేశాడు. అది ప్రమాదకరమైన ఏపీకే (ఆండ్రాయిడ్ అప్లికేషన్ ప్యాకేజీ) ఫైల్ కావడంతో, అది ఫోన్‌లో ఇన్‌స్టాల్ అయింది. వెంటనే సైబర్ నేరగాళ్లు ఆయన ఫోన్‌ను తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఫోన్‌లోని గ్యాలరీ, కాంటాక్టులు, బ్యాంకు యాప్‌ల వివరాలను సేకరించి, క్షణాల్లో ఆయన బ్యాంకు ఖాతా నుంచి రూ.1.90 లక్షలను వేరే ఖాతాకు బదిలీ చేసేశారు. డబ్బులు పోయినట్లు గుర్తించిన బాధితుడు వెంటనే హింగోలీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, సైబర్ క్రైమ్ విభాగం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించింది. గత ఏడాది నుంచి ఇలాంటి ‘వెడ్డింగ్ ఇన్విటేషన్ స్కామ్‌లు’ ఎక్కువయ్యాయని సైబర్ నిపుణులు హెచ్చరిస్తున్నారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల ద్వారా నేరగాళ్లు ఈ మోసాలకు పాల్పడుతున్నారు. పీడీఎఫ్ ఫైల్స్ మాదిరిగా కనిపించేలా ఏపీకే ఫైల్స్‌ను పంపి, వాటిని డౌన్‌లోడ్ చేయగానే ఫోన్‌ను హ్యాక్ చేస్తున్నారు. తద్వారా డబ్బులు దొంగిలించడం లేదా వ్యక్తిగత సమాచారంతో బ్లాక్‌మెయిల్‌కు పాల్పడే ప్రమాదం ఉంది.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

గుర్తుతెలియని నంబర్ల నుంచి వచ్చే ఫైల్స్‌ను, ముఖ్యంగా '.apk' ఎక్స్‌టెన్షన్‌తో ఉన్నవాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ తెరవకూడదు. లి సందేశం తెలిసిన వారి నుంచి వచ్చినా, ఫైల్ డౌన్‌లోడ్ చేసే ముందు వారికి ఫోన్ చేసి నిర్ధారించుకోవడం సురక్షితం. ఏదైనా ఫైల్‌ను డౌన్‌లోడ్ చేసేటప్పుడు ఫోన్‌లో “ప్రమాదకరమైన ఫైల్” అని హెచ్చరిక వస్తే, వెంటనే ఆ ప్రక్రియను ఆపేయాలి. ఇలాంటి మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.

## అంతరిక్ష రంగంలో ‘ప్రైవేట్’కు
# ప్రధాని మోదీ భారీ టార్గెట్

ఢిల్లీ: భారత అంతరిక్ష రంగంలో ప్రైవేట్ రంగం కీలక పాత్ర పోషించాలని, రాబోయే ఐదేళ్లలో కనీసం ఐదు యూనికార్న్‌లను సృష్టించాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ప్రస్తుతం ఏడాదికి ఐదుగా ఉన్న రాకెట్ ప్రయోగాల సంఖ్యను 50కి పెంచే దిశగా కృషి చేయాలని ఆయన సూచించారు. శనివారం ‘జాతీయ అంతరిక్ష దినోత్సవం’ సందర్భంగా ప్రధాని వర్చువల్ విధానంలో దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. గత 11 ఏళ్లలో అంతరిక్ష రంగంలో భారత్ సాధించిన విజయాలను ప్రధాని కొనియాడారు. “భారత అంతరిక్ష ప్రయాణం మన శాస్త్రవేత్తల ప్రతిభ, నూతన ఆవిష్కరణలకు నిదర్శనం'' అని ఆయన అన్నారు. ఒకప్పుడు నిబంధనలతో వెనుకబడిన అంతరిక్ష రంగానికి తమ ప్రభుత్వం ప్రైవేటు భాగస్వామ్యం కల్పించడం ఒక వరంగా మారిందని, ఇది వరుస విజయాలకు కారణమైందని మోదీ వివరించారు. ప్రభుత్వ సంస్కరణల ఫలితంగానే ఈ రంగంలో 350కి పైగా స్టార్టప్‌లు వచ్చాయని తెలిపారు. అంతరిక్ష సాంకేతికత ఇప్పుడు ప్రభుత్వ పరిపాలనలోనూ భాగమైందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. “పంటల బీమా పథకాల కోసం శాటిలైట్ ఆధారిత అంచనాలు, మత్స్యకారులకు ఉపగ్రహాల ద్వారా సమాచారం, విపత్తుల నిర్వహణ, పీఎం గతి శక్తి మాస్టర్ ప్లాన్‌లో జియోస్పేషియల్ డేటా వాడకం వంటివి సామాన్యుడి జీవితాన్ని సులభతరం చేస్తున్నాయి” అని ఆయన వివరించారు. భవిష్యత్ ప్రణాళికల గురించి మాట్లాడుతూ, శాస్త్రవేత్తల కృషితో త్వరలోనే భారత్ ‘గగన్‌యాన్’ మిషన్‌ను ప్రయోగిస్తుందని, రాబోయే కాలంలో మన దేశం సొంతంగా అంతరిక్ష కేంద్రాన్ని (స్పేస్ స్టేషన్) కూడా నిర్మిస్తుందని మోదీ ధీమా వ్యక్తం చేశారు. అంతరిక్ష రంగంలో నూతన తరం సంస్కరణలను కొనసాగించేందుకు ప్రభుత్వానికి సంకల్పం ఉందని చెబుతూ, యువతకు అపార అవకాశాలు కల్పించే ఈ రంగం వృద్ధిలో పాలుపంచుకోవాలని ప్రైవేట్ సంస్థలను ప్రధాని ఆహ్వానించారు.

## జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఎన్నికల్లో
# అధికార పార్టీకి అవకాశమివ్వాలి

హైదరాబాద్: జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఎన్నికల్లో అధికార పార్టీకి అవకాశం ఇస్తే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజాభవన్‌లో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై కాంగ్రెస్ కీలక సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, వడ్డీ లేని రుణాలు, ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలను ఇంటింటా ప్రచారం చేయాలని ఆయన అన్నారు. జూబ్లీహిల్స్‌లో 6 వేల కొత్త రేషన్ కార్డులు ఇచ్చామని గుర్తు చేశారు. ప్రతి బూత్‌కు ఒకరు ఇంఛార్జ్‌గా ఉండాలని సూచించారు. పారిశుద్ధ్యం, తాగునీరు, వీధి దీపాలు, డ్రైనేజీ, రోడ్ల సమస్యలు ఎక్కడా ఉండకూడదని ఆదేశించారు. నియోజకవర్గంలోని 7 డివిజన్లలో ఇంఛార్జ్ ఉపాధ్యక్షులు, కార్పొరేషన్ చైర్మన్‌లు ప్రభావవంతంగా పనిచేయాలని సూచించారు. డివిజన్లలో కార్యాలయాలు ప్రారంభించాలని అన్నారు. బూత్ వారీగా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, పెండింగ్‌లో ఉన్న ఇతర ప్రభుత్వ పథకాలను పూర్తి చేయాలని ఆదేశించారు.

# హైదరాబాద్ వచ్చేయండి..
## ఓపెన్ ఏఐ సీఈఓకు కేటీఆర్ ఆహ్వానం



హైదరాబాద్: ప్రపంచవ్యాప్తంగా టెక్నాలజీ రంగంలో సంచలనం సృష్టిస్తున్న చాట్‌జీపీటీ మాతృసంస్థ ‘ఓపెన్ ఏఐ’ భారత్‌లో అడుగుపెట్టేందుకు సిద్ధమవుతున్న వేళ, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక ప్రతిపాదన చేశారు. భారత్‌లో తమ తొలి కార్యాలయాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేయాలని ఓపెన్ ఏఐ సీఈఓ శామ్ ఆల్ట్‌మన్‌కు ఆయన బహిరంగంగా విజ్ఞప్తి చేశారు. వచ్చే నెలలో శామ్ ఆల్ట్‌మన్ భారత పర్యటనకు రానున్నారు. ఈ సందర్భంగా, భారత్‌లో కృత్రిమ మేధస్సు వినియోగం అద్భుతంగా ఉందని, గత ఏడాదితో పోలిస్తే చాట్‌జీపీటీ వాడకం నాలుగు రెట్లు పెరిగిందని ఆల్ట్‌మన్ ఇటీవల ‘ఎక్స్’ వేదికగా ప్రశంసించారు. ఆయన పోస్ట్‌కు స్పందించిన కేటీఆర్, హైదరాబాద్‌కు రావాల్సిందిగా ఆల్ట్‌మన్‌ను ఆహ్వానించారు. భారత్‌లో కార్యకలాపాలు ప్రారంభించాలనుకుంటున్న ఓపెన్ ఏఐ వంటి సంస్థలకు హైదరాబాద్ సరైన ప్రవేశ ద్వారమని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. దేశంలోనే అత్యంత శక్తివంతమైన ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్ హైదరాబాద్‌లో ఉందని ఆయన నొక్కి చెప్పారు. టీ-హబ్, వీ-హబ్, టీ-వర్క్స్, రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ సర్కిల్ ఆఫ్ హైదరాబాద్ (రిచ్) వంటి అగ్రశ్రేణి సంస్థలను ప్రస్తావిస్తూ, ఈ వాతావరణం ఓపెన్ ఏఐ కార్యకలాపాలకు ఎంతగానో దోహదపడుతుందని వివరించారు. ఈ ఏడాది చివర్లోగా భారత్‌లో తమ కార్యాలయాన్ని ప్రారంభిస్తామని ఓపెన్ ఏఐ ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. ఇప్పుడు కేటీఆర్ ఆహ్వానం నేపథ్యంలో, సంస్థ తన కేంద్రాన్ని ఎక్కడ ఏర్పాటు చేస్తుందనే విషయంపై ఆసక్తి నెలకొంది.

## స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం గుంటూరు నగరంలో నిర్వహించనున్న కార్యక్రమాల కౌన్సిల్ సమావేశం చేసిన

### ఎమ్మెల్యే నసీర్ అహ్మద్,మేయర్ కోవెలమూడి రవీంద్ర మరియు గుంటూరు నగరం మున్సిపల్ కమిషనర్ పులి శ్రీనివాసరావు





నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం గుంటూరు నగరంలో నిర్వహించనున్న వివిధ ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలపై నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరం నందు కార్పొరేటర్లు మరియు నోడల్ అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి, తీసుకోవాల్సిన చర్యలపై కార్పొరేటర్లకు అధికారులకు దిశానిర్దేశం చేస్తున్న గుంటూరు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర (నాని) , గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు మహమ్మద్ నసీర్ ,నగర కమిషనర్ పులి శ్రీనివాసులు . ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎస్ఈ సుందర్రామిరెడ్డి, డిప్యూటీ కమిషనర్లు డి. శ్రీనివాసరావు, బి. శ్రీనివాసరావు, సి.హెచ్ శ్రీనివాసరావు, ఇన్చార్జి ఎంహెచ్ఓ రామారావు, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయానికి విద్యుత్ మోటార్ వితరణ



యాడికి ఆగస్టు 23 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ): మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో విద్యుత్ మోటార్ రిపేరు కావడంతో ఇబ్బందులు పడుతున్నారు. కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగస్తులు మరియు పని నిమిత్తమై కార్యాలయానికి వచ్చే ప్రజలు నీటి సమస్యతో పడుతున్న ఇబ్బందులను గమనించిన వేములపాడు సింగల్ విండో చైర్మన్ గుత్తి నాగముణి రెడ్డి విద్యుత్ మోటార్ ని తహసిల్దార్ కార్యాలయానికి వితరణ చేశారు. 15వేల రూపాయల విలువగల విద్యుత్ మోటార్ ని గుత్తి నాగమణి రెడ్డి శనివారం తహసిల్దార్ ప్రతాప్ రెడ్డి కి అందించడం జరిగింది. కార్యాలయంలో నీటి సమస్యలతో ఇబ్బంది పడుతున్న విషయాన్ని గుర్తించి గుత్తి నాగముణి రెడ్డి విద్యుత్ మోటార్ ని వితరణ చేయడం ఎంతో సంతోషంగా ఉందని తహసిల్దార్ ప్రతాపరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోడూరు నీలకంఠారెడ్డి, వీఆర్వో దామోదర్ నాయుడు, రెవెన్యూ సిబ్బంది పాల్గొనడం జరిగింది...

## పాత పెన్షన్ విధానం అమలుచేయాలి



మహబూబాబాద్ నేటి శుభోదయ ఆగష్టు23: పాత పెన్షన్ విధానం అమలు చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూషన్ ఎంప్లాయిస్ యూనియన్ మహబూబాబాద్ మున్సిపాలిటీ కార్యాలయంలో పనిచేస్తున్న అన్నితరగతుల ఉద్యోగులు రాష్ట్ర కమిటి ఇచ్చిన పిలుపు మేరకు శనివారం భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ నిరసనలో లింగాల కుమార్ అనిల్ భరత్ సింగురమేష్ యుగంధర్ జ్యోతి రూప లక్ష్మి సౌమ్య మౌనిక శిరీష సూర్యకుమారి వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

## వర్క్ షాప్ సందర్శించిన బాలికల కళాశాల విద్యార్థులు




మంథని , ఆగష్టు-23 (నేటి శుభోదయ): మంథనిలోని టీ వర్క్స్ కేంద్రంలో నిర్వహిస్తున్న డ్రీమ్ స్టార్ట్ రైజ్ వర్క్‌షాప్‌ను శనివారం స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులు సందర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థినులు ఆధునిక పరికరాలు, ప్రోటోటైపింగ్ ప్రక్రియలు, కొత్త సాంకేతిక పరిజ్ఞానాలను ప్రత్యక్షంగా వీక్షించారు. వర్క్‌షాప్‌లో నిర్వాహకులు విద్యార్థినులకు ఆవిష్కరణ, సృజనాత్మకత, సాంకేతిక రంగాల్లో ఉన్న అవకాశాలను వివరించారు. ఇలాంటి ఫీల్డ్ విజిట్లు బాలికల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా, భవిష్యత్తు లక్ష్యాల సాధనకు ప్రేరణగా నిలుస్తాయని నిర్వాహకులు తెలిపారు. విద్యార్థినులు కూడా ఈ సందర్శన తమకు కొత్త అనుభవాన్ని కలిగించిందని, సాంకేతిక రంగంపై ఆసక్తి పెరిగిందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో విద్యార్తినిలతో పాటు అధ్యాపకులు ఝాన్సీ, శ్రీధర్ రావు, తిరుపతి, నగేష్, ఎల్ ఆర్ కే రెడ్డి,సబిత, మౌనిక, దీపారాణి,సురేష్ పాల్గొన్నారు.

## ఏన్కూర్ లో బస్టాండ్ ను ఏర్పాటు చేయాలి

### బిజెపి పార్టీ నాయకుల డిమాండ్.



ఏన్కూర్, నేటి శుభోదయం:: ఏన్కూర్ మండల కేంద్రంలోని ప్రయాణికులసౌకర్యార్థం బస్టాండ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు బొల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏన్కూర్ మండల డిప్యూటీ తాహ సిల్దార్ కిరణ్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వినతి పత్రంలోని పలు అంశాలను వెల్లడించారు... ఏన్కూర్ మండల కేంద్రానికి బస్టాండ్ లేకపోవటం వల్ల ప్రయాణికులు అనేక అవస్థలు పడుతున్నారని, సీతారామ ప్రాజెక్టు లింక్ కాలవను ఏన్కూర్, లింగన్నపేట చెరువులకు కలపాలని, కొత్త పెన్షన్లను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు. లింగన్నపేట చెరువు అలుగు వాగు పై ఉన్న ఆర్ అండ్ బి రోడ్డు మోరి ప్రమాద స్థాయిలో ఉందని తక్షణమే మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. భూ భారతి ద్వారా వెంటనే రైతులకు పట్టాదారు పాసు పుస్తకాల ను అందజేయాలని కోరారు. అదేవిధంగా ఏన్కూర్ మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. ఏన్కూర్ మండలంలోని పలు సమస్యలను ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కరించాలని కోరారు. ముందుగా ఏన్కూర్ ప్రధాన సెంటర్ నుంచి ర్యాలీగా తాహసిల్దార్ కార్యాలయానికి చేరుకొని వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఏన్కూర్ బిజెపి మండల అధ్యక్షుడు బుల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బిజెపి పార్టీ జిల్లా నాయకులకు శాలువ తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏన్కూర్ మండల ప్రబారి ఇన్చార్జి దొడ్డ అరుణ, జిల్లా నాయకులు తొండపు సాయి,నరకుల వెంకటేశ్వర్లు, కొవ్వూరు నాగేశ్వరరావు, బిజెపి పార్టీ మండల మాజీ అధ్యక్షుడు నలబోతు రమేష్, జనరల్ సెక్రెటరీ పొట్లంపల్లి శ్రీనివాసరావు, మో రబోయిన కృష్ణ, కే నరసింహారావు, నాగేంద్రబాబు, గుగులోతు రాములు, ధారావత్ రాజేందర్, ఈసం రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉంటే న్యాయస్థానాల్లో నేరస్తులకు కఠిన శిక్షలు వేయించగలం

## - ఎస్పీ శ్రీ సతీష్ కుమార్ ఐపీఎస్

నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు: గుంటూరు ఈస్ట్ పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఐపీఎస్ సాధారణ వార్షిక తనిఖీలు నిర్వహించారు.

**ఈ తనిఖీలో భాగంగా .....**

పోక్సో కేసులు,గంజాయి, తీవ్ర నేరాలకు సంబంధించిన కేసుల రికార్డులు పరిశీలించి, ఆ కేసుల దర్యాప్తు పురోగతిని పరీక్షించారు.దీర్ఘ కాలంగా పెండింగులో ఉన్న కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా న్యాయస్థానంలో నిందితులకు



శిక్షలు పడే విధంగా కృషి చేయాలని సూచించారు. ప్రతి కేసు నమోదు చేసిన వెంటనే ఆ కేసుకు సంబంధించిన ప్రతి అంశాన్ని





రికార్డుల్లో సమయానుకూలంగా పొందుపరచుకోవాలని, త్వరితగతిన దర్యాప్తు పూర్తిచేసి న్యాయస్థానాల్లో ఛార్జ్ షీట్ దాఖలు పరచాలని సూచించారు. కేసుల్లోనీ రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉన్నప్పుడు మాత్రమే న్యాయస్థానాల్లో నేరస్తులకు శిక్షలు అమలయ్యే విధంగా చూడగలం. రౌడీ షీటర్ల కార్యకలాపాలను, గంజాయి - సరఫరా, విక్రయం, వినియోగం చేసే వారి కదలికలపై నిరంతర నిఘా ఏర్పాటు చేసి, వారు చేసే చట్ట వ్యతిరేక కార్యకలాలను నిరోధించాలని ఆదేశించారు. ప్రస్తుతం కొద్ది రోజుల్లో రానున్న వినాయక చవితి ఉత్సవాలను దృష్టిలో పెట్టుకుని ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, గతంలో ఏవైనా ఘటనలు జరిగుంటే వాటికి కారణమైన వారిని బైండ్ ఓవర్ చేయాలని సూచించారు. కొత్తపేట, లాలాపేట మరియు పాత గుంటూరు పోలీస్ స్టేషన్ల సీఐలు సమన్వయం కలిగి ఈస్ట్ సబ్ డివిజన్ పరిధిలో ఎటువంటి శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా చూస్తూ, అసాంఘిక శక్తుల పట్ల కఠినంగా వ్యవహరిస్తూ, వారిపై ఉక్కుపాదం మోపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ గారితో పాటు ఈస్ట్ పోలీస్ సబ్ డివిజన్ డీఎస్పీ అబ్దుల్ అజీజ్ , లాలాపేట సీఐ శివ ప్రసాద్ , కొత్తపేట సీఐ వీరయ్య చౌదరి , పాత గుంటూరు సీఐ వెంకట ప్రసాద్ , ఎస్పీ సీసీ ఆదిశేషు తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోనే అత్యంత సంపన్న ముఖ్యమంత్రి గా నారా చంద్రబాబు నాయుడు

### చంద్రబాబు కుటుంబ ఆస్తుల విలువ రూ. 931 కోట్లకు పైగా వెల్లడి రెండో స్థానంలో అరుణాచల్ సీఎం పెమా ఖండూ అత్యంత పేద ముఖ్యమంత్రిగా బెంగాల్ సీఎం మమతా బెనర్జీ మమత ఆస్తులు కేవలం రూ. 15.38 లక్షలు మాత్రమే



ఏడీఆర్, నేషనల్ ఎలక్షన్ వాచ్ నివేదికలో ఆసక్తికర విషయాలు

హైదరాబాద్, నేటి శుభోదయ ::: దేశంలోని ముఖ్యమంత్రుల్లో అత్యంత సంపన్నుడిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నిలిచారు. అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్), నేషనల్ ఎలక్షన్ వాచ్ (ఎన్ఈడబ్ల్యూ) సంస్థలు సంయుక్తంగా విడుదల చేసిన తాజా నివేదికలో ఈ విషయం వెల్లడైంది. దేశవ్యాప్తంగా 30 మంది ముఖ్యమంత్రుల ఆస్తులను విశ్లేషించి ఈ నివేదికను రూపొందించారు. నివేదిక ప్రకారం, చంద్రబాబు మొత్తం ఆస్తుల విలువ(సతీమణి భువనేశ్వరి ఆస్తులతో కలిపి) రూ. 931 కోట్లకు పైగా ఉంది. దీంతో ఆయన దేశంలోనే అత్యధిక ఆస్తులు కలిగిన సీఎంగా మొదటి స్థానంలో నిలిచారు. ఈ జాబితాలో అరుణాచల్ ప్రదేశ్ సీఎం పెమా ఖండూ రూ. 332 కోట్లకు పైగా ఆస్తులతో రెండో స్థానంలో ఉన్నారు. కర్ణాటక సీఎం సిద్ధరామయ్య రూ. 51 కోట్ల ఆస్తులతో మూడో స్థానంలో కొనసాగుతున్నారు. ఈ జాబితాలో ఒకవైపు అపర కుబేరులు ఉండగా, మరోవైపు అత్యంత సాధారణ ఆర్థిక స్థితి కలిగిన ముఖ్యమంత్రులూ ఉన్నారు. పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ కేవలం రూ. 15.38 లక్షల ఆస్తులతో అందరికంటే చివరి స్థానంలో నిలిచారు. ఆమె తర్వాత ఒమర్ అబ్దుల్లా (రూ. 55 లక్షలు), కేరళ సీఎం పినరయి విజయన్ (రూ. 1.18 కోట్లు) అత్యల్ప ఆస్తులు కలిగిన సీఎంలుగా ఉన్నారు. దేశంలోని 30 మంది ముఖ్యమంత్రుల సగటు ఆస్తి రూ. 54.42 కోట్లుగా ఉందని, వారందరి ఉమ్మడి ఆస్తుల విలువ రూ. 1,632 కోట్లుగా ఉందని నివేదిక పేర్కొంది. వీరిలో ఇద్దరు ముఖ్యమంత్రులు బిలియనీర్ల జాబితాను దాటినట్లు తెలిపింది. ఎన్నికల సమయంలో అభ్యర్థులు తమ నామినేషన్లతో పాటు సమర్పించే అఫిడవిట్ల ఆధారంగా ఈ విశ్లేషణ చేసినట్లు ఏడీఆర్ స్పష్టం చేసింది. ప్రస్తుతం రాష్ట్రపతి పాలనలో ఉన్న మణిపూర్ రాష్ట్రాన్ని ఈ విశ్లేషణ నుంచి మినహాయించారు.

# కమ్యూనిస్టు యోధుడు సురవరం సుధాకర్ రెడ్డి కన్నుమూత

- హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అస్తమయం
- సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా సుదీర్ఘ సేవలు
- నల్గొండ నుంచి రెండుసార్లు లోక్‌సభకు ఎన్నిక
- కార్మికులు, రైతుల పక్షాన ఎన్నో ఉద్యమాలు
- ఆయన మృతిపై పలువురు నేతల సంతాపం



హైదరాబాద్, నేటి శుభోదయ ::: వామపక్ష దిగ్గజం, సీపీఐ సీనియర్ నేత, ఆ పార్టీ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి (83) కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. ఆయన మరణంతో కమ్యూనిస్టు ఉద్యమంలో ఓ శకం ముగిసినట్లయింది. సురవరం సుధాకర్ రెడ్డి 1942 మార్చి 25న హైదరాబాద్‌లో జన్మించారు. కర్నూల్‌లోని మున్సిపల్ హైస్కూల్, కోల్స్ మెమోరియల్ హైస్కూల్‌లో విద్యాభ్యాసం చేసి, 1964లో కర్నూల్‌లో బీఏ (హిస్టరీ) చదివి, 1967లో హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ లా కాలేజీ నుంచి ఎల్ఎల్‌బీ పట్టా పొందారు. 15 ఏళ్ల వయసులోనే కర్నూల్‌లోని తన స్కూల్‌లో బ్లాక్‌బోర్డులు, చాక్‌పీసులు, పుస్తకాల కోసం ఆందోళనలో కీలక పాత్ర పోషించారు. సుధాకర్ రెడ్డి 1971లో సీపీఐ జాతీయ కౌన్సిల్‌లో చేరారు. 1998లో నల్గొండ నియోజకవర్గం నుంచి లోక్‌సభ సభ్యుడిగా ఎన్నికై, 2004లో రెండోసారి గెలుపొందారు. 2004లో ఆయన లేబర్‌పై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గా పనిచేశారు. 2012 నుంచి 2019 వరకు సీపీఐ జనరల్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వర్తించారు. రైతుల సమస్యలు, కార్మికుల హక్కులు, ప్రజా సమస్యలపై అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారు. 2000లో ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ ధరల పెంపును వ్యతిరేకిస్తూ జరిగిన ఆందోళనల్లో కీలకంగా వ్యవహరించారు.ఆయన మరణంపై సీపీఐ నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నేతలు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. సుధాకర్ రెడ్డి మరణంతో కమ్యూనిస్ట్ ఉద్యమం ఒక సీనియర్ నాయకుడిని కోల్పోయిందని సీపీఐ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు పలువురు నాయకులు సానుభూతి తెలిపారు.

## మహా ధర్నాకు భారీగా తరలిన టీఎస్ యుటిఎఫ్ నాయకులు




ఏన్కూరు, నేటి శుభోదయం:: ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని,పిఆర్సీ నివేదికను తెప్పించుకొని అమలు చేయాలని, బకాయిపడిన ఐదు డి.ఏ లను వెంటనే విడుదల చేయాలని, ఏకీకృత సర్వీస్ రూల్స్ రూపొందించి డీఈవో,డిప్యూటీ డిఈఓ,ఎంఈఓ,లెక్చరర్స్ పోస్టులను భర్తీ చేయాలని,ఉద్యోగుల పెన్షనర్ల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని, గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయులకు పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలని,పండిట్స్ పిఈటీ పోస్టులు అఫ్ గ్రేడ్ చేసి పదోన్నతులు కల్పించాలని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని,సిఆర్టి ల బకాయిలను వెంటనే చెల్లించాలని, కేజీబీవీ యుఆర్ఎస్ ల సమస్యలు పరిష్కరించి, సమ్మె కాలం వేతనాన్ని వెంటనే చెల్లించాలని,గురుకుల టైం టేబుల్ సవరించాలని,సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపియస్ విధానం అమలు చేయాలని,ఎన్నికల్లో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ శనివారం హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద జరిగిన ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుఎస్పిసి)ఆధ్వర్యంలో మహాధర్నా కార్యక్రమానికి ఏన్కూరు మండలం నుండి టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డిఎస్.నాగేశ్వరరావు నాయకత్వంలో మండలం నుంచి టీఎస్ యుటిఎఫ్ నాయకులు భారీగా తరలి వెళ్ళారు.మండల అధ్యక్షులు బి.రాంచంద్, ప్రధాన కార్యదర్శి మూడ్ పుల్లయ్య,మండల నాయకులు బి.శ్యామ్ కుమార్,బి.సింగ్యా,రమేష్, మురళీ మోహన్ కృష్ణారావు, మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి నాయకుల చాయ్ పే చర్చ

### రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపే లక్ష్యంగా పని చేయండి



కేశంపేట ప్రతినిధి (నేటి శుభోదయ): కేశంపేట మండలం భారతీయ జనతా పార్టీ నాయకులతో చెయ్ పై చర్చ కార్యక్రమంలో కేశంపేట మండలంలోని అన్ని గ్రామాలలో ఎంపీటీసీలు, జడ్పిటిసి కచ్చితంగా భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు గెలిచే దిశగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని సూచించారు. వారికి అండగా ఉంటానని తెలియజేయడం జరిగింది.రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర అసంతృప్తితో, నమ్మకం కోల్పోయి భారతీయ జనతా పార్టీ వైపు ఉన్న విషయం అర్థం చేసుకొని ప్రజలతో మమేకమై ఉంటే ఈసారి కచ్చితంగా అన్ని ఎంపిటిసి, జడ్పిటిసిలు బిజెపి అభ్యర్థులు గెలిచే అవకాశం ఉందని మండల నాయకులకు దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు పసుల నరసింహ యాదవ్, మండల కన్వీనర్ కంచుకోట మహేష్ , మండల ప్రధాన కార్యదర్శి కల్వకోలు తిరుపతి , మండల ఉపాధ్యక్షులు చౌడం శ్రీనివాస్ ,యువ మోర్చా అధికార ప్రతినిధి మల్తుంకర్ శివాజీ , నిర్దవెల్లి శక్తి కేంద్రం ఇంచార్జి ఆకుల గోపాల్ , సీనియర్ నాయకులు దాసరి యాదయ్య , నాయకులు వేణు, మహేష్, పాల్గొన్నారు

# మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో మంథని డివిజన్ లో యూరియా కొరత లేదు

### కిసాన్ సేల్ జిల్లా అధ్యక్షులు ముస్కుల సురేందర్ రెడ్డి



మంథని, ఆగస్టు-23 (నేటి శుభోదయ): రాష్ట్ర ఐటి పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో మంథని డివిజన్ లో యూరియా కొరత లేదని కిసాన్ సేల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ముస్కుల సురేందర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మంథని డివిజన్ లోని ప్రాథమిక సహకార సంఘాలలో యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని సురేందర్ రెడ్డి తెలిపారు. యూరియా బస్తాల కోసం వచ్చే రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ జిరాక్స్ పత్రాలను తమ వెంట తీసుకురావాలని కోరారు. మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో రైతులకు యూరియా కోసం ఎలాంటి ఇబ్బందులు కలగకుండా యూరియా నిల్వలు సరిపడ ఉన్నాయన్నారు. రైతులు ఏమాత్రం అధైర్య పడవద్దని, రైతులకు యూరియా కొరత లేకుండా వ్యవసాయ అధికారులు తగు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. కొందరు కావాలని యూరియా నిల్వలు లేవని అసత్య ప్రచారాలు చేస్తున్నారని, యూరియా కావలసిన రైతులు సహకార సంఘం లో సంప్రదించగలరని కోరారు. యూరియా మంథని నుంచి అక్రమంగా తరలిపోకుండా వ్యవసాయ శాఖ అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

# మత్స్యశాఖ మంత్రి వాకిడి శ్రీహరిని కలిసిన

### జిల్లా డైరెక్టర్ పోతరవేని క్రాంతి



మంథని, ఆగస్టు-23 (నేటి శుభోదయ): హైదరాబాద్ లోని మంత్రి కార్యాలయంలో మత్స్యశాఖ మంత్రి వాకిడి శ్రీహరి ని మర్యాద పూర్వకంగా కలిసి మత్స్యశాఖ సమస్యలను వివరించిన పెద్దపల్లి జిల్లా డైరెక్టర్ పోతరవేని క్రాంతి కుమార్. ఇప్పటికే ఆలస్యం అయినా ఉచిత చేప పిల్లలను త్వరితగతిన నాణ్యమైన సైజ్ గల చేపపిల్లలను పంపిణీ చేయాలని అదే విధంగా మత్స్య కార్మికులకు కొత్త పథకాలను పెట్టి వారికి అండగా నిలవాలని మంత్రి ని కోరగ దానికి మంత్రి సానుకూలంగా స్పందిస్తూ ప్రభుత్వం 123 కోట్ల రూపాయలు విడుదల చేస్తుందని ఈ సంవత్సరం నుండి వీలైనంత త్వరగా నాణ్యమైన చేప పిల్లలను పంపిణీ చేస్తామని మత్స్యకార్మికులకు నూతన పథకాలకు రూపకల్పన జరుగుతుంది అని మంత్రి తెలిపారని జిల్లా మత్స్య పారిశ్రామిక సంఘం డైరెక్టర్, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం మంథని అధ్యక్షుడు క్రాంతి కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

# జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ ఆంధ్ర



కాకినాడ జిల్లా, జగ్గంపేట ఆగస్టు 23 నేటి శుభోదయ: జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డా డి చెన్నరావు విద్యార్థులకు నేటి స్వర్ణ ఆంధ్ర స్వచ్ ఆంధ్ర థీమ్ "మోస్-సూన్ హైజీన్ " యొక్క లక్ష్యం ఋతుపవన పరిశుభ్రత అని ఋతుపవన కాలంలో (వర్షా కాలం) అంటువ్యాధులు, జ్వరాలు మరియు ఇతర అనారోగ్యాలను నివారించడానికి పాటించవలసిన వ్యక్తిగత మరియు పరిసరాల శుభ్రత పద్ధతులు అని, తరచుగా చేతులు కడుక్కోవడం, శుభ్రమైన నీటిని తాగడం, కలుషితం కానీ ఆహారాన్ని తినడం, నీటి నిల్వలను శుభ్రం చేయడం, పరిసరాలను దోమలు లేకుండా చూసుకోవడం వంటి జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాజపూడి ఆరోగ్య కేంద్రం నుండి విచ్చేసిన ఏ.ఎస్.ఎమ్ కె. పండమ్మ విద్యార్ధులను ఉద్దేశించి వర్షాకాలంలో కలుషితమైన నీటితో కడిగిన పచ్చి కూరగాయలు, సీఫుడ్ వంటి వాటిని తినడం మానుకోవాలని, మీ ఇంటి చుట్టుపక్కల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, వర్షాకాలంలో తేమ పెరగడం వల్ల సూక్ష్మ జీవులు వేగంగా వృద్ధి చెందుతాయి కాబట్టి అదనపు జాగ్రత్తలు తీసుకోవడం అవసరం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాగంగా విద్యార్థులతో ర్యాలీ, మరియు ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాగంగా కళాశాల ప్రాంగణాన్ని శుభ్రం చేశారు. ప్రతిభ చాటిన జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల శుక్రవారం నాడు ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన ఉచితర శిక్షా అభియాన్ (పీఎం ఉష) పథకంలో భాగంగా ఎంట్రీవిజిట్- 2025 నేషనల్ వర్క్ షాప్ లో గ్రీస్ స్టార్టప్ అనే అంశం పై జరిగిన పోస్టర్ ప్రెజెంటేషన్ కాంపిటేషన్ కు అనేక మంది విధ్యార్ధులు తమ పోస్తేర్స్ ను ప్రదర్శించడం జరిగింది. ఈ కాంపిటేషన్ లో జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల విధ్యార్ధులు ద్వితీయ భహుమతి 3000 రూపాయలను కైవసం చేసుకుని తమ ప్రతిభను చాటారు. ఈ బహుమతిని ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.బి. సునీత మరియు జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.డి. చెన్నారావు చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీ.సి. హెచ్.బాలరాజు, ఐ. క్యూ.ఏ. సి కో-ఆర్డినేటర్ డా. పి .వి.వి. సత్యా నారాయణ, మరియు తెలుగు ఆద్యాపకులు, డా. డి.సత్యలత, గణిత ఆద్యాపకులు సి.హెచ్.ఝాన్సీరాణి, కామర్స్ ఆద్యాపకులు పి.పద్మ శేఖర్ మరియు కామర్స్ ఆద్యాపకులు కె.వెంకట రావు, కంప్యూటర్ అద్యాపకులు వి. దేవీ ప్రసన్న , జువాలజీ ఆధ్యాపకులు పి.శ్రీనివాస రావు , హిస్టరీ ఆద్యాపకులు ఆర్. శ్రీను, బొటాని అధ్యాపకులు వై.నవీన ఇతర అద్యపకేతర సిబ్బంది మరియు విద్యార్ధిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# పట్టు కోల్పోతున్న ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక వర్గం

### ౧- అడుగు అడుగున కాసుల కైంకర్యం



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం వ్యవసాయ మార్కెట్ లో పాలక వర్గం ఏర్పాటు అయన నాటి నుంచి పట్టుకోల్పవడం జరుగుతుంది అనే ఆరోపణలు సర్వత వినిపిస్తున్నాయి. మార్కెట్ వ్యవహారాల విషయం లో అడుగు అడుగున కాసుల కైంకర్యం జరుగుతుంది అనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఖమ్మం పత్తి మార్కెట్లో మార్కెట్ దొంగ చెస్ పుస్తకాల కలకలం ఇప్పుడు హాట్ టాపిక్ మారింది. మార్కెట్లో ఒక ట్రేడర్ కు సంబంధించిన చెస్ పుస్తకాలను దొంగతనంగా ముద్రించిన మరో ట్రేడర్ కు సంబంధించి పెద్ద ఎత్తున ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. దొంగతనంగా ముద్రించిన చెస్ బిల్లులతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం,గుంటూరులోని ఒక ప్రముఖ సంస్థకు పత్తి ఎగుమతి చేశారనే ఆరోపణలు సర్వత వినిపిస్తున్నాయి.



సదరు సంస్థ తన రాష్ట్రంలో ఇన్ ఫుట్ కోసం ప్రయత్నం చేయగా బిల్లులు ట్యాలీ కాకపోవడంతో ఖమ్మం మార్కెట్లో విచారించగా వెలుగులోకి వచ్చిన దొంగ చెస్ బిల్లుల బాగోతంపై ఇప్పుడు పెద్ద సమస్యే అవుతోంది. దొంగ చెస్ బిల్లుల విషయంలో అడ్డంగా దొరికిన సదరు వ్యాపారిపై కేసు పెట్టక పోగా,కాపాడేందుకు రాజీ ప్రయత్నాలు చేస్తున్న మార్కెట్ ముఖ్య అధికారి,పాలకవర్గం పై పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి.



గతంలో సదరు అధికారి పనితీరుపై అనేక ఆరోపణలు ఉన్నప్పటికి తన రాజకీయ పలుకుబడితో విధుల్లో కొనసాగడంపై మార్కెట్ వర్గాల్లో అనేక అనుమానాలు రేకెత్తుతున్నాయి. ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్న ఖమ్మం వ్యవసాయ మార్కెట్ లో పాలక వర్గం చేస్తున్న తప్పుడు పనుల విషయంలో చర్యలు తీసుకోవాల్సిన వారే మీనా మీసాలు లెక్కిస్తున్నారు. గతంలో ఏనాడూ లేనంతగా ప్రస్తుతం ఉన్న ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక వర్గం పై పలు ఆరోపణలు చోటు చేసుకోవడం పెద్ద చర్చకు దారితీసింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి తక్షణమే చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

# విద్యార్థులు సృజనాత్మక కార్యక్రమాలలో పాల్గొనడానికి ప్రోత్సహించచమే బ్యాగ్ లెస్ డే ముఖ్య ఉద్దేశం

### - అనుదీప్ దురిశెట్టి

### జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి నెల నాలుగో శనివారం బ్యాగ్ లెస్ డే అమలు

### మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడుదాం

### విద్యార్థుల్లోని ప్రతిభను వెలికి తీసేందుకు అవకాశం

### స్థానిక ఇందిరనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి, బ్యాగ్ లెస్ డే కార్యక్రమంలో విద్యార్థుల నైపుణ్యాలను తిలకించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: విద్యార్థుల్లో అభిరుచి, ఆసక్తిని బట్టి ఆటలు, సంగీతం, నృత్యం, కళలు, ఇతర సృజనాత్మక కార్యక్రమాలలో పాల్గొనడానికి ప్రోత్సహించడమే బ్యాగ్ లెస్ డే ముఖ్య ఉద్దేశమని జిల్లా




కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. పిల్లలకు చదువుల ఒత్తిడిని తగ్గిస్తూ, ఏకాగ్రతను పెంచుతూ ఉల్లాసపూరిత వాతావరణం ఉండేలా ఉపాధ్యాయులు చొరవ తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. శనివారం, నెలలో నాలుగవ శనివారం నిర్వహించే బ్యాగ్ లెస్ డే కార్యక్రమంలో భాగంగా స్థానిక ఇందిరనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. విద్యార్థులు కాగితపు బొమ్మలు పూలతో కలిపి చేసిన పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలకడంతో కలెక్టర్ మురిసిపోయారు. పిల్లలు తయారు చేసిన గ్రీటింగ్ కార్డ్స్, పోస్టర్ డిజైనింగ్, ఫజిల్స్ సాల్వింగ్, పేపర్ తో చేసిన పలు ఆకృతులను కలెక్టర్ తిలకించారు. నృత్యం, సంగీతం, పలు గీతాలు, గేయాలాపన, ప్రసంగాలు వంటి ప్రదర్శనలను ఆస్వాదించారు. ముఖ్యంగా మట్టి, పిండితో వినాయక విగ్రహాలు తయారు చేసిన విద్యార్థుల సామర్థ్యాన్ని కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థులపై పుస్తకాలు, హెూంవర్క్ బరువును తగ్గించి, ఆటపాటలు, క్రీడలు, కళలు, పర్యావరణ పరిరక్షణ అవగాహన, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనేందుకు వీలు కల్పించడం, చదువులపై ఏకాగ్రత పెంచడమే ప్రధాన లక్ష్యమని అన్నారు. విద్యార్థులు తమ బరువైన బ్యాగులను నెలలో ఒక్కసారైనా పాఠశాలలకు తీసుకెళ్లకుండా ఆనందాన్ని కలిగించేందుకు వీలును బట్టి మ్యూజియం, చారిత్రక ప్రదేశాలు, ప్రభుత్వ కార్యాలయాల సందర్శన, సైన్స్ ప్రయోగాలు, విద్యపై స్కిట్, పతంగుల తయారీ, అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, గణిత కార్నర్, రంగోలీ, మోడల్ ఎన్నికలు, మాక్ అసెంబ్లీ, ఆర్థిక లావాదేవీల నిర్వహణ, బెస్ట్ లెర్నింగ్, ఆటలు, సంగీతం, నృత్యం, కళలు, ఇతర సృజనాత్మక కార్యక్రమాలలో పాల్గొనడానికి విద్యార్థులకు అవకాశం లభిస్తుందని తెలిపారు. విద్యార్థులు తమ ఉత్తమ రచనలను కళాత్మక రూపంలో ప్రదర్శించడానికి ఆసక్తిగా పాల్గొంటారని, సెలవుదినానికి ముందు రోజు విద్యార్థులు సంతోషంగా ఉండటం చాలా బాగుంటుందని అన్నారు. సమూహంగా నైపుణ్య కార్యకలాపాలలో పాల్గొనడం ద్వారా విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి తోడ్పాటు కలుగుతుందని తెలిపారు. ప్రతి నెలలో నాలుగో శనివారం జిల్లాలో



అన్ని ప్రభుత్వ పాఠశాలలో బ్యాగ్ లెస్ డే గా అమలు చేయాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. పండుగలు, సంప్రదాయాల పరిరక్షణతో పాటు సామాజిక బాధ్యతగా వినాయక చవితి పండుగ రోజున మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడుకుందామని కలెక్టర్ కోరారు. గణపతి నవరాత్రి ఉత్సవాల్లో కాలుష్యానికి కారణమయ్యే, ప్రజలకు ఇబ్బందులు సృష్టించే పద్ధతులను పక్కన పెట్టి, పర్యావరణ హిత మట్టి గణపతులకు ప్రాధాన్యమిద్దామని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పిలుపునిచ్చారు. కలెక్టర్ సందర్శన సమయంలో ఉపాధ్యాయులు, విద్యా శాఖ అధికారులు, తదితరులు ఉన్నారు.

# అధ్యాపకులు నైపుణ్యంతో పని చేయాలి

### కళాశాలలో భవనాల మరమ్మత్వాన్ని పూర్తి చేసి వెంటనే విద్యార్థులకు అందుబాటులోకి తేవాలి

### ఖమ్మం జిల్లా ఇంటర్ విద్యాధికారి రవి బాబు

వైరా, నేటి శుభోదయం ::: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థులకు త్వరగా అందుబాటులో వచ్చే విధంగా కళాశాలలో చేపట్టిన మరమ్మత్తు పనులు వెంటనే పూర్తి చేయాలని ఖమ్మం జిల్లా ఇంటర్ విద్యాధికారి రవి బాబు తెలిపారు.వైరా పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న



మరమత్తు పనులు ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా కాంట్రాక్టర్ను మరమ్మత్తు పనులు త్వరగా పూర్తి చేయాలని, విద్యార్థులకు అందుబాటులో తెచ్చే విధంగా చూడాలని కోరారు.అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ నవీన్ జ్యోతి అధ్యక్షతన జరిగిన అధ్యాపకుల సమావేశంలో అధ్యాపకులు ను ఉద్దేశించి మాట్లాడుతూ తమ విద్యాబోధనలో నైపుణ్యతను పెంచుకోవాలని విద్యార్థుల విద్యా బోధనకు ఇంటర్ విద్య డైరెక్టర్ కృష్ణ ఆదిత్య ప్రతి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సాంకేతిక పరికరాలను అందిస్తున్నారని తెలిపారు. ఈరోజు నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల హాజరును ఎఫ్ఆర్ఎస్ విధానంలో సేకరిస్తున్నారని తెలిపారు. అదేవిధంగా కళాశాలకు హాజరు గాని



విద్యార్థుల విషయాన్ని వారి తల్లిదండ్రులకు సెల్ ఫోన్ ద్వారా సమాచారం అందిస్తారని తెలిపారు. అదేవిధంగా ప్రతి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో త్వరలో డిజిటల్ బోర్డులు రాబోతున్నాయని తెలిపారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అధ్యాపకులు నేర్చుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కళాశాలలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతానని తెలిపారు.విద్యార్థిని, విద్యార్థులునైతికతనుపెంచుకోవాలి ప్రిన్సిపాల్ ఎల్ నవీన జ్యోతి మాట్లాడుతూ విద్యార్థిని ,విద్యార్థులు తమ తల్లిదండ్రులను దృష్టిలో ఉంచుకొని నైతికతను పెంచుకుని విద్యాబోధన కొనసాగించాలని స్థానిక కళాశాల ప్రిన్సిపాల్ ఎల్ నవీన జ్యోతి తెలిపారు. ఈరోజు కళాశాలలో విద్యార్థిని కు ( బాలికలు) మహిళా అధ్యాపకులతో నిర్వహించిన మానసిక ప్రవర్తన సెషన్స్లో మానసిక పరివర్తన అనే అంశంపై మహిళా అధ్యాపకులు విద్యార్థినిలతో మాట్లాడుతూ, ప్రతిక్షణం తమ తల్లిదండ్రులను కష్టాలను గమనించాలని వారు తమ అభివృద్ధి గురించి పడుతున్న శ్రమను కష్టాలను గమనించి తమ విద్యాబోధన పూర్తి చేయాలని సెల్ ఫోన్ మరియు సోషల్ మీడియా వల్ల వల్ల జరిగే నష్టాలను తెలియపరుస్తూ జాగ్రత్త వహిస్తూ సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని తెలిపారు. విద్యార్థులకు (బాలురకు) కళాశాల అధ్యాపకులు మానసిక పరివర్తన సెషన్స్ లో విద్యార్థుల సెల్ ఫోన్ వినియోగం వల్ల గురవుతున్న నష్టాలను మానసిక, శారీరక మార్పులు సమాజంలో వివిధ ఒత్తిడి లను వాటిని అధిగమించడానికి విద్యార్థులు పెంచుకోవలసిన మానసిక నైపుణ్యాన్ని నైపుణ్యాన్ని ఉపన్యాసాల ద్వారా తెలియజేశారు.

# పాఠశాల విద్యార్థుల సమగ్ర వికాసమే లక్ష్యంగా బ్యాగ్ లెస్ డే నిర్వహణ

### ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### క్విజ్, సమకాలీన అంశాలపై డిబేట్లు, సదస్సులు, క్రీడా పోటీల నిర్వహణ

### బ్యాగ్ లెస్ డే సందర్భంగా పిల్లలు సరదాగా గడిపేలా చర్యలు

### బ్యాగ్ లెస్ డే లో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ ను సందర్శించిన జెడ్పిహెచ్ఎస్ వివి పాలెం విద్యార్థులు

ఖమ్మం, నేటి శుభోదయ ::: పాఠశాల విద్యార్థుల సమగ్ర వికాసమే లక్ష్యంగా ప్రతి నాల్గవ శనివారం ప్రభుత్వ పాఠశాలల్లో బ్యాగ్ లెస్ డే నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శనివారం బ్యాగ్ లెస్ డే లో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ ను





సందర్శించడానికి వచ్చిన జెడ్పిహెచ్ఎస్ వివి పాలెం 6 నుంచి 10వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కలిసారు. బ్యాగ్ లెస్ డే సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా విద్యా శాఖ అధికారి కార్యాలయం, ట్రెజరీ, ఇతర శాఖలకు వెళ్లి పిల్లలు విజిట్ చేసి వాటి పని తీరును తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పిల్లలతో మాట్లాడి సమీకృత జిల్లా కలెక్టరేట్ సందర్శనలో ఏమేమి గ్రహించారో అడిగి తెలుసుకున్నారు. ఖమ్మం జిల్లాలో నేడు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో బ్యాగ్ లెస్ డే అమలు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఇక నుంచి ప్రతి నెలా 4వ శనివారం జిల్లాలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో బ్యాగ్ లెస్ డే జరుగుతుందని అన్నారు. బ్యాగ్ లెస్ డే రోజున పాఠశాలల్లో క్విజ్, సమకాలీన అంశాలపై డిబేట్లు, సదస్సులు, క్రీడా పోటీల నిర్వహణ వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. కూరగాయల మార్కెట్ల సందర్శన, సర్వే నిర్వహణ, బుక్ ఫేర్ నిర్వహణ వంటి వివిధ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు.స్థానిక నైపుణ్యాల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వృత్తిపరమైన, వివిధ పనులకు సంబంధించిన నైపుణ్యాలపై ఉన్నత తరగతి విద్యార్థులకు అవగాహన, అనుభవం కల్పించేలా కార్యక్రమాల అమలుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని అన్నారు. బ్యాగ్ లెస్ డే సందర్భంగా పిల్లలు సరదాగా, ఉల్లాసంగా గడిపేలా మంచి కార్యక్రమాలను రూపొందించి అమలు చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, టీచర్లకు తెలిపారు. బ్యాగ్ లెస్ డే లో భాగంగా పిల్లలకు పాఠశాలలో పాఠ్యంశాల బోధన కాకుండా ఆటలు, ఇతర వినోద కార్యక్రమాలు, సామాజిక ప్రోగ్రాం, నైపుణ్య శిక్షణ వంటి వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. తరగతి గది బోధనకు బదులుగా ఆచరణాత్మక, ఇంటరాక్టివ్ కార్యకలాపాలపై దృష్టి పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారిణి నాగ పద్మజ, జెడ్.పి.హెచ్.ఎస్. వివి పాలెం హెడ్మాస్టర్ శ్రీమన్నారాయణ, ఉపాధ్యాయులు ఏ. రమాదేవి, డోరిస్, శైలజ, మాధవి, దాస్, వెంకటేశ్వర్లు నగేష్, నాగులు, పుల్లయ్య, పిఈటి ఆదర్ష్ కుమార్, విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రధానమంత్రి సురక్ష యువజన పథకంపై అవగాహన



వైరా, నేటి శుభోదయం ::: వైరా మున్సిపాలిటీ ఒకటో వార్డులో ప్రధానమంత్రి సురక్ష క్యాంపెయిన్ ఎస్బిఐ ఖమ్మం రీజియన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం రీజినల్ మేనేజర్ ఎస్బిఐ రాజశేఖర్ మరియు ఆర్థిక సమ్మేళనం మేనేజర్ సురేష్ కుమార్ రావడం జరిగింది, ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఖాతా ఎస్బిఐలో ఖాతా ఉన్న ప్రతి ఒక్కరికి 20 రూపాయలు సురక్ష బీమా పథకం 436 రూపాయల జీవనజ్యోతి పథకం చెల్లించి రెండు లక్షలు బీమాను పొంది కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించటం దీంట్లో భాగంగా ఎప్పటివరకు ఎస్బిఐలో ఖాతాలు లేని వారికి ఖాతాలు తెరవడం ఇన్సూరెన్స్ లు చేయడం జరిగింది స్థానికంగా ఉన్న ఎస్బిఐ సర్వీస్ పాయింట్ నిర్వాహకులు అయిన భరతనాగేష్ , కాంపల్లి వెంకటి సన్నస్ సన్నస్ తాండ్ర భాస్కర్ కృష్ణ మరియు గ్రామ పెద్దలు అప్పం సురేష్, చింతపల్లి జయరాజు ఎర్రబోయిన రామారావు రాయపూడి కన్నయ్య లాలయ్య సుమన్ కొమ్ము భాస్కర్ వెంకటరత్నం వెంకయ్య బాబు తదితరులు పాల్గొన్నారు.

## 26 లోపు టి.ఎం.ఆర్. జూనియర్ కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలి

### - మైనారిటీ ప్రాంతీయ సమన్వయ అధికారి అరుణ కుమారి

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఆగస్టు 26 లోపు మైనారిటీ అభ్యర్థులు ఉమ్మడి జిల్లాలోని టి.ఎం.ఆర్. జూనియర్ కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని మైనారిటీ ప్రాంతీయ సమన్వయ అధికారి ఎం.జె. అరుణ కుమారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత, ఆసక్తి గల మైనార్టీ (ముస్లిం, క్రైస్తవులు, పార్సీలు, జైనులు, సిక్కుల) విద్యార్థుల నుంచి ఖమ్మం ఉమ్మడి జిల్లా లోని టిఎంఆర్ జూనియర్ కళాశాలలో ప్రవేశానికి ఆఫ్లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఎంపీసీ, బైపీసీ గ్రూపులలో ఖమ్మం ఉమ్మడి జిల్లాలో మొదటి సంవత్సరం ఇంటర్మీడియేట్ చదువుతున్న విద్యార్థులు టిఎంఆర్ జూనియర్ కళాశాలలో ప్రవేశానికి అర్హులని, ఆసక్తి గలవారు తమ దరఖాస్తులను ఆగస్టు 26 లోపు సమర్పించాలని, ప్రవేశ పరీక్ష ఆగస్టు 29న జరుగుతుందని అన్నారు. టిఎంఆర్ జూనియర్ కళాశాల వివరాల కోసం విద్యార్థులు ఖమ్మం బాలికలు సిఓఈ కేంద్రం, కొత్తగూడెం బాలుర సిఓఈ కేంద్రం ఫోన్ నెంబర్ లు 9154365017, 7893116918 నందు సంప్రదించాలని మైనారిటీ ప్రాంతీయ సమన్వయ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# తెలంగాణ ను నీటి వనరుల పరిరక్షణలో రోల్ మోడల్ గా నిలుపుతాం

### భావితరాల కోసం 'మూసీ' ప్రక్షాళన చేసి తీరుతాం

### ఆర్థిక భవిష్యత్తుకు పట్టణ ప్రణాళికే పునాది

### వెనక్కి తగ్గేదే లేదు

### ఐటీపీఐ సౌత్ జోన్ కాన్ఫరెన్స్ ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు



మంథని / హైదరాబాద్, ఆగష్టు-23 (నేటి శుభోదయ): సాధారణంగానే ఏదైనా మంచి పని చేసేటప్పుడు కొందరూ కావాలనే అడ్డుపడుతుంటారు. మూసీ విషయంలోనూ ఇదే జరుగుతోంది. భావి తరాల కోసం ప్రక్షాళన చేసి తీరుతాం. వెనక్కి తగ్గేదే లేదు. నీటి




వనరుల పరిరక్షణలో ఇతర రాష్ట్రాలకు తెలంగాణను రోల్ మోడల్ గా నిలుపుతాం అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ఇన్స్టిట్యూట్ ఆఫ్ టౌన్ ప్లానర్స్ ఇండియా(ఐటీపీఐ) తెలంగాణ స్టేట్ రీజినల్ ఛాప్టర్ ఆధ్వర్యంలో శనివారం బంజారాహిల్స్ లోని పార్క్ హయాత్ హోటల్ లో 'పాలసీస్ అండ్ స్ట్రాటజీస్ టూవార్డ్స్ బయోఫిలిక్ అర్బనిజం' అనే అంశంపై ఏర్పాటు చేసిన సౌత్ జోన్ కాన్ఫరెన్స్ ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నగరాల అభివృద్ధికి సరైన ప్రణాళికే పునాది అని అన్నారు. పర్యావరణం, సుస్థిరత లేకుండా ఆర్థికాభివృద్ధి సాధ్యం కాదన్నారు. భవనాలను నిర్మించడమే అభివృద్ధి కాదని, ప్రస్తుత పరిస్థితుల్లో పర్యావరణ పరిరక్షణతో కూడిన వృద్ధి ఆవశ్యకమన్నారు. ఆర్థిక భవిష్యత్తుకు పట్టణ ప్రణాళికే పునాది అని నొక్కి చెప్పారు. మనం రూపొందించే ప్రతి విధానం, కాపాడే ప్రతి అడవి, పునరుద్ధరించే ప్రతి నది, సృష్టించే ప్రతి జీవనోపాధి - ఇవన్నీ తరాల మధ్య న్యాయానికి సంకేతాలని వివరించారు. పట్టణ ప్రాంతాల్లో పచ్చదనం అభివృద్ధి, కార్బన్ - న్యూట్రల్ గ్రోత్, జల సంరక్షణ, సుస్థిర రవాణాలో తెలంగాణ అవలంభిస్తున్న విధానాలు, తీసుకున్న చర్యలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించుకుంటే సుస్థిరాభివృద్ధితో కూడిన




నగరాలను అభివృద్ధి చేయొచ్చన్నారు. వాతావరణ మార్పులు, పట్టణ వరదలు, పర్యావరణ కాలుష్యం, భూగర్భ జలాల తరుగుదల, పట్టణీకరణ, తరిగిపోతున్న పచ్చదనం తదితర అంశాలను దృష్టిలో ఉంచుకుని నగర ప్రణాళికలను రూపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటీపీఐ ప్రెసిడెంట్ ఎన్ కే పటేల్, సెక్రటరీ జనరల్ కుల్ శ్రేష్ఠ, కో-ఆర్డినేటర్(టెక్నో అడ్మిన్) ప్రదీప్ కుమార్, ఐటీపీఐ - తెలంగాణ రీజినల్ ఛాప్టర్ ఛైర్మన్ ఎస్.దేవేందర్ రెడ్డి, కార్యదర్శి కె.మురళీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చిట్టి చేతులు - గట్టి సంకల్పం

### స్మార్ట్ కిడ్జ్ లో ఆకట్టుకున్న ఎకో ఫ్రెండ్లీ గణనాథుల తయారీ

### మట్టి గణపయ్యలను తయారు చేసిన చిట్టి చేతులు

### చైతన్య పరిచిన ఎకో ఫ్రెండ్లీ అవగాహన ర్యాలీ



ఖమ్మం, నేటి శుభోదయ ::: స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శనివారం పాఠశాల చిన్నారులు తమ చిట్టి చేతులతో ఎకో ఫ్రెండ్లీ గణనాథులను తయారు చేసి అందరికీ స్ఫూర్తినిచ్చారు. పర్యావరణ పరిరక్షణకు ఎకో ఫ్రెండ్లీ గణపయ్యలనే పూజించాలని తెలియజేస్తూ చిన్నారులు ఉత్సాహంగా ఎకో ఫ్రెండ్లీ గణపతులను తయారు చేశారు.వివిధ రూపాలలో వినాయక ప్రతిమలను అందంగా రూపొందించారు. మట్టి గణపయ్యలను శోభాయమానంగా తీర్చిదిద్దారు.



పలు రకాల కూరగాయలతో, పండ్లతో ,పూలతో ,దినుసులతో, బియ్యం, బిస్కెట్స్ , ఇడ్లీ, ఆకులు పలు రకాల ఆకృతులలో గణనాథులకు రూపం ఇచ్చారు.అనంతరం చిన్నారులు రూపొందించిన ఎకో ఫ్రెండ్లీ గణపయ్యలతో నగరంలోని పురవీధులలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. మట్టి గణపయ్యలనే పూజించాలని,పర్యావరణాన్ని రక్షించాలని, రసాయనిక రంగులతో తయారు



చేసిన విగ్రహాలను పూజించకుండా పర్యావరణానికి రక్షణ కల్పించాలని కోరుతూ జరిపిన ర్యాలీ అందరిని విశేషంగా ఆకట్టుకుని, చైతన్యపరిచింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ, భక్తులందరూ మట్టి వినాయకులతోనే గణేష్ వేడుకలను,




పూజా కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు.పర్యావరణాన్ని, చెరువులను, నీటి వనరులను కాలుష్యరహితంగా ఉంచడానికి ఎకో ఫ్రెండ్లీ గణపయ్యలకే పూజలు జరపాలని తెలియజేశారు. ప్రతి సంవత్సరం లాగానే ఈసారి కూడా తమ పాఠశాలలో కాలుష్యరహిత పర్యావరణ రక్షణ కోసం ఎకో ఫ్రెండ్లీ వినాయక ప్రతిమలనే పూజించాలని అవగాహన కల్పించడానికి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులతోనే మట్టి గణపయ్యలు తయారు చేయడం జరిగిందని తెలిపారు గణేష్ వేడుకలను పర్యావరణహితంగా, ఆధ్యాత్మికంగా, కాలుష్య రహితంగా ప్రజలు నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## సీపీఐ అగ్రనేత కామ్రేడ్ సురవరం సుధాకర్‌రెడ్డి మృతికి ఘన నివాళి



యాడికి ఆగస్టు 23 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ. ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ): ఎర్ర జెండా ముద్దుబిడ్డ, సీపీఐ అగ్రనేత, మాజీ ఎంపీ కామ్రేడ్ సురవరం సుధాకర్‌రెడ్డి హైదరాబాదులో శుక్రవారం రాత్రి చికిత్స పొందుతూ అస్తమించారు. ఆయన మృతికి సంతాపంగా యాడికి మండల కేంద్రంలోని నారాయణస్వామి కాలనీలో శనివారం యాడికి సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఆయన మృతి పట్ల రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ మాట్లాడుతూ ఎర్రజెండా ముద్దుబిడ్డ విద్యార్థి, యువజన ,నిరుపేద, బడుగు బలహీన వర్గాల, కర్షక ఉద్యమ నిర్మాత, అలుపెరుగని పోరాట నాయకులు ఆయన 1998, 2004లో పార్లమెంటు సభ్యులుగా అనేక పార్లమెంటు కమిటీలలో సభ్యులుగా ఉన్నారు. ఆయన మరణం కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటన్నారు. ఆయన మృతికి యాడికి సిపిఐ మండల సమితి విప్లవ జోహార్లర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు నీలూరు లక్ష్మయ్య, సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డె రాముడు, చేనేత మండల కార్యదర్శి బండారు రాఘవ, సిపిఐ పట్టణ కార్యదర్శి కుళాయి రెడ్డి, సిపిఐ నాయకులు రసూల్, రామయ్య, రంగస్వామి, వెంకట స్వామి, పుట్లూరు నరసింహులు, సుబ్బారావు, మాబూ, రఫీ, షేక్షావలి, రమేష్ ,చైతన్య, శివ తదితరులు పాల్గొన్నారు..

## డెంగ్యూ ఏలిసా వాషర్, రీడర్ మిషన్ ల సరఫరా కొరకు ఆగస్టు 27 లోపు టెండర్లు దాఖలు చేయాలి

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి

ఖమ్మం, నేటి శుభోదయ ::: 5 డెంగ్యూ ఏలిసా వాషర్, రీడర్ మిషన్ ల సరఫరా చేయడానికి టెండర్లు దాఖలు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సీల్డ్ కవర్ టెండర్లను ఆఫ్ లైన్ పద్ధతిన ఆగస్టు 27 మధ్యాహ్నం 3.00 గంటల్లోగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి కార్యాలయంలో అందజేయాలని, 27 లోగా దాఖలైన టెండర్ లను ఆగస్టు 28 న మధ్యాహ్నం 2.00 గంటలకు ఫైనల్ చేయడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మహిళా రైతులకు 50 శాతం సబ్సిడీ పై వ్యవసాయ యంత్రాల సరఫరా

### ఏడీఏ అంజనీ మిశ్రా



మంథని, ఆగష్టు-23 (నేటిశుభోదయ): మంథని మండలానికి ప్రభుత్వం వ్యవసాయ యాంత్రికరణ పథకం ఎస్ఏంఏఏం 2025 లో భాగంగా సన్న, చిన్న కారు, ఎస్సి,ఎస్టీ మహిళా రైతులకు 50 శాతం సబ్సిడీపై వ్యవసాయ యంత్ర పరికరాలు అందుబాటులో ఉన్నాయని మంథని వ్యవసాయ సంచాలకులు అంజని మిశ్రా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు .అందులో భాగంగా బ్యాటరీ స్ప్రేయర్స్ అందుబాటులో ఉన్నవి మొత్తం - 238 అందులో జనరల్ కేటగిరి లో - 187, ఎస్సీ కేటగిరిలో -35, ఎస్ టి కేటగిరీలో - 16, మరియు పవర్ ఆపరేటర్ స్ప్రేయర్స్ మొత్తం - (47) జనరల్ కేటగిరి - 36, ఎస్సీ కేటగిరి - 8, ఎస్ టి కేటగిరీలో - 3, రోటోవేటర్స్ మొత్తం - (14) జనరల్ కేటగిరి - 10, ఎస్సీ కేటగిరి - 2, ఎస్ టి కేటగిరీలో - 2, సీడ్ కం ఫర్ట్ డ్రిల్లర్ మొత్తం - (1) జనరల్ కేటగిరి - 1, ట్రాక్టర్ చే నడపబడిన యంత్రాలు అనగా (కల్టివేటర్లు, ఎంబి క్లౌ మొదలగునవి) మొత్తం- (14) జనరల్ కేటగిరి -10, ఎస్సీ కేటగిరి-2, ఎస్ టి కేటగిరీలో - 2,బ్రష్ కట్టర్ మొత్తం (5) జనరల్ కేటగిరి - 3,ఎస్సీ కేటగిరి-1, ఎస్ టి కేటగిరీలో - 1, పవర్ వీడర్(1 ), పవర్ టిల్లర్ (2), జనరల్ కేటగిరి - 1,ఎస్సీ కేటగిరి-1, స్ట్రా బెలర్ (2),జనరల్ కేటగిరి -1,ఎస్ టి కేటగిరీలో - 1, బండ్ ఫార్మర్(1)

**కావల్సిన పత్రాలు:-**

1. అప్లికేషన్ ఫారం 2. 3 పాస్ సైజ్ ఫోటోలు 3. పట్టాదారు పాసుపుస్తకం 4. ఆధార్ కార్డు 5. ట్రాక్టర్ సంబంధిత యంత్రాలకు ఆర్సి బుక్ జీరాక్స్ లను వ్యవసాయ పరికరాలు కావలసిన రైతులు సంబంధిత మండల వ్యవసాయ కార్యాలయంలో 2025 ఆగస్టు 30 వరకు దరఖాస్తులు సమర్పించాలని మంథని వ్యవసాయ సంచాలకులు అంజని మిశ్రా ప్రకటనలో తెలిపారు.

## సురవరం మృతితో పోరాట యోధున్ని కోల్పోయాం

### సిపిఐ జిల్లా సమితి సంతాపం

ఖమ్మం , నేటి శుభోదయ ::: సిపిఐ అగ్రనేతలో ఒకరు, మాజీ పార్లమెంట్ సభ్యులు సు రవరం సుధాకర్ రెడ్డి మృతితో భారత జాతీ ఒక పోరాట యోధున్ని కోల్పోయిందని సిపిఐ ఖమ్మం జిల్లా సమితితెలిపింది ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. విద్యార్థి దశ నుండి ప్రారంభమైన సుధాకర్రెడ్డి పోరాట జీవితం అనేక దశాబ్దాల పాటు ప్రజా ఉద్యమాలకు ప్రేరణగా నిలిచిందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు తెలిపారు. విద్యార్థి జీవితంలో పాఠశాల సమస్యలపై మొదలైన ఆయన పోరాట జీవితం తుది వరకు కొనసాగిందన్నారు. విద్యార్థి నాయకునిగా, యువజన నాయకునిగా అఖిల భారత స్థాయిలో పని చేసిన సు రవరం పార్టీ జాతీయ కార్యదర్శిగా ఎన్నో ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీ విస్తరణకు కృషి చేశారన్నారు. మూడు దశాబ్దాల కాలంలో భారత పార్లమెంట్లో రూపుదిద్దుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టానికి సంబంధించి డ్రాఫ్ట్ తయారీలో సురవరం కీలక పాత్ర పోషించారని హేమంత రావు తెలిపారు. నిరాడంబర జీవితానికి నిలువెత్తు నిదర్శనంగా చెప్పుకునే సుధాకర్రెడ్డి గొప్ప మార్టిస్టు మేధావి అని, తన కంచు కంఠంతో ప్రజా సమస్యలను వెలుగెత్తి చాటి, పరిష్కారం కోసం పరితపించాడన్నారు. సురవరం మృతి వామపక్షా ఉద్యమానికి తీరని లోటని ఆయన మృతితో ఓ పేదల గొంతుక మూగబోయిందన్నారు. సురవరం ఆశయ సాధనకు పునర్ అంకితం రావాలని హేమంతరావు కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. సంతాపం తెలిపిన వారిలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహమ్మద్ మౌలానా, జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు. సురవరం సుధాకర్ రెడ్డికి నివాళులర్పిస్తూ జిల్లా వ్యాపితంగా సంతాప సభలను నిర్వహించారు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక ప్రియదర్శిని కళాశాలలో సంతాప సభ జరగగా అన్ని మండల కేంద్రాల లో సభలు నిర్వహించారు సుధాకర్ రెడ్డి అంత్యక్రియలు అధికారలాంచనాల మధ్య ఆదివారం జరగనున్నాయి ఆయన మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి అప్పగించనున్నారు.

## రేషన్ పంపిణీపై డీలర్లకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం




గోకవరం నేటి శుభోదయ:::గోకవరం స్థానిక తాసిల్దార్ కార్యాలయం నందు మండలంలోని రేషన్ డీలర్లకు మండల సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ శాంతి ప్రియ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించరు.ఈ కార్యక్రమానికి తాసిల్దార్ రామకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరై రేషన్ డీలర్లకు పలు సూచనలు , ఆదేశాలు ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రేషన్ పంపిణీ విధానం సరికొత్త విధానాలను అవలంబించడం జరుగుతుందని, ప్రస్తుతం ఉన్న రేషన్ కార్డు స్థానంలో ఏటీఎం కార్డుల తరహాలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయడం త్వరలో జరుగుతుందన్నారు. క్యూఆర్ కోడ్ తో కూడిన స్మార్ట్ కార్డులను ప్రభుత్వం పేదలకు పంపిణీ చేయడం జరుగుతుందని, ఈ పంపిణీ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారులు , గ్రామ సచివాలయ అధికారుల పాటు రేషన్ డీలర్లు తప్పనిసరిగా పాల్గొనాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఒరిజినల్ కీ రిజిస్టర్ లో ఎవరు పేరు అయితే నమోదు కాబడిందో ఆ రేషన్ షాప్ ద్వారానే క్యూఆర్ స్కాన్ కోడ్ స్కానింగ్ చేయాలని, ఇది తప్పనిసరిగా ప్రతి ఒక్క డీలర్ పాటించాలన్నారు. ఈనెల 25వ తారీఖున వృద్ధులకు వితంతువులకు రేషన్ పంపిణీ తో పాటు స్మార్ట్ కార్డుల పంపిణీ ప్రారంభం కానున్నదని తెలిపారు. 15 రోజుల్లో క్యూఆర్ కోడ్ స్కానింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. అధునాతన ఈ పోస్ యంత్రాలు, స్మార్ట్ యాఫ్ ద్వారా సమగ్ర సమాచారం ప్రజలకు అందుబాటులోకి రానుందని తెలిపారు. జిల్లా అధ్యక్షులు బుంగ రాజు పలు సమస్యలను అధికారులకు తెలియజేశారు. డీలర్ల సమస్యలపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని తాసిల్దార్ రామకృష్ణ, సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ శాంతి ప్రియ హామీ ఇచ్చారు.

## డీఎస్సీ ఫలితాల్లో మూడు పోస్టులకు అర్హత సాధించిన ఉంగరాల మణికంఠ



గోకవరం నేటి శుభోదయ::: రంప ఎర్రం పాలెం గ్రామానికి చెందిన ఉంగరాల మణికంఠ చంద్రశేఖర్ డీఎస్సీ ఫలితాల్లో టి జి టి, ఎస్ జి టి, స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు అర్హత సాధించారు .2018లో జరిగినడీఎస్సీలోమణికంఠచంద్రశేఖర్ మొదటిసారి ప్రయత్నించి స్వల్ప తేడాతో అవకాశాన్ని కోల్పోవడం జరిగింది. అప్పటినుండి ఇప్పటివరకు ఉపాధ్యాయ ఉద్యోగం సాధించాలని పట్టువదలని విక్రమార్కుడిలా నిరంతరము సాధన చేసి గతంలో కృష్ణాజిల్లా,అవనిగడ్డ ప్రగతి కోచింగ్ సెంటర్, తాజాగా కాకినాడ ఆదిత్య కోచింగ్ సెంటర్లో కోచింగ్ తీసుకుని 2025 డీఎస్సీలో టీజీటీ, ఎస్జిటి, స్కూల్ అసిస్టెంట్, మూడు విభాగాల ఉపాధ్యాయ ఉద్యోగాలకు పరీక్ష రాయగా మూడింటిలోనూ అర్హత సాధించి ఉపాధ్యాయుడు కావాలి అనేటటువంటి తన కలను నెరవేర్చుకున్నాడు. స్కూల్ అసిస్టెంట్ గా హై స్కూల్ మ్యాథ్స్ టీచర్ గా చేరాలని నిర్ణయించుకున్నానని మణికంఠ చంద్రశేఖర్ తెలిపాడు. ఈ సందర్భంగా మణికంఠ చంద్రశేఖర్ తండ్రి ఉంగరాల ఆది విష్ణు మాట్లాడుతూ ఏకకాలంలో మూడు ఉద్యోగాలకు తన కుమారుడు అర్హత సాధించడం చాలా సంతోషకరంగా ఉందని, ఇదంతా పరమేశ్వరుని అనుగ్రహమని, తన కుమారుడికి చదువు చెప్పిన ఉపాధ్యాయులకు ప్రోత్సహించిన పెద్దలకుస్నేహితులకుశ్రేయోభిలాషులకు బంధుమిత్రులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు

## లక్ష్మీనరసింహస్వామి ఉత్సవాలలో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



కేశంపేట ప్రతినిధి(నేటి శుభోదయ): కేశంపేట మండల పరిధిలోని సంతపూర్ గ్రామ శివారులో గుట్టపై వెలసిన పానకాల లక్ష్మీనరసింహస్వామి ఉత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి షాద్ గర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... లక్ష్మీనరసింహస్వామి భక్తులకు భయరహిత జీవితం,శాంతి సంపద ఆరోగ్యం,మోక్షం ప్రసాదించే దేవుడని అన్నారు. ఈసందర్భంగా సంతపూర్ గ్రామ మాజీ సర్పంచ్ అంజయ్య పానకాల లక్ష్మీనరసింహస్వామి దేవాలయం దగ్గర విద్యుత్ కావాలని కోరగా వెంటనే ఎమ్మెల్యే స్పందించి రెండు నెలలలోపు విద్యుత్ ఏర్పాటు చేస్తానని హామీఇచ్చారు.ఈ కార్యక్రమంలో కేశంపేట మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడ వీరేష్, మండల మహిళా అధ్యక్షురాలు రాణి,బి బ్లాక్ అధ్యక్షురాలు అనసూయమ్మ, జగదీశ్వర్,గిరి యాదవ్, కరుణాకర్ రెడ్డి,సురేష్ రెడ్డి,పల్లె ఆనంద్,శ్రీధర్ రెడ్డి, తైదా పర్వతాలు,కోడూరి రాములు,హరీష్ రెడ్డి,గోపని భీమయ్య,గ్యార సురేష్, ప్రకాష్ గౌడ్, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లా చంటిబాబుని ఘనంగా సత్కరించిన తిరుమలాయపాలెం టిడిపి నాయకులు



గోకవరం నేటి శుభోదయ::: గోకవరం మండల టిడిపి కన్వీనర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించినటువంటి పిల్లా అర్జున సారది (చంటిబాబు) ఘనంగా సత్కరించిన తిరుమలాయపాలెం టిడిపి నాయకులు. గ్రామ సర్పంచ్ పురంశెట్టి శివాజీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కన్వీనర్ చంటిబాబుకు, ప్రధాన కార్యదర్శి గునిపే భరత్ కు సాలువాలు కప్పి ఘనంగా సత్కరించడం జరిగింది. టీడిపి నాయకుల భేటీలో స్థానిక ఎమ్మెల్యే జ్యోతులు



నెహ్రూ చేస్తున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలను, టిడిపి పార్టీ బలోపేతానికి ప్రజలలోనికి తీసుకువెళ్లే కార్యక్రమాలపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణ కార్యదర్శి మండిగ గంగాధర్, యువ నాయకులు ఉంగరాల గణేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు కోడూరు సత్యనారాయణ, వాకాడ బుజ్జి, ఉండమట్ల దొరబాబు, పెరుమాళ్ళ సూర్యప్రకాష్, చింతల పురుషోత్తమరావు, నంబూరు శంకర్, జుత్తుక జయశంకర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## పిల్లా చంటిబాబుని కలిసిన రజక కమ్యూనిటీ పెద్దలు



గోకవరం నేటి శుభోదయ::: గోకవరం మండలం రజక కమ్యూనిటీ పెద్దలు గోకవరం మండల టీడిపి కన్వీనర్ పిల్లా అర్జున సారధి(చంటిబాబు) ను మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా కన్వీనర్ బాధ్యతల స్వీకరించిన నేపథ్యంలో శనివారం నాడు వెదురుపాక గ్రామంలో చంటిబాబు స్వగృహం నందు ఆయనను కలిసి సాలువతో సత్కరించడం జరిగింది. గోకవరం మండలం రజక కమ్యూనిటీ అభివృద్ధికి తోడ్పడాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గంటి వెంకటేష్, మండల అధ్యక్షులు తాడి కృపారావు ,ప్రధాన కార్యదర్శి భీమవరం వెంకన్న, గౌరవ అధ్యక్షులు కోనేటి నాగ రాజు, గోకవరం టౌన్ ప్రెసిడెంట్ టేకు వీరబాబు ,ఒరగరపు జయ మరియు రజక సంఘం పెద్దలు పెద్దలు నాయకులు పాల్గొన్నారు.

## ఆగస్టు 29న ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ

### జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్



మంథని/పెద్దపల్లి, ఆగస్టు -23 (నేటి శుభోదయ) : పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్య పోస్టుల భర్తీకి ఆగస్టు 29న ఉదయం 11 గంటలకు వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని, ఆసక్తి అర్హత గల అభ్యర్థులు హాజరుకావాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ఆసుపత్రి లో ఖాళీగా ఉన్న 2 సివిల్ సర్జన్ స్పెషలిస్ట్ (1 గైనకాలజిస్ట్, 1 ఆర్థోపెడిక్స్) మంథని సామాజిక ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న 1 గైనకాలజిస్ట్ పోస్టు, సుల్తానాబాద్ లో ఖాళీగా ఉన్న 1 పిడియాట్రీషియన్ పోస్టులను కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేసేందుకు ఆగస్టు 29న జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని అన్నారు. ఆసక్తి గల వైద్యులు తమ యొక్క దరఖాస్తు బయోడేటా తో పాటు అన్ని విద్యార్హతల ఒరిజినల్ సర్టిఫికెట్ల తో పాటు జిరాక్స్ ప్రతులు ఒక సెట్ తో హాజరు కావాలని, సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టులకు నెలకు లక్ష రూపాయల వేతనం ఉంటుందని , ఇతర వివరాలకు 8499061999, 9491481481 నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## ఖమ్మం రెజోనెన్స్ లో ఎల్లో గ్రీన్ డే వేడుకలు




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం శ్రీనివాసనగర్ లో గల రెజోనెన్స్ పాఠశాలలో ఎల్లో గ్రీన్ డే దినోత్సవాన్ని ఎంతో సంబురంగా నిర్వహించటం జరిగింది. పాఠశాలలోని ప్రీ ప్రైమరీ తరగతుల విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి వారి దుస్తులు - అలంకరణ వారి తరగతి గది, వస్తువులు అన్ని పసుపు వర్ణం, ఆకుపచ్చ తో కూడుకొని చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు రెజోనెన్స్ పాఠశాల డైరెక్టర్ ఆర్.వి. నాగేంద్ర కుమార్, నీలిమా లు విచ్చేసి బోసి నవ్వుల చిన్నారులతో ఎంతో సరదాగా పాల్గొని సంబురంగా ఎల్లో,గ్రీన్ డే ని నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ ఆర్.వి. నాగేంద్ర కుమార్ పసుపు, ఆకుపచ్చ డే గురించి చాలా విషయాలు విద్యార్థులతో చర్చించారు. రోజుకు సంబంధించిన ప్రత్యేకతను వివరించారు. 'పసుపు' అంటేనే శుభం అన్నిటికీ శుభసూచకంగా చెపుతారు. అదే అన్నిటికీ ముఖ్యంగా ఏదైనా శుభకార్యానికి, కార్యక్రమం మొదలు పెట్టడానికి, ముఖ్యంగా పసుపు అనేది అన్నిటికీ రోగనిరోధక శక్తిని పెంచే గుణం కలది. సంప్రదాయక పదార్థం. పసుపు ముఖ్యంగా ఇచ్చేది 'జ్ఞానం' గురుగ్రహానికి సంబంధించినది గురువు అనేవాడు మనకి జ్ఞానంతో పాటు మంచి, చెడూ అనే విచక్షణా జ్ఞానాన్ని ఇచ్చేవాడు అని అర్థం. తెలుగులో ఆకుపచ్చ రంగును "ఆకుపచ్చ" అనే అంటారు. దీనిని "హరితవర్ణం" అని కూడా సంబోధిస్తారు. ప్రత్యేకించి సాహిత్యంలో. ఉదాహరణకు, పచ్చని పర్వతాలు లేదా ఆకుపచ్చని చెట్లు అని వాడుకలో ఉంటుంది ఆకుపచ్చ"అనే పదం సాధారణంగా ఉపయోగించే పదం. "హరితవర్ణం"అనేది ఆకుపచ్చ రంగును సూచించే మరో పదం."పచ్చ"అనేది సాధారణంగా వాడే పదం, అయితే ఇది ఆకుపచ్చ లేదా పసుపుపచ్చ రెండు రంగులను సూచిస్తుంది, సందర్భాన్ని బట్టి దాని అర్థం మారుతుంది. ఇలా ఎల్లో, గ్రీన్ డే గురించి ఆర్.వి. నాగేంద్రకుమార్ నీలిమా పసుపు,ఆకుపచ్చ వర్ణం యొక్క ప్రత్యేకత గురించి ఎంతో చక్కగా విద్యార్థులకు వివరించటం జరిగింది. విద్యార్థులకు మరెన్నో విలువైన సందేశాలను చెప్పారు. తరగది ఉపాధ్యాయులు వారి యొక్క తరగతి గది, బోర్డు, వస్తువులు అన్నీ పసుపు, గ్రీన్ వర్ణాలతో అందంగా అలంకరించటం జరిగింది. విద్యార్థులందరికీ పసుపు, గ్రీన్ చార్ట్ తో పువ్వులు, బొమ్మలుగా వారిని అలంకరించి ఆటపాటలు, మంచి మాటలతో అభినందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పసుపు, ఆకుపచ్చ దుస్తులతో పాఠశాలకు విచ్చేశారు. ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు సూచనలు, సలహాలతో ఈ కార్యక్రమం ఎంతో ఘనంగా నిర్వహించటం జరిగింది.

## నేల కొరిగిన కమ్యూనిస్టు శిఖరం



ఖమ్మం, నేటి శుభోదయ ::: సి పి ఐ పార్టీ సీనియర్ అగ్ర నేత రెండు సార్లు ఎమ్ పి గా గెలిచిన సురవరం సుధాకర్ రెడ్డి కమ్యూనిస్టు యోధుడు తుదిశ్వాస విడిచాడు. ప్రజలే తన ప్రాణంగా, ఎర్రజెండే ఆయువుగా, పార్లమెంట్ ను గడ గడ లాడించిన అత్యుత్తమ పార్లమెంటేరియన్ కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డికి నివాళు లు అర్పించిన వారిలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పొదిల రవికుమార్, జిల్లా నాయకులు శెట్టి రంగారావు, మాజీ జడ్పీటీసీ పసుపులేటి దేవేందర్, మాజీ ఎమ్ పి పి పగడాల మంజుల, తెలంగాణ ఉద్యమ కారుల జిల్లా నాయకులు పసుపులేటి నాసరయ్య ,కార్పరేటర్ రాపర్తి శరత్ నగర కాంగ్రెస్ నాయకులు మదూరి పూర్ణచంద్రరావు, సముద్రాల శ్రీనివాసరావు, చౌడం నరసింహరావు , జివివిఎల్ నరసింహరావు మరియు సి హెచ్ విప్లవ్ కుమార్ తదితరులు వున్నారు. జాతీయ కార్యదర్శిగా సుదీర్ఘ కాలం పనిచేసిన మన తెలంగాణ ముద్దుబిడ్డ విద్యార్థి దశ నుండి నేడు చనిపోయే వరకు నమ్మిన సిద్ధాంతం కోసం కడవరకు నిలిచిన కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణానికి నివాళులు అర్పిస్తూ..వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియచేసారు.

## గురుకులాలలో రెండు నెలలుగా పార్ట్ టైం ఉద్యోగులకు అందని జీతాలు



తిరుమలయపాలెం, నేటి శుభోదయ ::: రాష్ట్రవ్యాప్తంగా సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో పార్ట్ టైం టీచర్లుగా పనిచేస్తున్నటువంటి ఉపాధ్యాయ సిబ్బందికి గత రెండు నెలలుగా వేతనాలు అందడం లేదని, చాలీచాలని జీతాలతో పూట గడవడం కూడా కష్టంగా ఉందని ఖమ్మం రీజియన్ పార్ట్ టైం టీచర్స్ అసోసియేషన్ జిల్లా నాయకులు జినక. వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు. సోషల్ వెల్ఫేర్ గురుకులంలో వేల సంఖ్యలో పనిచేస్తున్న అర్హులైన టీజీటీ, పిజిటి, లెక్చరర్స్ అందర్నీ కాంట్రాక్ట్ టీచర్లుగా మార్చాలని, అలాగే అన్ని గురుకులాలతో పాటు సోషల్ వెల్ఫేర్ గురుకులాల్లో కూడా సమాన పనికి సమాన వేతనం అందించి, అందరికీ న్యాయం చేయాలని ,ప్రతి నెల జీతాలు చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జినుగు. రత్నాకర్, శరత్, నూరాని, నరేష్ ,వెంకటయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెల్లదొరల తుపాకి గుండుకు గుండెను ఎదురొడ్డిన ధీరుడు

### ఆంధ్రకేసరి జీవితం అందరికీ ఆదర్శమన్న ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి

నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు: తెల్లదొరల తూపాకీ గుండుకు తన గుండెను ఎదురొడ్డిన ఆయన వీరత్వం... దేశ దాస్య విమోచన యజ్ఞంలో ఆంధ్రులను ఒక్క తాటిపై నడిపించిన ఆయన



మార్గదర్శకత్వం... అందరికీ ఆదర్శమని శాసనమండలి సభ్యులు, ఆంధ్రకేసరి అభిమాన సంఘం గౌరవ అధ్యక్షులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి కీర్తించారు. ఆంధ్ర కేసరి, ఆంధ్ర రాష్ట్ర మొట్టమొదటి ముఖ్యమంత్రి, ఆంధ్ర



రాజకీయాల్లో ప్రముఖంగా వెలుగొందిన నేతల్లో ప్రథముడైన టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలు ఆంధ్రకేసరి అభిమాన సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శంకర్‌విలాస్ సెంటర్‌లోని ప్రకాశం చౌక్‌లో జరిగిన కార్యక్రమంలో ఆంధ్రకేసరి అభిమాన సంఘం గౌరవ అధ్యక్షులు, శాసనమండలి సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ లేళ్ళ అప్పిరెడ్డి గారు ప్రకాశం పంతులు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ, పట్టుదలనే పెట్టుబడిగా చేసుకుని, గుండెధిటవునే సాధనంగా మలచుకుని, సమరమే ఊపిరిగా, దేశ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలనే ఉచ్ఛ్వాశ నిశ్వాసాలుగా భావించి జూలు విదిల్చిన సింహమై జీవితం కొనసాగించిన మహోన్నతుడు టంగుటూరి ప్రకాశం పంతులు అని కొనియాడారు. మహాత్ముడి పిలుపుతో కాసులు కురిపిస్తున్న ప్లీడరు వృత్తిని వదిలి జాతీయోద్యమంలో దూకిన నిస్వార్ధ దేశభక్తుడన్నారు. స్వరాజ్య పత్రిక స్థాపనతో భారతీయుల్లో జాతీయోద్యక స్ఫూర్తిని రగిల్చిన నిజమైన గాంధేయవాది అని పేర్కొన్నారు. తెలుగువారి తెగువకు నిలువెత్తు రూపం ప్రకాశం పంతులు అని ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి శ్లాఘించారు. "ప్రమాదములున్నచోటే ప్రకాశం పంతులు గారు ఉంటారు" అన్న ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు భోగరాజు పట్టాభి సీతారామయ్య మాటలు అక్షర సత్యాలని లేళ్ళ అప్పిరెడ్డి వ్యాఖ్యానించారు. 1922లో సహాయ నిరాకరణ ఉద్యమం ముమ్మరంగా సాగుతున్న సమయంలో 30వేల మంది స్వచ్ఛందకులతో గుంటూరులో భారీ ప్రదర్శన నిర్వహించారనీ... తద్వారా గుంటూరుతో ఆయనకు గట్టి సంబంధం ఏర్పడిందనీ... ఆయన వివరించారు. దానికి గుర్తుగానే ఆనాడు తామంతా ఒకటే కమిటీగా ఏర్పడి, ఆయన పాదయాత్ర చేసిన ఈ ప్రాంతంలో ప్రకాశం పంతులు విగ్రహాన్ని ఏర్పాటు చేయడంతో పాటు దీనికి ప్రకాశం చౌక్‌గా నామకరణం కూడా చేసుకున్న ఉదంతాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. దేశం కోసం, దేశ స్వాతంత్ర్యం కోసం తన యావదాస్తినీ త్యాగం చేయడమే కాక తాను ముఖ్యమంత్రిగా పనిచేసిన స్వల్పకాలంలోనే ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కోసం అనేక సంస్కరణలు ప్రవేశపెట్టిన ప్రకాశం పంతులు జీవితాన్ని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్, కార్పొరేటర్లు ఈచంపాటి వెంకటకృష్ణ (ఆచారి), షేక్ రోషన్, అచ్చాల వెంకటరెడ్డి, పడాల సుబ్బారెడ్డి, దూపాటి వంశీ, వెలుగూరి రత్నప్రసాద్, బత్తుల దేవానంద్, ఓర్సు శ్రీనివాసరావు, నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పరిశపోగు శ్రీనివాసరావు, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, గులేచా, భాగ్యారావు, ప్రసన్న, శోభన్, శ్రీనివాసరావు, గిరి, నాని, రామకృష్ణ, అనిల్ బెహరా, ఆదిలక్ష్మి, విజయమ్మ, షేక్ రబ్బానీ, మంత్రి మహానంది, బైరెడ్డి రవీంద్రారెడ్డి, సుబ్బరాజు, నవీన్, సబీల్, నారాయణ, వెంకటరమణ, కోటేశ్వరరావు, జాన్ తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ ఆండ్రూస్ స్కూల్‌లో సౌత్ యునైటెడ్ క్లబ్ ఫుట్‌బాల్ శిక్షణ తరగతులు ప్రారంభం






సాధనాల వీరేంద్ర నేటి శుభోదయ కూకట్పల్లి ఆగస్టు 23, 2025.: క్రీడలను కేవలం ఆటలుగానే కాకుండా ఒక మంచి కెరీర్‌గా కూడా ఎంచుకోవచ్చని అంతర్జాతీయ ఫుట్‌బాల్ దిగ్గజం టెర్రీ పీలాన్ అన్నారు. నగరంలోని సెయింట్ ఆండ్రూస్ హై స్కూల్‌లో సౌత్ యునైటెడ్ ఫుట్‌బాల్ క్లబ్ సంయుక్తంగా ప్రారంభించిన కొత్త ఫుట్‌బాల్ శిక్షణా కార్యక్రమాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఫోన్‌లు, టీవీలకు అతుక్కుపోకుండా క్రీడలపై దృష్టి పెట్టాలని సూచించారు. క్రీడలు క్రమశిక్షణతో పాటు భవిష్యత్తుకు మంచి అవకాశాలను అందిస్తాయని చెప్పారు. అలాగే, దేశవ్యాప్తంగా యువ ప్రతిభను ప్రోత్సహించడానికి సౌత్ యునైటెడ్ ఫుట్‌బాల్ క్లబ్ అనేక పాఠశాలలతో కలిసి పనిచేస్తోందని తెలిపారు. ఐర్లాండ్ దేశానికి చెందిన టెర్రీ పీలాన్ మాజీ లెఫ్ట్-బ్యాక్ ఆటగాడు. ఆయన మాంచెస్టర్ సిటీ, చెల్సియా, ఎవర్టన్ వంటి ప్రపంచ స్థాయి క్లబ్‌లకు ప్రాతినిధ్యం వహించారు. ఐర్లాండ్ తరపున 42 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడి, 1994లో ఫిఫా ప్రపంచ కప్‌లో కూడా ఆడారు. ప్రస్తుతం ఇండియాలోని సౌత్ యునైటెడ్ ఫుట్‌బాల్ క్లబ్‌కు టెక్నికల్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. అంతకుముందు కేరళ బ్లాస్టర్స్‌కు కూడా కోచ్‌గా పనిచేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా సౌత్ యునైటెడ్ ఫుట్‌బాల్ క్లబ్ ప్రతినిధి స్టీవెన్, క్లబ్ గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం టెర్రీ పీలాన్ బెలూన్‌లను గాలిలోకి వదలి శిక్షణా కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. చివరిగా, విద్యార్థులు పీలాన్‌తో కలిసి ప్రత్యేక శిక్షణా సెషన్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు హాజరై తమ పిల్లలకు ప్రోత్సాహం అందించారు.

## టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని ఘనంగా సన్మానం



### మొయినాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు

చేవేళ్ల నేటి శుభోదయ ప్రతి నిధి ఆగస్టు 23: టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను హైదరాబాద్ తన నివాసంలో మర్యాదపూర్వకను కలిసి శనివారం నాడు మొయినాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కవి గాయకులు ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటదని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించాలని వారు పిలుపునిచ్చారు తెలంగాణ రాష్ట్రం కోసం ఆటపాట పాడినటువంటి కళాకారులను కాంగ్రెస్ పార్టీ గుండెల్లో పెట్ట

## పాలమూరు బిడ్డ సురవరం సుధాకర్ రెడ్డి మృతి తీరని లోటు

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్ నగర్,ఆగస్టు23(నేటి శుభోదయ): పాలమూరు ఉద్యమ బిడ్డ,కమ్యూనిస్టు నేత సురవరం సుధాకర్ రెడ్డి మృతి రాష్ట్రానికి తీరనిలోటు అని షాద్ నగర్ ఎమ్మెల్యే,రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ సంతపం వ్యక్తం చేశారు.సురవరం సుధాకర్ రెడ్డి మృతి పట్ల ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పందిస్తూ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సురవరం సుధాకర్ రెడ్డి చిన్ననాటి నుంచే సామాజిక, రాజకీయ ఉద్యమాలపై ఆసక్తి కనబరిచారనీ విద్యార్థి దశలో కమ్యూనిస్టు భావజాలానికి ఆకర్షితులై సీపీఐలో చేరారనీ, ఆయన సీపీఐలో చాలా ఏళ్లు చురుకుగా పనిచేశారనీ క్రమంగా కీలక నేతగా ఎదిగారన్నారు.సుదీర్ఘ కాలం పాటు సీపీఐలో పలు హోదాల్లో పని చేసిన సురవరం..2012లో సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారనీ ఈ పదవిలో ఉన్నంతకాలం ప్రజా ఉద్యమాల బలోపేతానికి కృషి చేయడమే కాకుండా.. కార్మిక సంఘాల పోరాటాల్లో ముందు వరుసలో నడిచి,సమస్యల పరిష్కారం కోసం అప్పటి ప్రభుత్వాలను నిలదీశారనీ గుర్తు చేశారు.వామపక్ష శక్తులను ఏకం చేయడానికి కృషి చేశారనీ 1998,1999 సంవత్సరాల్లో సురవరం సుధాకర్ రెడ్డి మానవ వనరుల అభివృద్ధి కమిటీ కింద పనిచేసే ఔషధ ధర నియంత్రణ ఉప కమిటీలో సభ్యునిగా ఉన్నారనీ అదే సమయంలో ఆయన ప్రభుత్వానికి చెందిన అనేక సలహా బృందాలలో కూడా కీలక పాత్ర పోషించారన్నారు.ముఖ్యంగా ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలో ఏర్పాటైన సలహా కార్యవర్గంలో తన అనుభవాన్ని పంచుకున్నారనీ సురవరం సుధాకర్ రెడ్డి మరణంతో కమ్యూనిస్టులు తీవ్ర విషాదంలో మునిగిపోయారనీ ఆయన మృతికి తీవ్ర సంతాపం తెలుపున్నట్టు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు.

## షెల్టర్ వేసుకున్న కుటుంబాలకు ఏ.ఎస్.డి.ఎస్, సంస్థ చేయూత!!!



వి.ఆర్.పురం, ఆగస్టు 23(నేటి శుభోదయ ప్రతినిధి): గోదావరి, శబరి,నదుల వరద కారణంగా షెల్టర్ వేసుకున్న వరద బాధితుల కుటుంబాలకు, ఏ.ఎస్.డి.ఎస్, సంస్థ ఆధ్వర్యంలోటార్పాలిన్లు,దోమ తెరలు, బట్టలు,దుప్పట్లు, ఐ.టి.డి.ఏ, ప్రాజెక్టు అధికారి శుభం నోఖ్వాల్ గారు చేతుల మీదుగా 24 కుటుంబాలకు, పంపిణీ చేయడం జరిగిందని సంస్థ చైర్మన్ ఉండవల్లి గాంధీ బాబు,స్పష్టం చేశారు.వడ్డిగూడెం గ్రామం నుండి వచ్చి ఇక్కడ ఆశ్రమం పొందుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సరస్వతి, ఎం.పి.పి, కారం లక్ష్మి,రేఖపల్లి ఏం.పి.డి.ఓ, ఇమ్మాన్యుయేల్, ఏ.ఎస్.డి.ఎస్, సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## గణేష్ విగ్రహం ఊరేగింపు సమయంలో జాగ్రత్తలు తప్పనిసరి

### ఏసీపీ తిరుపతి రెడ్డి కీలక సూచనలు



తిరుమలాయపాలెం, నేటి శుభోదయ ::: సాంప్రదాయాల్లో భాగమైన గణేష్ నవరాత్రి ఉత్సవాలు, భక్తిశ్రద్ధలనడుమ,ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి అన్నారు. శనివారం తిరుమలాయపాలెం పోలీసు స్టేషన్లో,మండలానికి సంబంధించిన గణేశ్ విగ్రహాల నిర్వహణ కమిటీలతో సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఏసీపీ తిరుపతి రెడ్డి మాట్లాడుతూ.. భక్తిశ్రద్ధలతో జరుపవలసిన గణేష్ నవరాత్రుల్లో ఎలాంటి ఘర్షణలకు తావ్వివొద్దన్నారు. గణేష్ నిర్వహణ కమిటీయొక్క వివరాలు మీ సేవా ద్వారా టీ.ఎస్.పోలీస్ పోర్టల్ ఆన్లైన్ అప్లికేషన్లో పక్కగ్గా నమోదు చేసుకోవాలన్నారు. ఆన్లైన్లో డీడీ కట్టి, విద్యుత్ శాఖద్వారా గణేష్ మండపాలకు విద్యుత్ కనెక్షన్ పొందాలన్నారు.శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా,తిరుమలాయపాలెం మండలంలో మొత్తం40 గ్రామ పంచాయతీలు ఉండగా, అందులో ఒక్కొక్క సెక్టర్ కు 10గ్రామాల చొప్పున, నాలుగు సెక్టర్లు ఏర్పాటు చేయడం జరిగిందని గణేష్ కమిటీ వారు వారి సెక్టర్ పరిధిలో నియమాలు పాటించాలన్నారు. సౌండ్ పొల్యూషన్ లో భాగంగా సమయపాలన పాటిస్తూ.. మైక్ సెట్ లు నిర్వహించాలని తెలిపారు. ట్రాక్టర్ మరియు ఇతర వాహనాల్లో, గణేష్ విగ్రహం ఏర్పాటు చేసి ఊరేగింపు సమయాలలో, చిన్నపిల్లలు ప్రమాదాల బారిన పడే ప్రమాదం వున్నదని.అట్టి వాహనాలలో చిన్న పిల్లలను ఎక్కించరాదని సూచించారు. నిమజ్జనం సందర్భంగా, ఊరేగింపులకు డీజే అనుమతులు నిరాకరించడం జరిగిందని తెలిపారు. పక్కాగా నిమజ్జనం రూట్ మ్యాప్ ఇవ్వాలన్నారు. వాట్సప్ గ్రూపు ద్వారా గణేష్ కమిటీకి పోలీసువారి కో-ఆర్డినేషన్ ఉంటుందని గమనించాలన్నారు. భద్రతలో భాగంగా,ప్రతి గణేష్ మండపం వద్ద, తప్పనిసరిగా సిసి కెమెరా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా..పోలీసు వారి సూచనలు పాటిస్తూ గణేష్ నవరాత్రులు జరుపుకోవాలని ఆదేశించారు. స్థానిక ఎస్సై కూచిపూడి జగదీశ్, ఎంపీడీఓ షేక్.సిలార్ సాహెబ్,అదనపు ఎస్సై రామలింగ రెడ్డి,విద్యుత్ శాఖ అధికారులు. గణేష్ మండపాల నిర్వహణ కమిటీలు పాల్గొన్నారు.

## నో బ్యాగ్ డే -బ్యాగులెస్ డే సందర్భంగా పీఎం శారీ ఫ్యాన్సీ షో స్పెల్ బి కార్యక్రమాలు నిర్వహించిన జల్లేపల్లి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు











తిరుమలాయపాలెం, నేటి శుభోదయ ::: నో బ్యాగ్ డే సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జల్లేపల్లి లో కల్చరల్, నాటికలు, హర్యానా డాన్స్, పీఎం లిటరరీ, మట్టి బొమ్మల కాంపిటీషన్, డ్రాయింగ్స్ కాంపిటీషన్, స్పెల్ బి క్విజ్, కోలాటం, పాటల పోటీలు తదితర పోటీలు నిర్వహించినారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా శ్రీకృష్ణదేవరాయలు జీవిత చరిత్ర గురించి వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు దార రాజేష్ , అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమాలలో విద్యార్థులందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు వారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, పార్థసారథి, సునీత రాణి, భాస్కర్ రాజ్, రామారావు, రంజిత్, ముకుందరావు, లక్ష్మి రాణి, సైదులు, ఉపేందర్, నలిని, ఝాన్సీ లక్ష్మి, పుల్లయ్య, సురేష్, నంద్య, ఉషశ్రీ, పీ.డీ. రాజేశ్వరి విద్యార్థిని విద్యార్థులు పాఠశాల సిబ్బంది అందరూ తదితరులు పాల్గొన్నారు.

## మోసపూరిత వాగ్ధానాలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది

### యూరియా కొరత రాష్ట్ర ప్రభుత్వ అసమర్థతే ప్రధాన కారణం

### బీజేపీ ధర్నా లో పార్టీ ఇంచార్జ్ మార్తి వీరభద్ర ప్రసాద్



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: రాష్ట్రంలో కాంగ్రెస్ మోసపూరిత వాగ్ధానాలతో అధికారంలోకి వచ్చిందని బీజేపీ ఇంచార్జ్ మార్తి వీరభద్రప్రసాద్ పేర్కొన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ... బీజేపీ ఆధ్వర్యంలో శనివారం ప్రదర్శన నిర్వహించారు. తహశీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాల వద్ద ధర్నా నిర్వహించారు. వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రం ను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. యూరియా కోసం రైతులు రోడ్డెక్కుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ అసమర్థత వలన యూరియా కొరత ఏర్పడిందని అన్నారు. గ్రామాలలో -డెంగీ జ్వరాలతో ప్రజలు అల్లాడుతున్నారని అన్నారు. నిధులు లేక . పాలన అసవ్యసంగా మారిందని అన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు, రేషన్కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనలు తీవ్రతం చేస్తామని హెచ్చరించారు. ఓటు తో స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు పాగర్తి సుధాకర్, ప్రచార కార్యదర్శి సూరేపల్లి జ్ఞానరత్నం, ప్రధాన కార్యదర్శులు మల్లేబోయిన గోవిందరావు, రామకృష్ణ, కొడవటిగంటి శివయ్య, మోహినుద్దీన్, కందరబోయిన వెంకటరమణ, షర్ఫీద్దీన్, దివాకర్, మన్నె రాధాకృష్ణ,కొండా హర్ష, గోపి, భూలక్ష్మి, గెల్లా సాయి, ప్రవీన్‌బీ కాళంగి వెంకటేశ్వర్లు, వీరబాబు, వెంకటేష్ శేషగిరి తదితరులు పాల్గొన్నారు.



## మత్స్య సోసైటీ సంఘం సభ్యుల సంక్షేమమ లక్ష్యం



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: చెరువుమాధారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యుల సంక్షేమమే లక్ష్యమని, వారికి కమిటి అండగా నిలుస్తుందని సొసైటీ అధ్యక్షుడు మహమ్మద్ ఖాసీం పేర్కొన్నారు. మండలం లోని చెరువుమాధారం మత్స్య సొసైటీ సభ్యుడు అనారోగ్యం కు గురైన రాయగూడెం కు చెందిన సొసైటీ డైరెక్టర్ వెన్నబోయిన జనార్దన్ ను శనివారం పరామర్శించారు. ఆరోగ్య యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. రూ.20 వేల ఆర్ధిక సహాయం ను అందించారు. అదే విధంగా అదే గ్రామంలో ఇటీవల మృతి చెందిన సభ్యుడు నాగయ్య కుటుంబాన్ని పరామర్శించి...నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు రూ.10 వేల ఆర్ధిక సహాయం ను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. సొసైటీ లో సభ్యులను బలోపేతం చేయటమే కాకుండా వారి కి అండగా నిలుస్తుందని అన్నారు. సభ్యుల సంక్షేమం కోసం పాలకవర్గం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యాక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి, కార్యదర్శి పృధ్వీ, డైరెక్టర్ బలరాం, శేషయ్య, వెంకటరమణ, గ్రామ పెద్దలు రోశయ్య, నాగయ్య, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి

శంషాబాద్ డిసిపి రాజేష్



ఆమనగల్లు,ఆగస్ట్23(నేటి శుభోదయ): ఆమనగల్లు పట్టణంలో వినాయక చవితి సందర్భంగా శ్రీలక్ష్మి గార్డెన్ లో ఏర్పాటు చేసిన కో-ఆర్డినేషన్ మీటింగ్ కి ముఖ్య అతిథిగా హాజరైన శంషాబాద్ డీసీపీ రాజేష్.డీసీపీ మాట్లాడుతూ గత 5 సంవత్సరాలుగా ఆమనగల్లు పట్టణంలో వినాయక చవితి ఉత్సవాలు ఎలాంటి గొడవలు లేకుండా శాంతియుతంగా జరుపుకున్నారని,వినాయక నిమజ్జనం సందర్భంగా ఎవరూ కూడా మద్యం సేవించకూడదని అలాగే వినాయక మండపాల వద్ద విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కాకుండా మండపాల వద్ద బకెట్ లో మట్టిని నింపి పెట్టుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు సహకరించాలని కోరారు.అంతకుముందు వినాయక నిమజ్జనంకు సంబంధించి ఆమనగల్లు సురసముద్రం చెరువును డీసీపీ రాజేష్ స్థానిక ఎస్సై, వెంకటేష్,కడ్తాల్ సీఐ,మున్సిపల్ చైర్మన్ శంకర్ నాయక్,మున్సిపాలిటీ సిబ్బందితో కలిసి చెరువును పరిశీలించారు.ఈ సందర్భంగా వారికి వినాయక నిమజ్జనం రోజు తీసుకోవలసిన తగు జాగ్రత్తలను వారికి సూచించారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈ తిరుపతి రెడ్డి,మున్సిపల్ కమీషనర్ శంకర్ నాయక్,ఆర్అండ్ బి ఏఈ రెహ్మాన్,ఎంపీడీఓ సంపత్, ఆర్.ఐ తిరుపతయ్య,పట్టణ వాసులు,యువకులు పాల్గొన్నారు.



## సంక్షేమ హాస్టల్లో సమస్యలను పరిష్కరించాలి

కెవిపిఎస్ డిమాండ్



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: ప్రభుత్వ సంక్షేమ హాస్టల్ లో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు పాపిట్ల సత్యనారాయణ డిమాండ్ చేశారు. శనివారం నేలకొండపల్లి మండల కేంద్రంలోని ఎస్ఎంఎస్ హాస్టల్ విద్యార్థుల సమస్యలపై కెవిపిఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో సర్వే చేశారు. ఈ సర్వేలో పాల్గొన్న సత్యనారాయణ మాట్లాడుతూ హాస్టల్లో 160 మంది విద్యార్థులు ఉంటున్నారని వారికి తాగటానికి మిషన్ భగీరథ వాటర్ సౌకర్యం లేక బోర్వెల్ వాటర్ తాగుతున్నారని అన్నారు. ప్రస్తుత వర్షాలకు బోర్ వెల్స్ వాటర్ కలుషితమై విద్యార్థులు వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులకు మెనూ సక్రమంగా లేకపోవడంతో పాటు వాష్ బేసిన్స్ సరిపడా లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారన్నారు. గత ఆరు నెలలుగా హాస్టల్ వార్డెన్ తో పాటు అక్కడ పనిచేస్తున్న సిబ్బందికి వేతనాలు చెల్లించకపోవడంతో అవస్థలు పడుతున్నారన్నారు. హాస్టల్ చుట్టూరా ప్రహరీ గోడ లేకపోవడంతో పాములు, తేళ్లు వంటి విష సర్పాలు హాస్టల్ గదులలోకి వస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు అవసరమైన ప్లే గ్రౌండ్ సౌకర్యం లేక ఆటలకు దూరమవుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో హాస్టల్లో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, వార్డెన్ తో పాటు సిబ్బందికి పెండింగ్ వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ పాలేరు డివిజన్ అధ్యక్షుడు పగిడికత్తుల నాగేశ్వరరావు, మండల అధ్యక్షుడు స్టాలిన్, వీరబాబు, తిరుపతిరావు, నవీన్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## సత్వర న్యాయానికి స్పందన.

## జిల్లా ఎస్పీ గారికి బాధిత బాలిక కుటుంబీకుల కృతజ్ఞతలు,.



గుంటూరు జిల్లా పోలీస్... చేబ్రోలు పోలీస్ స్టేషన్... నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు: బాధితులకు సత్వర న్యాయం చేయుటకు అహర్నిశలు కృషి చేస్తున్న జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఐపీఎస్ . చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఘటన జరిగిన ఏడాది కాలంలోనే రిమాండ్ ఖైదీకి యావజ్జీవ కారాగార శిక్ష పడుటలో విశేష కృషి చేసిన ఎస్పీ గారు. చేబ్రోలు మైనర్ బాలిక కిడ్నాప్, హత్య కేసును ఛాలెంజ్ గా తీసుకుని, నిందితుడిని నాలుగు నెలలు గాలించి మరీ అరెస్ట్ చేయించిన ఎస్పీ . మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలలో నిందితులకు న్యాయస్థానాల్లో అత్యంత వేగంగా శిక్షలు పడుటకు పోలీసు శాఖ విశేష కృషి చేస్తుందని ఈ ఘటన నిదర్శనంగా నిలుస్తుందని తెలిపిన ఎస్పీ . హత్యకు గురైన తమ బిడ్డకు ఈ తీర్పు ఘనమైన నివాళి ఇస్తుందని బాలిక తండ్రి దావీదు, కుటుంబ సభ్యులు తెలిపారు తమ బిడ్డ హత్య కేసులో ఇంత త్వరగా తమకు న్యాయం జరుగుతుందని కలలో కూడా ఊహించలేదని, ఎస్పీ సతీష్ కుమార్ గారి లాంటి అధికారి పోలీస్ శాఖలో ఉంటే బాధితులకు సత్వర న్యాయం తప్పక జరుగుతుందనీ తమ సంతోషాన్ని వెలిబుచ్చారు. మాలాంటి సామాన్యుల సమస్యలను పరిష్కరించడానికి ఆ భగవంతుడు ఎస్పీ కి సంపూర్ణ ఆరోగ్యాన్ని, ఆయుస్సును ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు. అదే విధంగా కేసు దర్యాప్తు చేసిన తెనాలి డిఎస్పీ శ్రీ జనార్దన్ రావు కి, చేబ్రోలు ఎస్సై వెంకట కృష్ణ కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు తెనాలి డిఎస్పీ జనార్దన్ రావు , చేబ్రోలు ఎస్సై వెంకట కృష్ణ , బాలిక తండ్రి దావీదు, మేనమామ చిలక. లక్ష్మయ్య, ఇతరకుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## గుండె పోటుతో వి.ఆర్.ఒ పండా అనోజ్ కుమార్ హఠాన్మరణం!



వి.ఆర్.పురం, ఆగష్టు 23(నేటి శుభోదయ ప్రతినిధి)కూనవరం మండలం, చూచిరేవులగూడెం వి.ఆర్.ఒ పండా అనోజ్ కుమార్ శనివారం విధినిర్వాహణలోనే గుండెపోటుకు గురై హఠాన్మరణం చెందారు. శుక్రవారం రాత్రిగోదావరి వరదవిధులు ముగించుకొని,తన గదిలో నిద్రించిన అనోజ్ కుమార్, ఉదయం ఎంతకు బయటకు రాకపోవటంతో, సహచర ఉద్యోగులు తలుపులుతీసి చూశారు.అప్పటికే అనోజ్ కుమార్, అపస్మారక స్థితిలో పడి ఉన్నాడు. సహచర ఉద్యోగులు హుటా హుటీన కోతులగుట్ట ప్రభుత్వఆసుపత్రికి తరలించారు. అప్పటికే అతడు మృత్యువాత పడినట్లు వైద్యులు ధృవీకరించారు. పోస్టుమటం అనంతం, అనోజ్ కుమార్ పార్ధివ దేహాన్ని వేలేరుపాడు మండలం, రామవరం గ్రామానికి తరలించారు.ఆదివారం ఉదయం అనోజ్ కుమార్ అంత్యక్రియలు జరగనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడు అనోజ్ కుమార్ కు భర్య భారతి, ఇద్దరు పిల్లలున్నారు. వి.ఆర్.పురం మండలం, చిన్నమట్టపల్లి గ్రామానికి చెందిన అనోజ్ కుమార్, రెవెన్యూ శాఖలో ఉద్యోగం రాకముందు 2004 నుండి 2008 మధ్య కాలంలో వి.ఆర్.పురం విశాలాంధ్ర విలేకరిగా! పనిచేశారు. అనోజ్ కుమార్ అకాల మరణం పట్ల ఎస్.కె.ఇబ్రహీం వి.ఆర్.పురం (వార్త), ఏం సత్తిబాబు,(ప్రజా భూమి) కాగితపు వెంకన్న కొత్తగూడెం (నమస్తే తెలంగాణ),వీరు, కొత్తగూడెం (నమస్తే తెలంగాణ) లు వరరామచంద్రాపురం,ప్రెస్ క్లబ్ మిత్రులు సంతాపం తెలిపారు. మంచి మిత్రుడిని కోల్పోయామని విచారంవ్యక్తం చేశారు.

# సంపూర్ణ ఆరోగ్యానికి పరిశుభ్రతే ఔషధం

### వర్షాకాలంలో నీటి నిల్వలు లేకుండా చూడాలి ఎమ్మెల్యే నసీర్

### చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### ఆరోగ్యంగా ఉంటేనే ఏదైనా సాధించగలం

### స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్



నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు: సంపూర్ణ ఆరోగ్యానికి పరిశుభ్రతే ఔషధమని, చేతులు శుభ్రంగా ఉంచుకుంటే చాలా వ్యాధులు దరిచేరవని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. స్థానిక చౌత్రా సెంటర్ బాలికల



పాఠశాలలో శనివారం నిర్వహించిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమానికి ఎమ్మెల్యే నసీర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి నెలా మూడో వారం స్వచ్ఛత మీ సేవ కార్యక్రమంలో భాగంగా స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర చేపడుతున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కల స్వచ్ఛ సంకల్పమని తెలిపారు. ఇది కేవలం ఒక నినాదం కాదని, మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. వర్షాకాలంలో పారిశుధ్యపరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేతులు శుభ్రపరచుకోవడం వంటి అంశాలతో స్వచ్ఛాంధ్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇది విద్యార్థుల భవిత కోసం.. బంగారు బాట కోసం అని స్పష్టం చేశారు. విద్యార్థులు చక్కగా చదువుకోవాలన్నా, ఆనందంగా ఆడుకోవాలన్నా ఆరోగ్యంగా ఉంటేనే సాధ్యమని తెలిపారు. ప్రతి రోజూ వేడి చేసిన నీటిని మాత్రమే తీసుకోవాలని సూచించారు.

వర్షాకాలంలో దోమలు దండయాత్ర చేస్తుంటాయని, దోమల నియంత్రణకు మునిసిపాలిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనదేనన్నారు. మహాత్మా గాంధీజీ చెప్పినట్లుగా, "శుభ్రతే స్వచ్ఛతే దేవత" అని మనం ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని చెప్పారు. అనంతరం విద్యార్థులు, అధికారులతో కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి, స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ షేక్ సజీల, కార్పొరేటర్లు చిష్టి, శంకూరి శ్రీను, డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్, ఎంహెచ్ వో రామారావు, షఫీజ్, ప్రసాద్, ఎంఈవో ఖుద్దూస్, కళాశాల ప్రిన్సిపాల్ పద్మజ, చిన్న బుజ్జి, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలైన పీ.ఎం.జె.వి.కె మరియు సూర్య ఘర్ అమలు, సంబంధిత సమస్యలు పరిష్కారాలు అంశాలపై కలెక్టరేట్ లోని శంకరన్ హాల్లో ఏర్పాటుచేసిన సమీక్ష సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే మహమ్మద్ నజీర్ అహ్మద్ గారితో కలిసి గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ గారు శనివారం పాల్గొన్నారు

నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు:

పెమ్మసాని గారి కామెంట్స్

రెండు కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించిన సమీక్ష సమావేశం నిర్వహించాము. అందులో ఒకటి పీ.ఎం. జె.వీ.కే రెండోది సూర్యఘర్. ఈ పథకాలు ప్రధాని మోదీ గారి ఆలోచన నుంచి పుట్టినటువంటిది ఈ పథకాలు ఎలా అభివృద్ధి చేయాలి, అమలు చేయాలి, అడ్డంకులను ఎలా అధిగమించాలి అనే అంశాలపై ఈ సమీక్ష నిర్వహించాము. పీఎంజేవికే పథకం మైనారిటీలకు



సంబంధించినది. దీనికి సంబంధించిన అంశంపై గతంలోనూ ఒకసారి మాట్లాడాను. జగన్మోహన్ రెడ్డి గారు అధికారంలో ఉన్నప్పుడు చేయని పనులను చేశామని చెప్పి సర్టిఫికెట్లు తీసుకొచ్చారు. అవి కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన ఆడిట్లో బయటపడ్డప్పుడు తీసుకున్న సొమ్మును వెనక చెల్లించాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది ఈ పథకాన్ని ఉపయోగించుకోవాలనుకుంటే 25% మైనారిటీలో ఉన్న ప్రాంతాల్లోనే సాధ్యమవుతుంది. గుంటూరు ఈస్ట్ ప్రాంతంలో పలు ప్రాంతాలు ఈ పథకానికి సెలెక్ట్ అయ్యాయి.




అందులో నాలుగు ప్రధాన ప్రాజెక్టులకు ప్రతిపాదించబడ్డాయి. అవి...

1. ఏడు ఎకరాల్లో మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్
2. జిజిహెచ్ విస్తరణ కోసం బొంగరాల బీడు హాస్పిటల్ ల్యాండ్ వినియోగం
3. ఆటో నగర్ కార్మికుల కోసం స్కిల్ డెవలప్మెంట్ సెంటర్
4. అంజుమన్ ల్యాండ్లో మల్టీ పర్పస్ స్కిల్ సెంటర్

మనకు అందుబాటులో ఉన్నటువంటి ఏడు ఎకరాల ప్రాంతంలో మైనార్టీ స్కూల్స్ ఏర్పాటుకు, బొంగరాల బిఈడి లోని సుమారు 5 6 ఎకరాలలో హాస్పిటల్ నిర్మాణం, ఆటోనగర్ లోని ఒక ఎకరంలో స్కిల్ డెవలప్మెంట్ కార్యాలయం ఏర్పాటుకు, అలాగే అంజుమన్ మల్టీ పర్పస్ కి ఏర్పాటు కోసం ఈ నాలుగు సౌకర్యాలు ఏర్పాటు చేసే విధంగా ప్రయత్నిస్తున్నాము. ఇవన్నీ పీఎం చెవికే పథకం కింద డీపీఎల్ సిద్ధం చేస్తున్నాము అలాగే సూర్యగ్రహ పథకం ప్రకారం గుంటూరు పార్లమెంటు పరిధిలో లక్ష 16 వేలమంది సూర్యధర్ పథకం కావాలని ఇప్పుడు దాకా రిజిస్టర్ అయ్యారు. అయితే అందులో 3600 మందికి మాత్రమే ఇంప్లిమెంటేషన్ జరిగింది. బ్యాంకు లోన్లు, బతకానికి సంబంధించిన పోర్టల్ లో ఉన్న ఇబ్బందులు, అధికారులు లబ్ధిదారుల మధ్యన సమన్వయ లోపాలు తదితర అంశాల వల్ల కొంత ఆలస్యం జరుగుతుంది. ఆయా సమస్యలన్నింటినీ పరిష్కరించి ఈ పథకాన్ని అందరికీ అందుబాటులో తీసుకెళ్లా ప్రయత్నించబోతున్నాము. ఈ సమావేశంలో కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి గారు, డిఆర్ఓ ఎస్. కే. ఖాజావలి గారు, అలాగే టూరిజం విద్యుత్ మైనారిటీ వెల్ఫేర్ కార్పొరేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా'పై ఆందోళన వద్దు

### రాష్ట్రానికి సరఫరా పెంచేందుకు అన్ని రకాల చర్యలు

### ఆర్ఎఫ్సీఎల్ లో ఉత్పత్తి పునరుద్ధరణపై మార్గనిర్దేశం

### సచివాలయంలో మంత్రులు తుమ్మల, శ్రీధర్ బాబు సమీక్ష



మంథని / హైదరాబాద్, ఆగష్టు-23 (నేటి శుభోదయ): రాష్ట్రానికి యూరియా సరఫరాను పెంచేందుకు మా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని, ప్రతిపక్షాల దుష్ప్రచారంతో రైతులు ఆందోళనకు గురి కావొద్దని మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు విజ్ఞప్తి చేశారు. రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్(ఆర్ఎఫ్సీఎల్) యాజమాన్యం, వ్యవసాయ శాఖ, పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులతో శనివారం డా.బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో శనివారం ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎఫ్సీఎల్ లో ఉత్పత్తి నిలిచిపోవడానికి గల కారణాలపై ఆరా తీశారు. ఈ సీజన్ లో 145 రోజుల్లో 40 రోజులు మాత్రమే ప్లాంట్ పనిచేయడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. తరచూ ఇలాంటి పరిస్థితులు తలెత్తుతుంటే శాశ్వత చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ఆర్ఎఫ్సీఎల్ సీఈవో అలోక్ సింఘాల్ ను ప్రశ్నించారు. మిమ్మల్ని మేం కేవలం వ్యాపారవేత్తలుగా మాత్రమే చూడటం లేదని, రాష్ట్రాభివృద్ధిలో మాతో కలిసి నడిచే భాగస్వామిగా చూస్తున్నామని స్పష్టం చేశారు. ప్లాంట్ పునరుద్ధరణకు రూపొందించిన యాక్షన్ ప్లాన్ ను సమీక్షించి మార్గనిర్దేశం చేశారు. ఇతర రాష్ట్రాల మాదిరిగానే తెలంగాణను చూడొద్దన్నారు. రామగుండంలో ఉత్పత్తి ప్రారంభమయ్యే వరకు ఆర్ఎఫ్సీఎల్ మాతృ సంస్థ ఎన్ఎఫ్ఎల్ కు సంబంధించిన ఇతర ప్లాంట్ల నుంచి తెలంగాణకు ప్రతి రోజు ఒక రేకు యూరియాను సరఫరా చేసేలా చొరవ చూపాలని కోరారు. ఈ విషయంలో మీకేమైనా ఇబ్బందులుంటే కేంద్రంతో మాట్లాడి పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుంటుందని భరోసానిచ్చారు. సమావేశంలో స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, ఆర్ఎఫ్సీఎల్ రామగుండం యూనిట్ హెడ్, జీఎం రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.



## పలిమెల నూతన మండల పరిషత్ కార్యాలయం నిర్మాణానికి కోటి యాభై లక్షలు మంజూరు

### రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు



మంథని / పలిమెల, ఆగస్టు -23 (నేటి శుభోదయ): మంథని నియోజకవర్గంలోని అతిమారుమూల ప్రాంతమైన జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని పలిమెల మండలానికి ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు శనివారం తెలంగాణ ప్రభుత్వం నుండి పలిమెల నూతన మండల పరిషత్ కార్యాలయానికి కోటి 50 లక్షల రూపాయల నిధులను ప్రభుత్వం మంజూరు చేయడం జరిగింది, మంజూరుకు కృషి చేసిన రాష్ట్ర పంచాయితీ రాజ్ మంత్రి సీతక్క కి శ్రీధర్ బాబు కృతజ్ఞతలు తెలిపారు, పలిమెల మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం ఉండడం వల్ల మారుమూల ప్రాంతమైన ఈ మండలంలో గ్రామాలైన పంకెన, పలిమెల, దమ్మూరు, సర్వాయిపేట, లెంకల గడ్డ, మోదేడు, నీలంపల్లి, ముకునూరు గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలకు అన్ని ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేసే విధంగా ఉపయోగపడుతుంది. పలిమెల నూతన మండల పరిషత్ నిర్మాణానికి కోటి 50 లక్షలు ప్రభుత్వం నుండి మంజూరు కావడం పై మండలంలోని ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల ప్రజలు మంత్రి శ్రీధర్ బాబు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## టైలరింగ్,ఫ్యాషన్ డిజైనింగ్ శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేస్తాం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:ఆగస్టు 23(నేటి శుభోదయ): నిజామాబాద్ పట్టణంలో హెల్ప్ వెల్ఫేర్ - ఎడ్యుకేషనల్ సొసైటీ నాయకులు ఫూలాంగ్‌లో టైలరింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. దీనికి స్పందించిన ఎంఎల్సీ,సియాసత్ న్యూస్ ఎడిటర్ ఆమీర్ అలీ ఖాన్ మహిళలు-యువత ఆర్థిక స్వావలంబన కోసం టైలరింగ్,ఫ్యాషన్ డిజైనింగ్,క్రోషియా శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.వేసవి సెలవుల్లో ప్రత్యేక శిక్షణ తరగతులు కూడా నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. చిన్న వ్యాపారాలకు ప్రోత్సాహం ఇస్తే కుటుంబాల ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందని, బేకరీలు-చిన్న పరిశ్రమలకు సహాయం అందించేందుకు కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా జునైద్ అడ్వకేట్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు.సమాజంలో మార్పు రావడానికి చట్టపరమైన సహకారం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మదీనా మస్జిద్ అధ్యక్షుడు మొహమ్మద్ జావేద్ అలీ,జునైద్ అహ్మద్, రఫీభాయ్,తమీజ్ ఖాన్, అబ్దుల్ ఫహీమ్,షేక్ ఇల్యాస్ తదితరులు పాల్గొని ఆమీర్ అలీ ఖాన్ ని సన్మానించారు.

## కలగానే ప్రభుత్వ జూనియర్ కళాశాల

### 24 ఏండ్లు గడుస్తున్నా భవనం లేకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యం



ఆమనగల్లు,ఆగస్ట్23(నేటి శుభోదయ): ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అసంపూర్తిగా ఉన్న ఆమనగల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల స్వంత భవనం పూర్తి చేయాలని ఆమనగల్లు పట్టణ కేంద్రంలో 2రోజులు రిలే నిరాహార దీక్షలు చేపట్టడం జరిగింది.2వ రోజు రిలే నిరాహర దీక్షలకు ముఖ్య అతిధిగా విచ్చేసిన డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ హైదరాబాద్ నగరానికి కూత వేటు దూరంలో ఉన్న ఆమనగల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల 24ఏండ్లు గడుస్తున్నా స్వంత భవనం లేకపోవడం దుర్మార్గం అన్నారు.ప్రభుత్వాలు మారిన ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన ఇంకా అసంపూర్తిగా నిలిచిపోవడం అంటే పూర్తిగా ప్రభుత్వం నిర్లక్ష్యం అన్నారు.2001 లో ఏర్పడిన జూనియర్ కళాశాల పరిస్థితి ఎక్కడ వేసిన గొంగడి అనే చందంగా ఉన్నదని అన్నారు.నాయకులు మారుతున్నారు కానీ విద్యార్థులకు కావాల్సిన కళాశాల మారటం లేదన్నారు.విద్యార్థుల బంగారు భవిషత్తు మార్చే విద్యాలయల్లో పశువులు కొట్టంగా మార్చిన దుస్థితి ఆమనగల్లు కేంద్రంలో నెలకొన్నది.ఆరుబయట, 2ఇరుకు గదుల్లో ఇంకెన్నాళ్లు చదువులు తమ చదువులపై ఏ విధంగా శ్రద్ధ చూపిస్తారని ప్రశ్నించారు.కనీసం మౌళిక సదుపాయాలు లేక అంధకారంలో ఉన్నది. నాలుగు మండలాలకు ముఖ్య కూడలి అయిన ఆమనగలు పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం లేకపోవడం బాధాకరమన్నారు.జూనియర్ కళాశాల పట్ల స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి స్పందించాలని అన్నారు.శాంతియుతంగా రిలే దీక్షలు చేస్తున్నాము నాయకులు,ప్రభుత్వాలు స్పందించకపోతే రాస్తారోకో చేస్తాం,ఛలో కలెక్టరెట్ కార్యక్రమాన్ని చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అదేవిధంగా స్థానిక యువకుడు రేవల్లి రాజు ఎస్ఎఫ్ఐ నాయకులకు పూలమాలేసి తన సంఘీభావాన్ని తెలిపినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ దీక్షలను ఈ శనివారంతో ముగిస్తున్నామని తెలియజేశారు.ఈ దీక్షకు మద్దతుగా రేవల్లి రాజు, ఎమ్మార్పీఎస్ మల్లేష్,జర్నలిస్టుల సంఘం శంకర్ రైతు సంఘం కానుగుల వెంకటయ్య,పిఎన్ఎం జిల్లా కార్యదర్శి గడ్డం గణేష్, సిఐటియు నాయకులు కుర్మయ్య మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రణయ్,డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శివ శంకర్,నాయకలు ఎస్ఎఫ్ఐ ఆమనగల్ డివిజన్ కుర్మిద్ద శివ,వినోద్, విద్యార్థులు పాల్గొన్నారు.

### స్వర్ణాంధ్ర - స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో భాగంగా

# చెట్లు నాటిన అధికారులు






యాడికి ఆగస్టు 23 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ): స్వర్ణాంధ్రప్రదేశ్ స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాల మేరకు యాడికి ఎంపీడీవో వీరరాజు, ఈవో అర్ డి శశికళ ఆధ్వర్యంలో చెట్లు నాటడం జరిగిందని తెలిపారు. ముందుగా యాడికి పట్టణంలోని పంచాయతీ ఆఫీస్ నుంచి జిల్లా పరిషత్ హై స్కూల్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ర్యాలీ కార్యక్రమంలో తహసిల్దార్ ప్రతాప్ రెడ్డి, అధికారులు పాల్గొనడం జరిగింది. యాడికి జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణంలో ప్రోక్లైన్ ద్వారా పిచ్చి మొక్కలను పీకించి, జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణంలో చెట్లు నాటడం జరిగినది. మరియు ఎంపీడీవో వీరరాజు మరియు ఈ ఓ ఆర్ డి శశికళ, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పరమేశ్వర్, డాక్టర్ సాయి సుమంత్ రెడ్డి, తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు ,హై స్కూల్ హెడ్మాస్టర్ మరియు అంగన్వాడీ టీచర్లు , స్కూల్ పిల్లలు చెట్లు నాటడం జరిగినది. ఈ నాటిన చెట్లను ప్రతిరోజు చెట్లకు నీరు పోయవలెనని స్కూల్ పిల్లలకు



ఈవో ఆర్ డి శశికళ తెలియజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు మాజీ ఎంపీటీసీ దడియాల ఆది నారాయణ,సి. చంద్రశేఖర్ రెడ్డి, గండికోట లక్ష్మణ్,సచివాలయం సిబ్బంది, ఆసుపత్రి సిబ్బంది, అంగన్వాడి టీచర్లు, పంచాయతీ సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు..

## మధ్యాహ్న భోజనం సరిగ్గా పెట్టండి అని అడిగినందుకు హెడ్మాస్టర్ తో లొల్లి చేసిన ఆయాలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:ఆగస్టు 23(నేటి శుభోదయ): సిరికొండ మండల కేంద్రంలోని గడ్కోలు గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పిల్లలందరికీ మధ్యాహ్న భోజనం సరిగ్గా పెట్టామన్నందుకు ప్రధానోపాధ్యాయులతో లొల్లికి దిగిన ఆయాలు.పిల్లలకు సరిపడా అన్నాన్ని వడ్డించాలని ఉపాధ్యాయుడు వారిని అడగడంతో మీరు డబ్బులు ఇవ్వండి సరియైన భోజనం పెడతాం అని,మేము వండింది తినాలి అని మాట్లాడడం సరైనది కాదు అని అన్నారు.వారానికి మూడుసార్లు పెట్టవలసిన కోడిగుడ్లను వారానికి ఒకసారి మాత్రమే పెడుతున్నారని,కూరగాయలతో కూర పప్పు ఉండాలని మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని వారన్నారు.అలా అందించలేనప్పుడు మీరు పక్కకు తప్పుకోండి వేరే వంట మనుషులను మేము పెట్టుకుంటామని అనగా మాకు రావాల్సిన డబ్బులను ఇవ్వండి.లేదంటే మేం తప్పుకొం అని వాగ్వాదానికి దిగారు.పిల్లల తల్లిదండ్రులంతా కలసి సమావేశం ఏర్పాటు చేసుకుని ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి అనంతరం ఎమ్మార్వోకు వినతి పత్రాన్ని సమర్పించారు.పాఠశాలను సందర్శించి వారిని వెంటనే తీసివేసి కొత్త వారిని నియమించుకునే విధంగా సౌకర్యం కల్పించాలని ఎమ్మార్వోను కోరారు.ఈ కార్యక్రమంలో సంద్ర శంకర్,మార్ఫ్,హేమంత్,మనోజ్,ఫరూక్,కట్ట సంతోష్,గులాం హుస్సేన్,ఎగ్గేడి రాజు,కట్ట జ్ఞానేందర్,సురేందర్,వంశీ, తల్లితండ్రులు పాల్గొన్నారు.

## గుంటూరు నగరంలో మిషన్ గ్రీన్ గుంటూరు లో భాగంగా దశల వారీగా చేపట్టిన 5 లక్షల మొక్కలను నాటడమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా కీలకమని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు కోరారు



నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు: స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక కావటి శంకర్రావు ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటడం, విద్యార్ధులతో మానవహారం, స్వచ్ఛ ప్రతిజ్ఞ చేపట్టారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కమిషనర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ప్రతి నెల 3వ శనివారం జరిగేదని, ప్రస్తుతం 4వ శనివారం జరుగుతుందన్నారు. నగరంలో దశల వారీగా షుమారు 5 లక్షల మొక్కలు నాటేలా కార్యాచరణ సిద్ధం చేసుకున్నామని, విద్యార్ధులు తమ ఇళ్లల్లో నాటడానికి ఏ మొక్కలు కావాలో హెచ్ఎం కి తెలిపితే అవి నగరపాలక సంస్థ నుండి అందిస్తామని తెలిపారు. కావటి శంకర్రావు ఉన్నత పాఠశాలలో మానవత స్వచ్ఛంద సంస్థ సౌజన్యంతో మొక్కలు నాటుతున్నామని, వాటిని సంరక్షించడానికి విద్యార్ధులు వాటిని దత్తత తీసుకోవాలని సూచించారు.




మొక్కలు పెరిగి పచ్చదనం, పర్యావరణం ఆరోగ్యకరంగా ఉండడమే కాకుండా పరిసరాల్లో చల్లని నీడ కూడా ఉంటుందన్నారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ఈ వారం వర్షాకాలం పరిశుభ్రత నినాదాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందించిందన్నారు. అందుకు తగిన విధంగా నగరంలో వార్డ్ లవారీగా ప్రజా ప్రతినిధులు, అధికారులు, సచివాలయ కార్యదర్శులు, ప్రజారోగ్య కార్మికులతో కలిసి అవగాహన ర్యాలీలు, మానవహారాలు, మాస్ క్లీనింగ్, దోమల పెరుగుదల నివారణ కోసం ఫాగింగ్, కమ్యూనిటీ మరియు పబ్లిక్ టాయిలెట్లు శుభ్రపరచడం, నీటి నాణ్యత పరీక్షలు చేసి సురక్షిత తాగునీరు అందుబాటులో ఉండేలా చూడడం వంటి పలు కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం మానవత స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్ధులు మానవహారం చేపట్టి, స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ వేముల జ్యోతి పద్మజ, ఏడిహెచ్ శాంతి, స్కూల్ హెచ్ఎం సీతారాములు, పిఎంసి చైర్మన్ ముసలయ్య, మానవత సంస్థ సెక్రెటరి సతీష్, ప్రెసిడెంట్ శ్రీనివాస్, కన్వీనర్ సాంబశివరావు, ట్రెజరర్ సాయిరామ్ పాల్గొన్నారు.

# ప్రతీనెలమూడవ శనివారం!!!...

### వి.ఆర్.పురం,మండలంలో స్వచ్ఛఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం!!!...



వి.ఆర్.పురం,ఆగస్టు 23(నేటి శుభోదయ ప్రతినిధి): వరదలు తగ్గుతున్నవేళ బ్లీచింగ్,ఫాగింగ్, క్లోరినేషన్,తోపాటు



మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని అదనపు ప్రాజెక్టు అధికారి, జగన్నాథ రావు,సూచించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీనెలమూడవ శనివారం స్వచ్ఛఆంధ్ర,స్వర్ణ ఆంధ్ర, కార్యక్రమాలుచేస్తున్నామని,అంలో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లా,వి.ఆర్. పురం మండలంలో ప్రతీ నెలమూడవ శనివారం నిర్వహించు కార్యక్రమం ధర్మతాల్లగూడెం గ్రామంలో నిర్వహించడంజరిగిందన్నారు.వరదలువచ్చి తగ్గుతున్నసమయంలో పరిసరాలు



శుభ్రముగాలేకపోతేరోగాలు సంక్రామించేఅవకాశం ఉన్నందున ముంపుగ్రామాల్లో బ్లీచింగ్, క్లీనింగ్, క్లోరినేషన్, ఫాగ్గింగ్ చేయడం జరిగిందని వివరించారు. రేఖపల్లి, పి.హెచ్.సి, వైద్యులు అనిల్ కుమార్,ఆద్వర్యంలో మెడికల్ క్యాంపు ఏర్పాటుచేసి వైద్యసేవలు అందించడం జరిగిందన్నారు. మండలపరిషత్ అభివృద్ధిఅధికారి ఇమ్మానియేల్, మాట్లాడుతూ ముంపు గ్రామాలలో బ్లీచింగ్, క్లీనింగ్, క్లోరినేషన్, మెడికల్ క్యాంపు ఏర్పాటు చేపించుట జరిగిందన్నారు. ఈవరదలలో ప్రజలుఅప్రమత్తంగా ఉండాలని కోరారు.అనంతరం ధర్మతాళ్ళగూడెం ఏం.పి.పి,స్కూల్ ని సందర్శించి పిల్లలతో శానిటైజేషను కోసంమాట్లాడారు. ఈకార్యక్రమములో ఏ.ఈ!ఆర్.డబ్ల్యూ.ఎస్,ఏ.ఈ, హౌసింగ్, సి.డి.పి.ఓ, వెటర్నరీ డాక్టర్, ఏ.పి.ఏం,వెలుగు వైద్య సిబ్బంది పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు. మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు, ఏం.పి.పి, కారం లక్ష్మి , ముంపు ప్రజాలనుద్దేశించి,నిత్యావసర సరుకులు,దోమ తెరలు,రగ్గులు, లైటులు, ఇతరములు ఇప్పించవలసినదిగా అధికారులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సోడే నర్సమ్మ పీసా కమిటీ ఉపాఅధ్యక్షులు సున్నం రాజు, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



# రాష్ట్రీయ స్వయంసేవక్

### విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం

### ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాలు పూర్తి,ప్రతి గ్రామంలో ఉత్సవాలు




కడ్తాల్,ఆగస్ట్23(నేటిశుభోదయం): రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండల కేంద్రంలోని ఎంబీఏ గార్డెన్ లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కడ్తాల్ ఖండ విస్తృతస్థాయి స్వయం సేవకుల సమావేశాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగర్ కర్నూల్ జిల్లా సంఘ చాలకులు ఖరీమ్ నారాయణ,నాగర్ కర్నూల్ జిల్లా కార్యవాహ బొమ్మనమైన ఆంజనేయులు హాజరై రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాల గూర్చి కార్యకర్తల విస్తృతస్థాయి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.వక్తలు మాట్లాడుతూ హిందూ ధర్మం,హిందూ సంస్కృతిని పరిరక్షిస్తూ సర్వాంగిన ఉన్నతిని సాధించి భారతదేశాన్ని స్వశక్తి దేశంగా విశ్వ గురువుగా నిలబెట్టడానికి ఆర్ఎస్ఎస్ 1925 సంవత్సరంలో శాఖ అనే మద్యమం వ్యక్తి నిర్మాణం,హిందూ సంఘటనమనే పని నిరంతరం చేస్తుంది.మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా వివిధ రంగాల్లో వివిధ సంస్థలలో నెలకొల్పి దేశభక్తి స్వాభిమానంగల కార్యకర్తలను తయారు చేస్తుంది.సంఘం దేశ అంతర్గత వ్యతిరేక శక్తులను అధిగమించి ప్రపంచంలోని హిందువులను సంఘటితం చేస్తూ అతిపెద్ద స్వచ్ఛంద సంస్థగా నిలబడినది.రాబోయే విజయదశమి నాటికి ఆర్ఎస్ఎస్ ప్రారంభించి 100 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా ప్రతి గ్రామానికి హిందుత్వ జాగరణ సంఘ వ్యాప్తి జరగడానికి శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని కార్యకర్తలకు తెలిపారు.స్వయంసేవగా సంప్రదాయంతో పాల్గొని రాష్ట్రీయ స్వయంసేవ సంఘ్ కడ్తాల్ ఖండ కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాలు విజయవంతం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సేవా ప్రముఖ భాస్కర్,కడ్తాల్ ఖండ కార్యవాహ నూకం శివ,సహకార్యవాహ కళ్యాణ్ కర్ అరుణ్,బౌద్ధిక్ ప్రముఖ కాకి వినోద్,సేవా ప్రముఖ దౌడోజు రమేష్,పూర్వ స్వయం సేవకులు పాల్గొన్నారు.

## రోడ్లపై ఏర్పాటు చేసే గణేష్ మండపానికి ఇరువైపులా దారి విడిచి మండపాన్ని ఏర్పాటు చేసుకోవాలి

### పోలీస్ కమిషనర్ వెల్లడి

### మండపానికి ప్రక్క నుండి అంబులెన్సులు,సామాన్య ప్రజానీకం వెళ్లడానికి దారి విడువవలెను

### నేడు ఖలీల్ వాడి లోని రవితేజ గణేష్ మండపనికి ఇరువైపులా దారి ఏర్పాటు




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయ కుమార్: ఆగస్టు23(నేటి శుభోదయ): అత్యవసర సమయాలలో అంబులెన్సులు వెళ్లడానికి ఎక్కడ ఇబ్బందులు కలిగించకుండా,సామాన్య ప్రజలకు, నడకదారిన వెళ్లే ప్రజలకు ఎక్కడ ఎలాంటి అసౌకర్యం కలిగించకుండా గణేష్ మండపాలు రోడ్లపై ఏర్పాటు చేసేవారు మండపానికి ఎడమవైపు,కుడి వైపున రహదారి వదిలి తమ గణేష్ మండపాన్ని ఏర్పాటు చేసుకోగలరని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఐపీఎస్ ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఇందులో భాగముగా శనివారం నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోనినిజామాబాద్,ఆర్మూర్,బోధన్ డివిజన్ పరిధిలో సంబంధిత అధికారులు తమ పరిధిలో గల గణేష్ మండపాల యాజమానులకు, సంబంధిత ఆర్గనైజర్లకు తెలియజేయడం జరిగింది. నిజామాబాద్ నగరంలో గల ఖలీల్ వాడిలో గల రవితేజ గణేష్ మండపం వద్ద నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య,ఐపీఎస్.,ఆదేశానుసారముగా రోడ్డు మధ్యలో గణేష్ మండపం ఏర్పాటు చేసిన ఇరువైపుల వాహనాదారులకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ అధ్వర్యంలో ఇన్స్పెక్టర్ ప్రసాద్,సిబ్బంది మండపం ఇరువైపులా గల హాస్పిటల్ బోర్డ్స్,మెట్లు,పోల్స్ తొలగించి వాహనములు రావడానికి,వెళ్ళడానికి దారి ఏర్పాటు చేసినారు.కావున ప్రజలు గణేష్ మండపాన్ని ఏర్పాటు చేసే ముందు దారిలో ఏర్పాటు చేయకుండా జాగ్రత్తలు పాటించాలి,దారిలో ఏర్పాటు చేసినట్లయితే రోడ్డుకు ఇరువైపులా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అసౌకర్యం కల్పించకుండా,అంబులెన్స్ వెళ్లడానికి దారి విడిచి ఏర్పాటు చేసుకోగలరు. ఎల్లప్పుడు ప్రజలందరూ సంబంధిత పోలీసు వారికి సహకరించగలరని మనవి.

# పోలీసుల అనుమతి తప్పనిసరి

### వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించే కమిటీ వారికి సూచనలను -ఎస్సై రామారావు




వైరా, నేటి శుభోదయ ::: వైరా పోలీస్ స్టేషన్ పరిధిలో వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించే కమిటీ వారికి పోలీసు వారి ముఖ్య సూచనలు లను ఎస్సై రామారావు తెలిపారు వైరా పోలీస్ స్టేషన్ పరిధిలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆయా ప్రాంతాల్లో విగ్రహాలు ఏర్పాటు చేసుకుని ఉత్సవాలు నిర్వహించదలచిన వారు ముందస్తుగా కమిటీని ఏర్పాటు చేసుకోవాలి.ఆ కమిటీ వారిదే పూర్తి బాధ్యత అని గుర్తించాలి. కమిటీ సభ్యులు వివరాలు, ఫోన్ నంబర్లు పోలీస్ స్టేషన్ నందు తప్పనిసరిగా ఇవ్వాలిపబ్లిక్ ప్రదేశాలలో విగ్రహాలు ఏర్పాటు చేయువారు సంబంధిత పంచాయితీ మున్సిపాలిటీ వారి అనుమతి తీసుకోవాలి..సొంత స్థలాలలో గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేసేవాళ్లు అట్టి స్థలానికి సంబంధించిన యజమాని అనుమతి తప్పనిసరిగా పొందవలెను. విగ్రహాలు ఏర్పాటు చేయు ప్రదేశాలలో ప్రజలకు గాని ట్రాఫిక్ గాని ఎటువంటి ఆటంకాలు కలగజేయరాదు.పోలీస్ స్టేషన్ ద్వారా డీఎస్పీ వద్ద అనుమతి తీసుకుని మాత్రమే మైకులు సౌండ్ బాక్స్ లు వంటివి పెట్టుకోవాలి. ప్రజలు ఎవరు ఇబ్బంది పడకుండా సౌండ్ పెట్టాలి.డీజే లు వంటివాటికిఅనుమతి ఉండదని తెలిపారు రాత్రి 10 గంటల తర్వాత ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించకూడదు. మండపంలో హుండీలు విలువైన వస్తువులు పెట్టుకున్న ఎడల వాటి పూర్తి బాధ్యత కమిటీ వారే తీసుకోవాలి. విద్యుత్ కనెక్షన్ నిమిత్తం విద్యుత్ అధికారులు నుండి అనుమతులు తప్పనిసరిగా పొందాలి అని ఎస్ఐ తెలిపారు ఎటువంటి షార్ట్ సర్క్యూటలకు తావు ఇవ్వకుండా లైటింగ్ వంటివి పెట్టుకోవాలి.ఇతర మతాల వారికి గాని ప్రార్ధన మందిరాలకు గాని ఇబ్బంది కలగకుండా చూసుకోవాలి.విభేదాలకు చోటు ఇవ్వకుండా శాంతి కమిటీలు ఏర్పాటు చేసుకోవాలి. సాంస్కృతిక కార్యక్రమాలు పేరిట అశ్లీల నృత్యాలు రికార్డింగ్ డాన్సులు, వంటివి జరిపినట్లయితే తగిన చట్టమైనచర్యలుతీసుకొనబడును.బలవంతంగా ఎవరినైనా చందాలు వసూలు చేస్తే చట్ట ప్రకారం కేసు నమోదు చేసి చర్యలు తీసుకున్న బడును .ఊరేగింపు సమయంలో నిమజ్జనం చేయడానికి వెళ్ళు సమయంలో మద్యం వంటివి సేవించకుండా శాంతిభద్రతలు కి భంగం కలిగించడం వంటివి చేయరాదు. అటువంటివారిని గుర్తించి వారిపై తగు చర్యలు తీసుకొనబడును.ఊరేగింపు తేదీ మరియు ఊరేగింపులోపెట్టదలిచిన కార్యక్రమాలు వివరాలు ముందుగానే పోలీస్ వారికి తెలియజేసి ఊరేగింపులో ఉపయోగించే వాహనాలు డ్రైవర్ల రికార్డులు ఆధార్ కాపీలు పోలీసు వారికి ఇవ్వాలని ఎస్ఐ తెలిపారు.

# నింగికెగసిన ఎర్ర సూర్యుడి



మొయినాబాద్ **(నేటి శుభోదయ):** కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం పార్టీకి తీరని లోటు భారత కమ్యూనిస్టు పార్టీ మొయినాబాద్ మండల సమితి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు సిపిఐ మొయినాబాద్ మండల కార్యదర్శి కే శ్రీనివాస్ భారత కమ్యూనిస్టు పార్టీ మొయినాబాద్ మండల సమితి ఆధ్వర్యంలో కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి గారికి ఘనంగా పూలమాలలతో నివాళులు అర్పించడం జరిగింది ఈ సందర్భంగా మొయినాబాద్ కార్యదర్శి కే శ్రీనివాసు మాట్లాడుతూ సిపిఐ అగ్ర నాయకులు మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ పార్లమెంట్ సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి 83 నిన్న రాత్రి తేదీ 22. 8. 2025 నా 10 గంటలకు తుది శ్వాస విడిచారు. సిపిఐ తెలంగాణ రాష్ట్ర 4వ సమయంలో రాత్రి పది కె ఆస్పత్రిలో చికిత్య పొందుతూ తుది శ్వాస విడిచారు సురవరం సుధాకర్ రెడ్డి గారు 1960 లో ఏఐఎస్ఎఫ్ విద్యార్థి ఉద్యమంలో రాజకీయ రంగం ప్రవేశం చేసి 1964 , 72 రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అధ్యక్షులుగా జాతీయ అధ్యక్షులుగా విద్యార్థి ఉద్యమాన్ని ఉమ్మడి రాష్ట్రంలో ను జాతీయస్థాయిలో ఉన్నంత శిఖరానికి తీసుకుపోయారు 1972. 78 వరకు ఏఐ వైఎఫ్ జాతీయ అధ్యక్షులుగా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శివర్గం సభ్యులుగా 1997 లో రాష్ట్ర సహాయ కార్యదర్శిగా2000 లో కార్యదర్శిగా 2010లో జాతీయ సహాయ కార్యదర్శిగా 2012లో ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూ అనారోగ్యం కారణంతో 2019లో స్వచంగా వివరించుకున్నాడు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి గారు గారి మరణం పార్టీకి తీరని తీరని లోటు అని తెలిపారు ఈ సందర్భంగా వారి కుటుంబానికి ప్రగడ స్థాపాని తెలియజేశారు అర్పించిన వారిలో.రంగారెడ్డి జిల్లా సీపీఐ కౌన్సిల్ సభ్యుడు మలగని సుధాకర్ గౌడ్ , రంగారెడ్డి జిల్లా చేవెళ్ల పార్లమెంట్ జర్నల్ సెక్రటరీ కాసుల సుభాన్ గౌడ్ ఎం మోహన్ రెడ్డి ఎండి జలీల్ ఎం వెంకటయ్య ఎండి కాశీం రాములు తదితరులుఎం మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## మైక్రో ప్యాకెట్స్ వారీగా దృష్టి సారిస్తా.. ఎమ్మెల్యే నసీర్

### కాలువల్లో మురుగు కదలకపోతే ఎలా ?

### పండుగల సమయంలోనూ పని చేయరా ?

### పారిశుధ్యంపై ఎలాంటి రాజీ ఉండదు

### వర్షాకాలంలో నిర్లక్ష్యంగా ఉంటే సహించం

### మునిసిపల్ అధికారులపై గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ ఆగ్రహం



నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు: “కాలువల్లో మురుగు కదలడం లేదు. ఎక్కడికక్కడ అపరిశుభ్రత వాతావరణం కనిపిస్తోంది. వర్షాకాలంలో ఇలా ఉంటే వ్యాధులు రాకుండా ఉంటాయా ? పండుగల సమయం కూడా పట్టించుకోరా ? ఇకపై మైక్రో ప్యాకెట్స్ వారీగా దృష్టి సారిస్తాం” అని శానిటేషన్ సిబ్బందిపై గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీ కమిటీ చైర్మన్ నసీర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక చౌత్రా సెంటర్ లో మురుగు కాలువలను ఎమ్మెల్యే నసీర్ పరిశీలించారు. కాలువల్లో





మురుగు నీరు నిల్వలు ఉండటం, చెత్తచెదారం పేరుకు పోవడం గమనించి వెంటనే సంబంధిత అధికారులను పిలిపించారు. వార్డులవారీ శానిటేషన్ సిబ్బందిని కేటాయించినప్పటికీ పారిశుధ్యం అధ్వానంగా ఎందుకు ఉందంటూ ప్రశ్నించారు. ఒక వైపు సీఎం చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర విజన్ తో ముందుకు వెళుతుంటే గుంటూరు వంటి నగరంలో పారిశుధ్యం ఇలాగేనా ఉండేదంటూ నిలదీశారు. వర్షాకాలంలో మురుగు నీరు నిల్వల కారణంగా దోమలు వృద్ధి చెంది ప్రజలు అనారోగ్యం బారిన పడతారని, పారిశుధ్య నిర్వహణపై ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. వినాయకచవితి, ఇతర పండుగలు వస్తున్నాయని, ఈ సమయంలోనూనిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించబోమన్నారు. ఇకపై మైక్రో ప్యాకెట్స్ వారీగా దృష్టి సారిస్తానని తెలిపారు. మునిసిపల్ ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, అప్పుడే మంచి ఫలితాలు వస్తాయని సూచించారు.

## ఆంధ్రుల ఆత్మ గౌరవ పతాక దారుడు ఆంధ్రకేసరి టంగుటూరి.ప్రకాశం పంతులు గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఐపీఎస్





నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు: ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, ఆజాదీ పోరాట యోధుడు, ప్రజాహిత నిరతుడు ఆంధ్రకేసరి శ్రీ టంగుటూరి.ప్రకాశం పంతులు గారి 154వ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించిన జిల్లా ఎస్పీ , ఇతర జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ప్రకాశం పంతులు గారు 1872 సం.లో జన్మించి, స్వాతంత్ర్య సమరంలో తన అపూర్వ ధైర్యసాహసాలతో బ్రిటిష్ దౌర్జన్యాలకు ఎదురు నిలబడ్డారు. సైమన్ కమిషన్ వ్యతిరేక ఆందోళనలో తుపాకుల ముందు దమ్ముంటే కాల్చండి అంటు తన ఛాతీ చూపుతూ “దేశం కోసం ప్రాణ త్యాగానికి సిద్ధం” అని చేసిన సాహసం చరిత్రలో చెరగని అక్షరాలతో నిలిచింది. దేశ భక్తుడిగా, న్యాయవాదిగా, సామాజిక సంస్కర్తగా, రాజకీయ నాయకుడిగా ఆయన చేసిన ప్రజాసేవ ప్రశంసనీయం. ముఖ్యంగా 1953లో ఆంధ్ర రాష్ట్రపు తొలి ముఖ్యమంత్రిగా ప్రజాస్వామ్య పరిపాలనకు బలమైన పునాదులు వేసి, విద్య, అభివృద్ధి రంగాల్లో విశిష్టమైన సేవలందించారు. ఆయన నిజాయితీ, త్యాగ స్ఫూర్తి, దేశభక్తి తరతరాల వారికి మార్గదర్శకంగా నిలుస్తూ ఉన్నాయి. ఆయన చూపించిన మార్గాన్ని భవిష్యత్ తరాలకు అందిస్తూ,ఆయన జయంతిని పురస్కరించుకొని, ఆంధ్రకేసరి శ్రీ టంగుటూరి. ప్రకాశం పంతులు గారికి ఘన నివాళులు అర్పిస్తున్నాము. ఈ కార్యక్రమంలో శ్రీ ఎస్పీ తో పాటు ఏఆర్ డీఎస్పీ ఏడుకొండల రెడ్డి , ఎస్బి సీఐలు అలహరి శ్రీనివాస్ , రాంబాబు , ఆర్ఐలు సురేష్ గారు, శ్రీహరి రెడ్డి , కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.





## బోర్గాం (పి) లో ఎయిడ్స్ పై విద్యార్థులకు క్విజ్ పోటీలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:ఆగస్టు 23(నేటి శుభోదయ): "జిల్లా వైద్య,ఆరోగ్య శాఖలోని జిల్లా ఎయిడ్స్ నివారణ,నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు జిల్లా స్థాయి క్విజ్ పోటీలు" యూత్ ఫెస్ట్ లో భాగంగా బోర్గాం పి లోని ప్రభుత్వ పాఠశాల లో 9,10వ తరగతి విద్యార్థులకు హెచ్ఐవి ఎయిడ్స్,టి బి - బ్లడ్ డొనేషన్ పై నిర్వహించడం జరిగింది. ఈ పోటీల్లో పట్టణంలోని ఐదు పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో మొదటి ప్రైజ్ దీక్షిత,గంగోత్రి విద్యార్థినిలు జడ్పిహెచ్ఎస్ ముబారక్ నగర్ (1000 రూపాయలు క్యాష్ ప్రైజ్),ద్వితీయ స్థానం లావణ్య,ఫిర్దోస్ (500 రూపాయలు క్యాష్ ప్రైజ్) ం జి. హెచ్. ఎస్ కుమార్ గల్లికు చెందిన వారికి రావడం జరిగింది. విజేతలకు ఇన్చార్జి హెడ్మాస్టర్ శ్రీకాంత్ చేతుల మీదుగా మెడల్స్ అందజేయడం జరిగింది,క్యాష్ ప్రైజ్,సర్టిఫికెట్లను త్వరలో డి ఎం అండ్ హెచ్ ఓ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. ఉమ్మడి జిల్లా నుండి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను రాష్ట్రస్థాయికి ఈనెల 30వ తారీఖున రాష్ట్ర స్థాయి క్విజ్ పోటీలకు పంపడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్స్ డిహెచ్ఈ.ఘనపూర్ వెంకటేశ్వర్లు,డీపీఎం సుధాకర్,సిఎస్ఓ నవీన్,సిపిఓ మోయిజ్,ఎస్ఎస్ కే మేనేజర్ ప్రవంతి,స్నేహ సొసైటీ సభ్యులు,వివిధ పాఠశాలల విద్యార్థులు,టీచర్స్ పాల్గొన్నారు.

## బ్రహ్మ కుమారీస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

### గిన్నిస్ రికార్డ్ ప్రయత్నం



కరీంనగర్, నేటి శుభోదయ ::: ప్రజాపిత బ్రహ్మ కుమారీస్ ఈశ్వరీయ విశ్వ విద్యాలయం రెండవ ముఖ్య సంచాలకులు కీర్తిశేషులు రాజయోగిని దాది ప్రకాశ్ మణి 18వ స్మృతి దినోత్సవాన్ని పురస్కరించుకొని బ్రహ్మ కుమారిస్ సమాజ సేవ ప్రభాగం ఆధ్వర్యంలో శనివారం స్థానిక బ్రహ్మకుమారిస్ సేవా కేంద్రంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. వివేకానంద డిగ్రీ కళాశాల విద్యార్థులు, స్థానికులు ఈ కార్యక్రమంలో పాల్గొని రక్త దానం చేశారు. బ్రహ్మకుమారిస్ ముఖ్య సంచాలిక బీకే విజయలక్ష్మి, బ్రహ్మకుమారి మనీషా, రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షుడు కేశవరెడ్డి, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు. దాది ప్రకాష్ మణి స్మృత్యర్థం బ్రహ్మకుమారిస్ దేశవ్యాప్తంగా రక్తదాన కార్యక్రమాలు చేపట్టారు. ఈ ఈ శిబిరాల ద్వారా అత్యధిక సంఖ్యలో రక్తం యూనిట్లను సేకరించి గిన్నిస్ బుక్ రికార్డు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు. దాది ప్రకాష్ మణి సంస్థ సంస్థాపకులైన ప్రజాపిత బ్రహ్మ బాబా 1969లో దేహయాత్ర చాలించినప్పటి నుండి 2007 ఆగస్టు 25వ తారీకు వరకు సంస్థ రెండవ ముఖ్య సంచాలికగా సంస్థ అభివృద్ధికి, ప్రపంచవ్యాప్తంగా సంస్థ సేవా కేంద్రాల స్థాపనకు ఎనలేని కృషి చేశారు. వీరి స్మృతి దినము ప్రతి సంవత్సరము విశ్వ బంధుత్వ దినోత్సవంగా బ్రహ్మకుమారిస్ నిర్వహిస్తూ వస్తున్నారు.

### 25న ఎస్ ఆర్ ఆర్ కళాశాలలో



ఈనెల 25న ఎస్ఆర్ఆర్ కళాశాలలో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు బి కే విజయలక్ష్మి తెలిపారు. ప్రతి ఏటా ఎంతోమంది రోగులు, ప్రమాదాలకు గురైన వారు సకాలంలో రక్తం అందుబాటులో లేక మరణిస్తున్నారని, అటువంటి వారిని ఆదుకోవడానికి రక్త దాన కార్యక్రమం తోడ్పడుతుందని కరీంనగర్ బ్రహ్మ కుమారి శాఖల సంచాలిక బి కే విజయ్ తెలిపారు. ఈ నెల 25న జరిగే రక్తదాన శిబిరంలో స్థానికులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. రక్తదాన శిబిరంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి తమ సంస్థ తరఫున సర్టిఫికెట్ అందజేయడం జరుగుతుందన్నారు.

## ట్రాన్స్ ఫార్మర్లు లో రాగి దొంగిలించి అమ్ముతున్న ఆరుగురు వ్యక్తులు అరెస్టు



ఖమ్మం, నేటి శుభోదయ ::: రఘు నాథ పాలెం మండలం, అర్బన్ పోలీసు స్టేషన్ లో పలు దొంగతనాల్లో నిందితులుగా ఉన్న ఆరు గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్న పోలీసులు. రైతుల పంట పొలాల్లో ట్రాన్స్ ఫార్మర్లను దొంగిలించి అందులో ఉన్న కాపర్ ని తీసి అమ్ముతున్న ఈ ముఠా సభ్యులు. వారి వద్ద నుండి 100 కేజీల రాగి, 20, 000 వేల రూపాయలు స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లుగా తెలిపారు. కార్యక్రమంలో రఘు నాథ పాలెం సీఐ ఉస్మాన్ షరీఫ్ ఎస్సై నరేష్, ఎసై తేజేశ్వర్ రెడ్డి సిబ్బంది రాజు, సంజీవ్ పాల్గొన్నారు.

## పట్టణ పరిధిలోని ప్రతి వ్యాపారస్తుడు ట్రేడ్ లైసెన్స్ కలిగి ఉండాలి లేని వారిపై మున్సిపల్ చట్టాల ప్రకారం చర్యలు

### మునిసిపల్ కమిషనర్ మనోహర్



గుడివాడ, ఆగష్టు 23 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘ చట్టం, 1965లోని సెక్షన్ 263 మరియు 336 ప్రకారము పట్టణ పరిధిలోని ప్రతి వ్యాపారస్తుడు ట్రేడ్ లైసెన్స్ పొందాలని మున్సిపల్ సింహాద్రి మనోహర్ సూచించారు. గుడివాడ పురపాలక సంఘ కార్యాలయంలో కమిషనర్ మనోహర్ శనివారం ఆయనను కలిసిన మీడియాతో మాట్లాడారు. ట్రేడ్స్ గెజిట్ నోటిఫికేషన్ ప్రకారము అప్లికేషన్ పూర్తి చేసి, నిర్ణీత ఫీజు చెల్లించి ప్రతి వ్యాపారస్తుడు తప్పనిసరిగా డి అండ్ ఓ ట్రేడ్స్ లైసెన్స్ పొందాలన్నారు. అవగాహన లేముతో కొందరు వ్యాపారస్తులు ట్రేడ్ లైసెన్స్ తీసుకోవడంలో నిర్లక్ష్యం వహించడం సరికాదన్నారు. ఇప్పటికే స్పెషల్ డ్రైవ్ లు మొదలుపెట్టామని, గత 15 రోజుల వ్యవధిలో 3 వందల మంది వ్యాపారస్తులు కొత్తగా లైసెన్సులు పొందినట్లు కమిషనర్ తెలిపారు. లైసెన్సులు లేని వ్యాపారస్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కమిషనర్ హెచ్చరించారు.

## సంకల్ప బలమే విజయాలకు కేంద్రకం



ఖమ్మం, నేటి శుభోదయ::: జె.యన్.టి.యు విడుదల చేసిన ద్వితీయ సంవత్సర ఫలితాలలో ప్రియదర్శిని మహిళా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినులు అద్భుత ఫలితాలను అందించటంతో కళాశాలలో పండుగ వాతావరణం సంతరించుకుంది. కళాశాల ఛైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ సంకల్ప బలంతో సకల సౌకర్యాలను కల్పించి విద్యార్థినులను తీర్చిదిద్దుతున్న ఫలితమే ఈ ఫలితాలని జె.యన్.టి.యు పరిధిలోని కళాశాలల్లోనే అత్యుత్తమ ఫలితాలను ప్రియదర్శిని సాధించటం గర్వకారణమన్నారు. ఈ ఫలితాలు మరింత బాధ్యతగా ముందుకు వెళ్ళటానికి ప్రేరణగా ఉన్నాయన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ గోపాల్ మాట్లాడుతూ అధ్యాపక బృందం కృషి,యాజమాన్యం నిరంతర ప్రేరణ వల్లనే అత్యుత్తమ ఫలితాలను సాధించామన్నారు. అకడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ విజయం సాధించాలన్న పట్టుదల,తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చాలనే దృక్పథంతో ముందుకు సాగాలనే విషయం విద్యార్థినులకు ఈ ఫలితాలు తెలుపుతున్నాయి. ఫలితాలలో యం.భార్గవి 9.2,ఎ.శ్రీజ 9,యం.సాయి ప్రవీణ 8.85,టి.నందిని 8.65,వి.దక్షిత 8.65,జి.రంజిత 8.65,కె.మైత్రి 8.65,కె.తేజస్విని 8.65 జి.పి.ఎ సాధించారు. 8 జి.పి.ఎ సాధించినవారు ముప్పై మంది ఉండటం గమనార్హం. ఈ కార్యక్రమంలో వివిధ శాఖాధిపతులు,అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# శభాష్ మేడమ్

## విద్యార్థులతో కలిసి సైకిలింగ్ నేలకొండపల్లి



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: సైకిల్ తొక్కటం వలన కలిగే ప్రయోజనాలను వివరించేందుకు విద్యార్థులతో పాటు సైకిల్ తొక్కిన వ్యాయమ ఉపాధ్యాయురాలు వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల కు చెందిన విద్యార్థినులకు రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పీఎస్ఆర్ ట్రస్టు ద్వారా సైకిల్ అందించారు. వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆ పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయురాలు కె. అన్నపూర్ణ విద్యార్థినులకు అవగాహన కల్పించేందుకు వారితో పాటే సైకిల్ తొక్కారు. బోదులబండ నుంచి నేలకొండపల్లి వరకు సైకిల్ తొక్కుతూ విద్యార్థినులకుఅవగాహన కల్పించారు. టీచర్ విద్యార్థినులతో పాటు సైకిల్ పై నేలకొండపల్లి కి చేరుకున్న వ్యాయమ ఉపాధ్యాయురాలు ను పలువురు అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. విద్యార్థినులకు సైకిల్స్ అందించిన మంత్రి శ్రీనివాసరెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పి డి ఎస్ యూ విద్యార్థి పోరుబాటను విజయవంతం చేయండి




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:ఆగస్టు 23(నేటి శుభోదయ): ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి డి ఎస్ యు) ఆధ్వర్యంలో నీలం రామచంద్రయ్య భవన్ (ఎన్ ఆర్ భవన్) కోటగల్లి కార్యాలయంలో పత్రికా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యలు పరిష్కార దిశగా పిడిఎస్యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో సోమవారం 25 తేదీ నుండి 30 వరకు జరిగే విద్యార్థి పోరుబాటను విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ఫీజుల నియంత్రణ చట్టం లేకపోవడం వలన ప్రైవేటు,కార్పొరేట్ విద్యాసంస్థల్లో లక్షల రూపాయల వసూలు చేస్తున్నారన్నారు. నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలు,కళాశాలలను నడిపిస్తున్న, ఫీజులు దోపిడీ చేస్తున్న ప్రభుత్వాలు అడ్డుకట్ట వేయకపోవడం సిగ్గుచేటన్నారు. ప్రభుత్వ పాఠశాలలు,జూనియర్ కళాశాలలో మౌలిక వసతులు లేక టీచర్ పోస్టుల ఖాళీల మూలాన విద్య వ్యవస్థ కుంటుపడుతున్నదన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని కోరారు. విద్య బాగు కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యారంగానికి 7 శాతానికి మించి బడ్జెట్ కేటాయించకపోవడం మూలాన ప్రభుత్వ విద్యా వ్యవస్థ గాడి తప్పిందన్నారు. వెంటనే విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి నియమించకుండా కాలయాపన చేస్తూ 500 పైగా ఎంఈఓ,28 డిఇఓ పోస్టుల ఖాళీలల మూలాన క్షేత్రస్థాయిలో పరిశీలన చేసే విద్య అధికారులు లేకపోవడం వల్ల గురుకులాలలు,సంక్షేమ హాస్టల్లో నిత్యం విద్యార్థులు కల్తీ ఆహారంతో అస్వస్థకు గురవుతున్నారని వాపోయారు. రాష్ట్రంలో 8000 కోట్ల రూపాయల పైగా పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకపోవడం వలన విద్యార్థులు ఉన్నత చదువులకు దూరం అవుతున్నారన్నారు. తక్షణమే పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నిజామాబాద్ జిల్లాకు ప్రభుత్వ బాలికల డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే డిచ్పల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సొంత భవనాన్ని నిర్మించాలని డిమాండ్ చేశారు. నవీపేట్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు బాల బాలికలకు సొంత వసతిగృహాలు నిర్మించాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా నాయకులు నసీర్,వినోద్,సృజన్,వైష్ణవి,నందిని, మహేందర్,మనితేజ, కార్తీక్,విజయ్,మానస తదితరులు పాల్గొన్నారు.

## యూరియా మళ్లింపు చేస్తే కఠిన చర్యలు

### కృష్ణాజిల్లా కలెక్టర్ డి. కె. బాలాజీ

మచిలీపట్నం: ఆగస్టు 23 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) : జిల్లాలో యూరియాను మళ్లింపు చేస్తూ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ హెచ్చరించారు. జిల్లాలో యూరియా మళ్లింపు నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై శనివారం సాయంత్రం ఆయన కలెక్టరేట్లోని తన చాంబర్ నుంచి జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు, ఆర్డీవోలు, డీఎస్పీలు, తహసిల్దార్లు, వ్యవసాయ, మత్స్య, పరిశ్రమలు, మార్క్ఫెడ్, ప్రొహిబిషన్ ఎక్సైజ్ తదితర శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గత సంవత్సరం కంటే ఈ సీజన్లో దాదాపు 17 వేల మెట్రిక్ టన్నుల యూరియా అదనంగా అందుబాటులో ఉంచామని, అయితే కొంత మంది యూరియాను మళ్లింపు చేస్తూ కొరత సృష్టిస్తున్నారని, అట్టి వారిని గుర్తించి జాతీయ భద్రతా చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ యూరియా కేవలం వ్యవసాయ రైతులకు మాత్రమేనని, ఆక్వా, పరిశ్రమలు తదితర వ్యవసాయేతర అవసరాలకు వినియోగిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరిస్తూ యూరియా మళ్లింపుపై ఉక్కుపాదం మోపాలన్నారు. దీని పర్యవేక్షణ కోసం డివిజన్ స్థాయిలో ఆర్డీవో, మండల స్థాయిలో తహసిల్దారు, జిల్లాస్థాయిలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారితో కూడిన టాస్క్ఫోర్స్ కమిటీలు ఏర్పాటు చేసి తనిఖీలు చేపట్టాలని, ఆయా కమిటీలు సక్రమంగా పని చేసేలా పర్యవేక్షించాలని జాయింట్ కలెక్టర్కు సూచించారు. చేపల చెరువులు, పరిశ్రమలు సందర్శించి తనిఖీలు చేపట్టాలని, వారు సబ్సిడీ యూరియా వినియోగిస్తున్నారా, వినియోగిస్తే ఎక్కడ నుండి కొనుగోలు చేస్తున్నారు, గ్రామాల్లో అధికంగా యూరియా కొనుగోలు చేసిన వారు వ్యవసాయానికి మాత్రమే వినియోగిస్తున్నారా లేదా, డీలర్లు యూరియాను ఎవరికైనా మళ్లింపు చేస్తున్నారా అని క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టాలని, ఇందులో నిబంధనలకు విరుద్ధంగా వినియోగిస్తున్నట్లు గుర్తిస్తే తక్షణమే కేసులు నమోదు చేసి చట్టపర చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో మచిలీపట్నం, గుడివాడ, ఉయ్యూరు ఆర్డీవోలు కే స్వాతి, జి బాలసుబ్రమణ్యం, బిఎస్ హేలా షారోన్, వ్యవసాయ, మత్స్య, పరిశ్రమల శాఖల అధికారులు మనోహర్ రావు, నాగరాజా, ఆర్ వెంకట్రావు, మార్క్ఫెడ్ డిఎం మురళీ కిషోర్, డీఎస్పీలు సిహెచ్ రాజా, ధీరజ్ వినీల్, శ్రీనివాసరావు, తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ దిగ్గజ నేత సురవరం సుధాకర్ రెడ్డి మృతి పట్ల సంతాపం తెలిపిన మాజీ ఎంపీ నామ సంతాపం



ఖమ్మం, నేటి శుభోదయ ::: సిపిఐ దిగ్గజ నేత, సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి మృతి పట్ల బీఆర్ఎస్ మాజీ లోక్సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. రెండుసార్లు పార్లమెంట్కు ఎన్నికైన ఆయన ప్రజా సమస్యలపై ధైర్యంగా పోరాడారని కొనియాడారు. ప్రజల కోసం ఎల్లప్పుడూ నిబద్ధతతో పనిచేసి, దశాబ్దాలపాటు సిపిఐలో కీలక పాత్ర పోషించారన్నారు. ఆయన నీతి, నిజాయితీ, త్యాగస్ఫూర్తి అందరికీ ఆదర్శమని, పేదలు, కార్మికులు, రైతుల హక్కుల కోసం నిస్వార్థంగా పోరాడి, నిరాడంబరంగా జీవించారని గుర్తుచేశారు. స్వాతంత్ర సమరయోధుడు వెంకట్రామిరెడ్డి కుమారుడిగా తెలుగు ప్రజలకు గౌరవం తెచ్చారని, సిపిఐలో క్రమశిక్షణకు ప్రతీకగా నిలిచారని నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. జాతీయ స్థాయిలో ఆయన ప్రసంగాలు మేధావులను ఆకట్టుకోవడమే కాకుండా, ఆయన ఆలోచనలు కొత్త తరాలకు మార్గదర్శకమని తెలిపారు. సురవరం సుధాకర్ రెడ్డి మరణంవామపక్ష ఉద్యమాలకే కాకుండా తెలుగుప్రజలకు కూడా తీరని లోటు అని పేర్కొంటూ, ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలో కొనసాగుతున్న ఏడవ రోజు బి.ఎడ్.,బి.పి.ఎడ్ పరీక్షలు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:ఆగస్టు 23(నేటి శుభోదయ): తెలంగాణ యూనివర్సిటీలో ఏడవ రోజు జరిగిన బి.ఎడ్/ బి.పి.ఎడ్ పరీక్షకు ఉదయం 54 మంది విద్యార్థులకు గాను 46 మంది విద్యార్థులు హాజరైనారని 08 మంది విద్యార్థులు గైరాజరయ్యారు. మధ్యాహ్నం 46 మంది విద్యార్థులకు 44 మంది విద్యార్థులు హాజరు కాగా ఇద్దరు విద్యార్థులు గైరాజరయ్యారనీ ఆడిట్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఘంటా చంద్రశేఖర్ తెలిపారు.

## గుడివాడ ఆధ్యాత్మిక వైభవం మరింత పెంపొందించేలా గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తాం



### ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

నవరాత్రి ఉత్సవాలను భక్తులందరూ సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించిన ఎమ్మెల్యే

ప్రజలందరిపై ప్రథమ పూజ్యుడు... వినాయకుడు ఆశీస్సులు ఉండాలి

గుడివాడ ఆగస్టు 23 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): గుడుల వాడగా ప్రసిద్ధిగాంచిన గుడివాడలో ఆధ్యాత్మిక వైభవం మరింత పెంపొందేలా గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తామని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. ఉత్సవాలను భక్తులందరూ సంతోషంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. గుడివాడ పట్టణంలో ప్రాముఖ్యత కలిగిన మెయిన్ రోడ్డులోని శ్రీ విగ్నేశ్వర స్వామి వారి దేవాలయంలో ఈనెల 27వ తేదీ నుండి జరగనున్న గణపతి నవరాత్ర మహోత్సవాల ఆహ్వాన పత్రికలను రాజేందర్ నగర్ లోని తన స్వగృహంలో కమిటీ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శనివారం ఉదయం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నవరాత్రుల్లో స్వామివారి అలంకారాలు, పూజా కార్యక్రమాలు మరియు ఉత్సవ వివరాలను కమిటీ సభ్యులు ఎమ్మెల్యే రాముకు వివరించారు. ప్రజలందరిపై ప్రథమ పూజ్యుడు వినాయకుడు ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. నియోజకవర్గంలోని స్వామివారి దేవాలయాల్లో గణపతి నవరాత్ర ఉత్సవాల నిర్వహణకు దేవాదాయ శాఖ పరంగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఎమ్మెల్యే రాము తెలిపారు. గత ప్రభుత్వం మాదిరి కాకుండా ఉత్సవ పందిళ్ళకు ప్రభుత్వం సింగిల్ విండో అనుమతులు ఇస్తుందన్నారు. తొమ్మిది రోజులపాటు జరిగే ఉత్సవాలకు అవాంతరాలు తలెత్తకుండా పోలీస్ శాఖ అన్ని ముందస్తు చర్యలు తీసుకుందని, ఇప్పటికే కమిటీ సభ్యులకు అవగాహన కలిగించేలా ప్రభుత్వం అనేక కార్యక్రమాలను నిర్వహించినట్లు ఎమ్మెల్యే రాము చెప్పారు. గుడివాడలో ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణకు ఎల్లవేళలా తన సహకారం ఉంటుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ చైర్మన్ సాయన రాజేష్, ఈవో యార్లగడ్డ వాసు, సభ్యులు లోయ వాసు, పంచమర్తి శ్రీనివాసులు, రమణమూర్తి, పోతురాజు, వీరమాచినేని శైలజ, విజయలక్ష్మి, శారద, దుర్గ భవాని, గణపతి శాస్త్రి, దేవదాయ శాఖ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యత




పులిచెర్ల, ఆగష్టు 23,(నేటి శుభోదయ) :పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యత అని టిడిపి నాయకులు గుమ్మడి రామకృష్ణ నాయుడు, పంచాయతీ కార్యదర్శి సురేష్ అన్నారు. పులిచెర్ల మండలం పాలెం పంచాయతీ గుట్ట మీద దళితవాడలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర,స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించి, వర్షాకాలంలో పారిశుధ్యం పరిశుభ్రత కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. పారిశుద్ధ్య చర్యలు పాటించి, అంటూ వ్యాధులను నివారిస్తామని ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ ఆరోగ్య కేంద్ర నూతన వైద్యులకు శిక్షణ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:ఆగస్టు 23(నేటి శుభోదయ): శనివారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ రాజశ్రీ యూపీహెచ్సిలలో కొత్తగా జాయిన్ అయినా మెడికల్ ఆఫీసర్లకు ఓరియంటేషన్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారిణి మాట్లాడుతూ పిహెచ్సి నందు చేయవలసిన పనులు,రికార్డులు మెయింటెన్ చేయడం,నేషనల్ హెల్త్ ప్రోగ్రామ్స్ గురించి,ఏ ఎన్ సి నిర్వహణ గురించి,కీటక జనత వ్యాధుల గురించి,ఆరోగ్యశ్రీ,అసంక్రమిత వ్యాధుల గురించి వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి డాక్టర్ తుకారం రాథోడ్,ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రాజు,యన్ సి డి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సామ్రాట్ యాదవ్,ఎం సి హెచ్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సుప్రియ,డిప్యూటీ డెమో నాగలక్ష్మి,యు పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## కిరాణం షాప్ లే టార్గెట్గా ఆన్లైన్ మెసేజ్ లతో మోసం

### గూగుల్ పే లో నకిలీ మెసేజ్ చూపించి మోసం

### నిందితులను అరెస్టు చేసిన తలకొండపల్లి ఎస్ ఐ. శ్రీకాంత్




నేటిశుభోదయ/తలకొండపల్లి: తలకొండపల్లి మండలం కేంద్రంలోని వివిధ గ్రామాలలో కిరాణా షాపుల్లో ఆన్లైన్ నగదు బదిలీతో మోసాలు చేస్తున్న ముఠాను ఫిర్యాదు మేరకై అరెస్టు చేసిన తలకొండపల్లి ఎస్ ఐ. ఎ. శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం నాడు తలకొండపల్లి మండల కేంద్రంలో ఓం శ్రీ సాయికిరణ్ షాపు వద్దకు గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు వెళ్లి గూగుల్ పే ద్వారా 2000 రూపాయలు అమౌంటు పంపిస్తాం మాకు నగదు రూపంలో ఇవ్వండి అని చెప్పి తన ఫోన్ ట్రాన్సాక్షన్? చూపించడంతో అది నిజమని నమ్మి వాళ్లకు 2000 రూపాయలు నగదు ఇస్తాడు దాంతో వాళ్లు అక్కడ నుంచి వెళ్ళిపోతారు. తర్వాత నగదు జమ కాలేదు అని చూసి కటికల రవీందర్ మోసపోయాడు అని నిర్ణయించుకొని స్థానిక పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా ఎస్ఐ ఆదేశాల మేరకు వెంటనే క్రైమ్ కానిస్టేబుల్ బి. జాషువా దగ్గరలో ఉన్న సిసి కెమెరాలు తనిఖీ చేయగా నిందితులు చుక్కాపూర్ గ్రామానికి చెందిన వ్యక్తులుగా గుర్తించి వారిని అదుపులోకి తీసుకొని విచారించగా ముగ్గురు కలిసి కిరాణా షాపులు టార్గెట్ చేసుకొని గత కొన్ని రోజుల నుంచి గూగుల్ పే లో రిక్వెస్ట్ అమౌంట్ పంపి ఫేక్ ట్రాన్సాక్షన్ చూపించి చాలామందిని మోసం చేశారని విచారణలో తేలింది దాంతో చుక్కాపూర్ గ్రామానికి చెందిన దాసరి మహేష్, బేగరి నాని అమంగల్ చెందిన వద్యవత్ పవన్ అనే ముగ్గురు వ్యక్తుల నుంచి నగదు 2000 రూపాయలు మరియు మూడు సెల్ఫోన్లను స్వాధీనం చేసుకొని ఈ రోజు రిమాండ్ కు తరలించారు. కేసు లో నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్ఐ కె. శేఖర్, క్రైమ్ కానిస్టేబుల్ బి. జాషువా, కానిస్టేబుల్ శ్రీనివాస్, నిరంజన్ నాయక్,సంజీవరెడ్డిల ను ఎస్సై అబినందించారు.

## పల్లెటూరు రైతు బిడ్డ మెగా డీఎస్సీలో మొనగాడు



పులిచెర్ల, ఆగస్టు 23,(నేటి శుభోదయ) :జీవితానికి ఒక లక్ష్యం అనుకున్నది సాధించాలని ఆశయం, కష్టపడితే జీవితం బాగుంటుందని నమ్మకం, తల్లిదండ్రులకు ఆర్థిక భరోసా కలిగించవచ్చునని విశ్వాసం. ఇవి అన్ని నెరవేరాలంటే చదువు ఒకటే మార్గం అనుకున్నాడు, ఆ పల్లెటూరు రైతు బిడ్డ అదే ధ్యేయంతో పల్లెటూరు నుంచి విద్యాభ్యాసం సాగించి సాధారణ పాఠశాలలో చదివి భావితరానికి మార్గదర్శక గా నిలిచే ఉపాధ్యాయ పోస్టుకు ఎంపికయ్యాడు . ఆ పల్లెటూరు అబ్బాయి సింబల భాస్కర, చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం బోడిరెడ్డిగారి పల్లి పంచాయతీ ఆవుల పెద్దిరెడ్డి గారి పల్లికి చెందిన నాగరాజు పార్వతమ్మ దంపతుల కుమారుడు భాస్కర ప్రాథమిక విద్యాభ్యాసం స్థానిక పాఠశాల కల్లూరు జడ్పీ హైస్కూలు, ఇంటర్ మీడియట్ పీలేరు ప్రైవేట్ కళాశాలలో, డిగ్రీ బీఈడీ తిరుపతిలో చదివాడు. ఇలా సాధారణ పాఠశాలలో కళాశాలలో చదివి మంచి మార్కులు సాధించాడు ఇటీవల జరిగిన మెగా డీఎస్సీ పరీక్ష రాశాడు, ఈ ఫలితాల్లో అందర్నీ ఆశ్చర్యపరిచేలా మూడు ఉద్యోగాలకు ఎంపికయ్యాడు. పిజిటిలో 75 మార్కులతో జోన్ ఫోర్ లో ఒకటవ ర్యాంకు టీజీటీలో 77 మార్కులతో జోన్ ఫోర్ లో తొమ్మిదవ ర్యాంకు.. స్కూల్ అసిస్టెంట్ పోస్టుల్లో ఆరవ ర్యాంకు సాధించి తల్లిదండ్రులు స్నేహితులు సంబరాలు చేసుకున్న విధంగా శభాష్ అనిపించుకున్నాడు . కాబోయే నూతన ఉపాధ్యాయుడు సింబల భాస్కర్.

# అమ్మ ఆదర్శ కమిటీల ఆధ్వర్యంలోనే పనులు

### రాష్ట్ర ఇంటర్ బోర్డ్ జిల్లా ప్రత్యేక అధికారి దాసరి ఒడ్డెన్న

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:ఆగస్టు 23(నేటి శుభోదయ): ఇంటర్మీడియట్ విద్య బలోపేతం కోసం ప్రభుత్వం జూనియర్ కళాశాలలకు కేటాయించిన నిధులను ఖర్చు చేయడం అమ్మ ఆదర్శ కమిటీల ఆధ్వర్యంలోనే జరగాలని రాష్ట్ర ఇంటర్ బోర్డ్ నిజామాబాద్ జిల్లా ప్రత్యేక అధికారి దాసరి ఒడ్డెన్న అన్నారు. శనివారం సాయంత్రం నిజామాబాద్ జిల్లా ఇంటర్ విద్య కార్యాలయంలో జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ అధ్యక్షతన జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్ ల సమావేశం జరిగింది.ప్రత్యేక అధికారి దాసరి ఒడ్డెన్న మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో వివిధ మరమ్మత్తు పనులు,అభివృద్ధి పనులు చేపట్టడానికి గాను ఇంటర్ బోర్డు కేటాయించిన నిధులను అమ్మ ఆదర్శ కమిటీ చైర్ పర్సన్,ప్రిన్సిపల్ జాయింట్ అకౌంట్ తెరవాలని అన్నారు. మరమ్మతులు,అభివృద్ధి పనులు అమ్మ ఆదర్శ కమిటీల ఆధ్వర్యంలో చేయాల్సి ఉంటుందని అన్నారు.రాష్ట్ర ఇంటర్ బోర్డు కమిషనర్ ఆదేశాల మేరకు ప్రతి జూనియర్ కళాశాలలో విద్యార్థుల ఫేషియల్ రికగ్నిషన్ సిస్టం ద్వారా ఆన్లైన్ అటెండెన్స్ విధానం అమలు చేయాలని ఆదేశించారు. కళాశాలలో విద్యార్థులు హాజరు శాతాన్ని పెంచడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు.కళాశాలకు రాని విద్యార్థులను రప్పించేందుకు ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో అధ్యాపకులు కళాశాలకు రప్పించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ లను ఆదేశించారు.2025 – 26 విద్యా సంవత్సరంలో కళాశాలలలో చేరిన విద్యార్థుల డేటాను కంప్యూటర్లో నిక్షిప్తం చేయడంతో పాటు విద్యార్థుల యు డైస్ పూర్తి చేయాలని అలాగే అపార్,పెన్ నంబర్లను పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే కళాశాలలో ఫిజిక్స్ వాలా ఆన్లైన్ తరగతులను క్రమం తప్పకుండా నిర్వహించాలని రాష్ట్ర ఇంటర్ బోర్డు ప్రత్యేక అధికారి ఆదేశించారు.అలాగే అన్ని కళాశాలలలో విద్యార్థుల మానసిక ఉల్లాసం,శారీరక దృఢత్వం పెంచేందుకు వారంలో ఒకరోజు కచ్చితంగా క్రీడలను నిర్వహించాలని ప్రిన్సిపాల్ లను ఆదేశించారు. సమావేశంలో జిల్లా ఇంటర్ విద్యా అకడమిక్ సెల్ ప్రతినిధి నర్సయ్య,జిల్లాలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ లు పాల్గొన్నారు.శనివారం ఉదయం జిల్లా ఇంటర్ విద్య ప్రత్యేక అధికారి దాసరి వడ్డెన్న తో పాటు జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ లు డిచ్పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలను,నిజామాబాద్ బాలుర ఖిల్లా జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.కళాశాలలో విద్యాబోధన జరుగుతున్న తీరు,కళాశాలలో ఇంటర్ బోర్డు సూచించిన మేరకు నిర్వహణ తో పాటు అకడమిక్ అంశాలపై సమీక్ష నిర్వహించారు.సమావేశంలో ఆయా కళాశాల ల ప్రిన్సిపల్ లు,అధ్యాపకులు,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.




## సోషల్ వర్క్ లో సీ.హెచ్.ప్రగతి కి పీ హెచ్ డి ప్రధానం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:ఆగస్టు 23(నేటి శుభోదయ): తెలంగాణ యూనివర్సిటీ సోషల్ వర్క్ డిపార్ట్మెంటులో రీసెర్చ్ స్కాలర్ ప్రగతి కి పీహెచ్డీ అవార్డు ప్రధానం చేయడం జరిగింది.రీసెర్చ్ సూపర్వైజర్ డాక్టర్ రాజేశ్వరి పర్యవేక్షణలో "ఏ స్టడీ ఆన్ ఆటిట్యూడ్ ఎమాంగ్ స్టూడెంట్స్ టువార్డ్స్ హైయర్ ఎడ్యుకేషన్ - కెరీర్ ప్లానింగ్ ఇన్ కేజీబీవీ'స్ నిజామాబాద్ జిల్లా" అనే అంశంపై రీసెర్చ్ స్కాలర్ సీ.హెచ్.ప్రగతి పరిశోధన చేయడం జరిగింది.పీహెచ్డీ ఫైనల్ వైవా విజయవంతం కావడంతో పర్యవేక్షకులుగా వచ్చిన ఓయూ సీనియర్ ప్రొఫెసర్ ఫ్రాన్సిస్ చంద్రశేఖర్,తె.యూ సోషల్ సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ గంటా చంద్రశేఖర్ డాక్టరేట్ ప్రకటించారు. కేజీబీవీలో ప్రిన్సిపాల్ గా పనిచేస్తూ ఆ విద్యాసంస్థలపై క్షేత్రస్థాయిలో విజయవంతంగా పరిశోధన చేసిన సీ.హెచ్.ప్రగతిని ఈ సందర్భంగా అభినందించారు. కాగా ప్రస్తుతం సీ.హెచ్.ప్రగతి,నిజామాబాదులో సోషల్ వెల్ఫేర్ గురుకుల కాలేజీలో జువాలజీ లెక్చరర్ గా విధులు నిర్వహిస్తున్నారు.పీహెచ్డి వైవా కార్యక్రమంలో హెచ్ఓడి డా.అంజయ్య,గైడ్ సూపర్వైజర్ డా.రాజేశ్వరి,సోషల్ వర్క్ టీచింగ్ సిబ్బంది,రీసెర్చ్ స్కాలర్స్,విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ చెట్లను నాటాలి




గుడివాడ, ఆగష్టు 23 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) మొక్కలు నాటడం ద్వారా కాలుష్యాన్ని నివారించవచ్చని రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ అధ్యక్షా, కార్యదర్శులు నాగేశ్వరరావు, కిరణ్ బాబులు అన్నారు. శనివారం గుడివాడ నుంచి పామర్రు హైవేలో షుమారు 40 మొక్కలు నాటిన అనంతరం మాట్లాడారు. చెట్లద్వారా ప్రజలకు ఆక్సిజన్ వస్తుందని, అలాగే వేసవిలో చెట్ల నీడ నిస్తుందాన్నారు. ఈ కార్యక్రమం లో ,పాస్ట్ ప్రెసిడెంట్స్ . సుబ్రహ్మణ్యేశ్వర రావు,. శంకర రావు, ఉమామహేశ్వరరావు, సుహాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లాలో వాటర్ ప్లాంట్ ల దందా

### ఏమిటి అని ప్రశ్నించే వారిపై బెదిరింపులు
### లైసెన్స్ లేకపోయినా దగాయింపు



ఖమ్మం, నేటి శుభోదయ ::: మన నిత్య జీవితం లో అతి ముఖ్యమైనవి ఆహారం నీరే ముఖ్యం అనేది నగ్నసత్యం. ఆహారం విషయం అలా ఉంచితే నీరు కచ్చితంగా మనిషికి అవసరం. ఏ డాక్టర్ అయినా రోజుకి నాలుగు నుంచి ఎనిమిది లీటర్ల వాటర్ తాగమని చెపుతారు. మనిషి శరీరానికి నీరు చాలా అవసరం అని ఎన్నో అధ్యయనాల్లో నిరూపించారు. ఇవన్నీ ఇప్పుడెందుకు అంటారా అక్కడికే వస్తున్న బాస్. మనిషి సంపాదన కోసం ఎన్నో అడ్డదారులు తొక్కుతున్నాడు. అందులో ఈ మినరల్ వాటర్ బిసినెస్ ఒకటి అని చెప్పక తప్పదు. లైసెన్స్ లేకుండా వాటర్ ప్లాంట్ నడపడమే తప్పు, పైగా ఎవరైనా అడిగితే దురుసుగా సమాధానం చెప్పడం కొసమెరుపు. నాకు వాళ్ళు తెలుసు, వీళ్ళు తెలుసు అని రాజకీయంగా నాకు అండ ఉంది అని వచ్చే ప్రజల్ని బెదిరించి దగా చేయడం వెన్నతో పెట్టిన విద్య అని చెప్పక తప్పదు. ఇది ఎక్కడో కాదు ఖమ్మం నగరంలో తో పాటు, ఖమ్మం రూరల్, అర్బన్, తదితర అనేక మండలాల్లో కొన్ని వాటర్ ప్లాంట్ యజమానుల తీరు ఇది. అసలు వారికి వాటర్ యొక్క పిహెచ్ విలువ చెప్పమని అడిగితే పిహెచ్ అంటే ఏంటి సార్ అనే యజమానులు వారు ఉన్నారు అంటే అది అధికారులే చెప్పాలి. మినరల్ వాటర్ బాటిల్స్,ఇతర లూజ్ వాటర్ పేరుతో చేస్తున్న వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లు తోంది. వాటర్ పేరుతో నిలువు దోపిడి చేస్తున్నారనే ఆరోపణలు సర్వత వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి తక్షణమే చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు. దయ చేసి ఇలాంటి వారిపై చర్య తీసుకోవాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు. ఈ విషయం పై పోలీస్ డిపార్ట్మెంట్ వారు లేదా రెవెన్యూ డిపార్ట్మెంట్ వారు, ఆర్ డి ఓ స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది మరి.

## రేణుకాదేవి చిత్రపటానికి నివాళులర్పించిన రాజారెడ్డి



పులిచెర్ల, ఆగష్టు 23,(నేటి శుభోదయ) :కుటుంబం ఆత్మీయరాలైన రేణుకా దేవి ఆకస్మిక మృతి బాధాకరమని మనసును ఎంతో కలచి వేసిందని వైసిపి రాష్ట్ర నాయకులు వల్లివేడు రాజారెడ్డి అలియాస్ పృధ్విరెడ్డి అన్నారు. చెన్నైలో వల్లివేడు రాజారెడ్డి ప్రాణ స్నేహితులు తమిళనాడు రాష్ట్ర మంత్రి టీ ఆర్ బి రాజా తల్లి మాజీ కేంద్రమంత్రి టి ఆర్ బాలు సతీమణి రేణుకా దేవి అనారోగ్యంతో మృతి చెందారు సమాచారం అందుకున్న వల్లివేడు రాజారెడ్డి చెన్నైకి చేరుకుని టీ నగర్ లో రేణుకా దేవి కి నివాళులర్పించారు కుటుంబ సభ్యులైన పారిశ్రామిక వేత్త టీఆర్.బి రాజు షర్మిల దంపతులను సెల్వ కుమార్ ను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# సీఎంసీలోకి ఐఎంఎస్ఆర్ చైర్మన్ కు నో ఎంట్రీ

### గేటు వద్దే అడ్డుకున్న సెక్యూరిటీ సిబ్బంది
### లోనికి ప్రవేశించేందుకు యత్నం
### డిచ్ పల్లి సీఎంసీ వద్ద ఉద్రిక్తత



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:ఆగస్టు 23(నేటి శుభోదయ): డిచ్ పల్లి మండలంలోని నడిపల్లి వద్ద గల క్రిస్టియన్ మెడికల్ కళాశాల వద్ద ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. సీఎంసీ కళాశాలలోకి వెళ్లేందుకు ఐఎంఎస్ఆర్ (ఇంటిగ్రేటెడ్ మెడికల్ సైన్స్ రీసెర్చ్ సెంటర్) చైర్మన్ షణ్ముఖ మహాలింగం ప్రయత్నించడంతో సెక్యూరిటీ సిబ్బంది అడ్డుకున్నారు.ఈ ఘటన



శనివారం మధ్యాహ్నం చోటు చేసుకుంది.చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా (సీఎస్ఐ) ఆధీనంలోని వైద్య విద్య సంస్థ సీఎంసీతో గతేడాది ఐఎంఎస్ఆర్ సంస్థ ఒప్పందానికి వచ్చినట్లు తెలిసింది.అయితే అక్కడ పాలకమండలి నియామకంలో,పాలకవర్గ సభ్యుల నియామకాల్లో విభేదాలు బట్టబయలయ్యాయి.ఇటీవల కాలంలో సీఎంసీ నిర్వాహణ కోసం మెడికల్ కళాశాలలో చేపట్టిన డాక్టర్ల నియామకం,బోధనేతర సిబ్బంది,ఇతర సిబ్బంది నియామకంలో విభేదాలు బహిర్గతమయ్యాయి.అదే సమయంలో సీఎంసీ మెడికల్ కళాశాలకు ఎంసీఐ అనుమతి నిరాకరణ,సామాగ్రి కొనుగోళ్ళ వ్యవహారంలో చైర్మన్ కు,డైరెక్టర్ల మధ్య విభేదాలతో రచ్చకెక్కిన విషయం తెల్సిందే.ఈ విషయంలో ఇరువురు పోలీసులకు పరస్పర ఫిర్యాదులు చేసుకోగా కేసులు నమోదయ్యాయి. నిజామాబాద్ జిల్లాలోని జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న సీఎంసీ నిర్వాహణపై సీఎస్ఐకి,ఐఎంఎస్ఆర్ సంస్థకు మధ్య విభేదాల నేపథ్యంలో అక్కడ నిర్వాహణపై ఎవరికి వారు ఆధీపత్యం ప్రదర్శించే ప్రయత్నం జరుగుతుంది. ఇటీవల పక్షం రోజుల వ్యవధిలో మెడికల్ కళాశాల నిర్వాహణ అంతా తనదేనని ఐఎంఎస్ఆర్ చైర్మన్ షణ్ముగ మహాలింగం మీడియా ముందుకు వచ్చిన విషయం తెల్సిందే.అయితే నిజామాబాద్ కు చెందిన ప్రముఖ వైద్యులు అజ్జ శ్రీనివాస్ తనను సీఎస్ఐ పాలకమండలి డైరెక్టర్ గా నియమించిందని చెప్పుకొచ్చారు.ఇటీవల కాలంలో సీఎంసీలోకి ప్రవేశించేందుకు జరుగుతున్న ప్రయత్నాలు ఉద్రిక్త పరిస్థితులకు కారణమయ్యాయి.శనివారం సీఎంసీలోకి షణ్ముగ మహాలింగం ప్రవేశించేందుకు ప్రయత్నించగా ప్రధాన గేటు వద్ద సెక్యూరిటీ సిబ్బంది అడ్డుకున్నారు.అక్కడ సెక్యూరిటీ సిబ్బందితో వాగ్వివాదం జరిగింది. సీఎంసీపై పెత్తనం సీఎస్ఐదా?లేక ఐఎంఎస్ఆర్ సంస్థదా అనే చర్చలు జరుగుతున్నాయి. ఎందుకంటే శతాబ్దాల చరిత్ర కలిగిన సీఎస్ఐ డిచ్ పల్లిలో రెండు దశాబ్దాలు మెడికల్ కళాశాలను నిర్వహించిన విషయం తెల్సిందే.ఉమ్మడి రాష్ట్రంలో మూతబడిన సీఎంసీ కళాశాలను తెరిచి రన్ చేసేందుకు గతేడాది కాలంగా సీఎస్ఐ నిర్వాహకులు ప్రయత్నాలు చేస్తుండగా అందులో భాగంగా ఓ ప్రైవేట్ సంస్థతో లీజు ఒప్పందంతో పాటు నిర్వాహణ ఒప్పందం జరిగిన అది కార్యరూపం దాల్చకముందే గొడవలు షురూ అయ్యాయి.పోలీసు కేసులు,కోర్టు నోటీసుల నేపథ్యంలో దాని నిర్వాహణ మనుగడ ప్రశ్నార్థకంగా మారింది.సీఎస్ఐ నిర్వాహకులు ప్రైవేట్ సంస్థపై చేస్తున్న ఒప్పందంపై పునరాలోచనలో పడగా కొత్తగా ఐఎంఎస్ఆర్ సంస్థ మాత్రం కొత్త డైరెక్టర్లను, పాలకమండలిని నియమిస్తున్నామని కళాశాలను నిర్వహించి తీరుతామని చెబుతున్నారు. అయితే సీఎస్ఐ డైరెక్టర్ల నియామకంతో పాటు ఏకంగా ఐఎంఎస్ఆర్ సంస్థ చైర్మన్ ను సీఎంసీలోకి రాకుండా అడ్డుకోవడంతో వివాదం ముదిరి పాకాన పడింది.

## ఘనంగా రెండవ జాతీయ అంతరిక్ష దినోత్సవం

### భారతీయ అంతరిక్ష శాస్త్రవేత్తల మేధస్సును గౌరవిద్దాం!
### చంద్రయాన్-3 విజయం దేశ చరిత్రలో ఒక మైలురాయి
### రాకెట్ పరిజ్ఞానంలో దూసుకు పోతున్న భారత్
### అంతరిక్ష పరిశోధనలో శాస్త్రవేత్తల కృషిని విద్యార్థులు గుర్తించాలి
### విద్యార్థులకు శాస్త్రీయ అన్వేషణ పై అవగాహన అవసరం




పులిచెర్ల, ఆగష్టు 23,(నేటి శుభోదయ) : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ,మొగరాల నందు రెండవ జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని పురస్కరించుకొని రాకెట్ నమూనాలతో అవగాహన ర్యాలీని భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయులు వనపర్తి వెంకట సిద్దులు ఆధ్వర్యంలో నిర్వహించినట్లు పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు ఆదికేశవులు తెలిపారు. తదుపరి చిత్రలేఖన పోటీలు మరియు అంతరిక్ష విజ్ఞాన టాలెంట్ పోటీ పరీక్షను విద్యార్థులకు నిర్వహించి పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంసా పత్రాలతో పాటు జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మరియు భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయులు మాట్లాడుతూ చంద్రయాన్ - 3 విజయంలో ఇస్రో శాస్త్రవేత్తల మేధస్సు, కృషి మరియు విజయాలను కొనియాడుతూ ఇలాంటి ప్రత్యేకమైన కార్యక్రమాలను పాఠశాలలో నిర్వహించడం వల్ల విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం ,పోటీతత్వం, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం పై జిజ్ఞాసను కల్పించి ,శాస్త్రీయ అన్వేషణపై ఉచ్చుకతను కల్పించడానికి వీలవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వనపర్తి వెంకట సిద్ధులు, బాబు,రామమూర్తి ,ప్రమోదిని , విమలా విక్టోరియా, నీరజ , శైలజ,మోహన్ రావు, హరి తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీ వలకు చిక్కిన అవినీతి చేప

### లంచం తీసుకుంటూ పట్టుబడ్డ వీఆర్వో కే సత్యవతి



విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ప్రతినిధి ఆగస్టు : 24) విజయనగరం జిల్లా వేపాడ మండలం సింగరాయ వీఆర్వోగా పనిచేస్తున్న కే.సత్యవతి ఏసీబీ వలలో చిక్కింది. విజయనగరం ఎసిబి డీఎస్పీ రమ్య అందించిన వివరాల ప్రకారం.., రెవెన్యూ భూములకు ఓ రైతు ముటేషన్ కు దరఖాస్తు చేసుకోగా వీఆర్వో రూ.1.70 లక్షలు డిమాండ్ చేశారు. దీంతో గురువారం సాయంత్రం రైతు వేపాడ కల్లాల వద్ద రూ. లక్ష వీఆర్వో తీసుకుంటూండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడినట్లు చెప్పారు. ఎమ్మార్వో కార్యాలయంలో రికార్డులను అధికారులు పరిశీలించారు.

## ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు

### ఈ సందర్భంగా శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ....



నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు: మరియు కూటమి ప్రభుత్వం ఎన్నికల లో మహిళలకు హామీ ఇచ్చిన హామీలను తల్లికి వందనం, సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితం, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, లాంటి మహిళ అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తూ 29.08. 2025 తేదీన ఉదయం 10.00 గంటలకు ప్రత్తిపాడు మండల కేంద్రంలో నందమూరి తారకరామారావు గారి విగ్రహం వద్ద నుండి మ్.ర్.ఓ కార్యాలయం వరకు జరుగు "స్త్రీ శక్తి"మహిళల ర్యాలీ విజయవంతం చేయటం ద్వారా మహిళా శక్తిని చాటాలని కోరుతూ వట్టిచెరుకూరు మండలం, కాకుమాను మండలం, పెదనందిపాడు మండలం, ప్రత్తిపాడు మండలంలో మహిళలతో సమావేశం ఏర్పాటు చేసి ర్యాలీ విజయవంతం చేయాలని కోరారు.



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీ పెట్టి మహిళల ఆస్తిలో సమానహక్కు కానీ, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కానీ ఏర్పాటు చేసి మహిళల అభివృద్ధికి పునాది వేశారని ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు దీపం పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్లు ఇచ్చిన, డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలకు రుణాలు ఇచ్చిన, పసుపు కుంకుమ ద్వారా మహిళలను ఆదుకున్న, ఎన్నికల హామీలలో భాగంగా సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితం, తల్లికి వందనం ద్వారా తల్లికి ఎంతమంది పిల్లలు ఉంటే వారందరికీ ఎకౌంట్లో డబ్బులు జమ చేయటం, ఇప్పుడు స్త్రీ శక్తి ద్వారా ఉచిత బస్ ప్రయాణం లాంటి మహిళల ఆర్థిక ప్రమాణాలు మెరుగుపడే విధంగా వారిని మహిళా పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడం అది ఒక తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానికి చెల్లిందని అందుకే ప్రత్తిపాడు నియోజకవర్గంలోనే ప్రతి మహిళ చంద్రబాబు నాయుడు కి ధన్యవాదాలు తెలుపుతూ 29వ తారీకు జరిగే ర్యాలీ ద్వారా మహిళా శక్తిని ప్రపంచానికి తెలియజేయాలని అదేవిధంగా ప్రత్యర్థులు చేస్తున్న వ్యతిరేక ప్రచారాలను తిప్పి కొట్టి అందరూ ప్రభుత్వానికి అండగా నిలవాలని, రాబోయే రోజులలో ప్రత్తిపాడు నియోజకవర్గంలో మహిళలు పారిశ్రామికవేత్తలుగా రాణించాలని వారికి ఏ విధమైన సహాయ సహకారాలని అందించడానికి నేనెప్పుడూ సిద్ధంగా ఉంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీల అధ్యక్షులు మరియు మహిళా నేతలు మండల మహిళా అధ్యక్షులు, అనుబంధ కమిటీల సభ్యులు, సర్పంచులు ఎంపీటీసీలు, మిర్చి యార్డ్ డైరెక్టర్లు, నేటి సంఘాల సభ్యులు మరియు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు

## పాఠశాలలపై పీలేరు పోలీసుల ప్రత్యేక నిఘా

### విద్యార్థిని విద్యార్థులు విద్యను అభ్యసించి తమ లక్ష్యాలను చేరుకోవాలి - సిఐ యుగంధర్.



పులిచెర్ల, ఆగష్టు 23,(నేటి శుభోదయ) :పీలేరు పట్టణంలోని ప్రభుత్వ ప్రైవేటు, పాఠశాలలపై పీలేరు పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచారు. విద్యార్థిని విద్యార్థుల పట్ల పాఠశాలలకు వెళ్ళే సమయంలో ఎవరైనా ఆకతాయిలు అసభ్యంగా ప్రవర్తించిన, అనవసరంగా రాద్ధాంతం సృష్టించిన ఎంతటి వారినైనా సరే కఠిన చర్యలు తప్పవని పీలేరు అర్బన్ సీఐ యుగంధర్ హెచ్చరించారు. విద్యార్థినీ,విద్యార్థులు ధైర్యంగా క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి పాఠశాలలో చదువుకొని తమలక్ష్యాలను చేరుకోవాలని అన్నారు.ఎవరిపైన, ఎలాంటి అనుమానాలు ఉన్న వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.శనివారం ప్రభుత్వ పాఠశాల దగ్గర అనుమానంగా ద్విచక్ర వాహనాలలో తిరుగుతున్న ఆకతాయిలను విచారించి వారికి పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చారు.

# యూనివర్సిటీ పీజీ కళాశాలలో ఎంబీఏ కోర్స్ లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ఖమ్మం, నేటి శుభోదయ ::: నగరంలోని కాకతీయ యూనివర్సిటీ పీజీ కళాశాలలో ఎంబీఏ కోర్స్ లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ రవికుమార్ శనివారం తెలిపారు. ఐసెట్ 2025 ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు 25 ఆగస్టు న ప్రారంభం కానున్న వెబ్ ఆప్షన్స్ లో తమ కళాశాల కోడు 'కేయూ కేహెచ్ ఎస్ఎఫ్' ను మొదటి ప్రాధాన్యతగా ఎంచుకొని సీటు పొందాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 94406 52571, 99122 63863, 9391432797 నంబర్లను సంప్రదించాలాన్నారు.

## గణేష్ నిమజ్జనం రోజు తీసుకోవలసిన జాగ్రత్తలపై సమీక్ష సమావేశం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:ఆగస్టు 23(నేటి శుభోదయం)(సిరికొండ): వినాయక చతుర్థి పండగ ఈ నెల 27వ తేదీన జరుగుతున్నందున అధికారులు అనధికారులు తగిన జాగ్రత్త చర్యలు పాటించాలని,అదేవిధంగా నవరాత్రులు గడిచిన తర్వాత నిమజ్జన సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి స్థానిక తాహసిల్దార్ రవీందర్రావు మండలస్థాయి అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. నిమజ్జన సమయంలో చెరువుల వద్ద విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని,డీజే లు పెట్టవద్దని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో మనోహర్ రెడ్డి,ఎస్సై జె.రామకృష్ణ అధికారులు అనధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొల్లూరు మండలం పాతర్లంకలో కౌలు రైతు మురళీకృష్ణ ఆత్మహత్య





నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు: తెనాలి ప్రభుత్వ హాస్పిటల్ లో మృత దేహానికి నివాళులు అర్పించి, కుటుంబాన్ని పరామర్శించి మాజీ మంత్రి మరియు వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు . ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా ఆదుకుంటామని దైర్యం తెలియచేశారు. వారం క్రితం పురుగులమందు తాగిన కౌలు రైతు, ఆస్పత్రిలో ఇవాళ మృతి – 8 ఎకరాల పొలం కౌలుకు తీసుకుని సాగు చేస్తున్న ఈడుపుగంటి మురళీకృష్ణ (40) – సాగు ఖర్చులకు బ్యాంకులు, గ్రామస్థుల వద్ద రుణం తీసుకున్న కౌలు రైతు – వరదల వల్ల పంట పోయిందనే మనస్తాపంతో కౌలు రైతు ఆత్మహత్య....

# సిపి ముందర పలువురి బైండోవర్




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:ఆగస్టు 23(నేటి శుభోదయ): ఆదనపు జిల్లా మెజిస్ట్రేట్ – కమిషనర్ ఆఫ్ పోలీస్,నిజామాబాద్ ముందు 13 మందిని శనివారం బైండోవర్ చేయడం జరిగింది.గణేష్ విగ్రహాల నిమజ్జనం,మిలాద్-ఉన్ -నబి,దుర్గామాత ఉత్సవం సందర్భంగా పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య నిజామాబాద్ ఆదేశాల ప్రకారం,డీజే ఆపరేటర్లు,డీజే యజమానులు,ట్రబుల్ మాంగర్స్,బోధన్ డివిజన్ పరిధిలో గల వివిధ పోలీస్ స్టేషన్ల లలో గతంలో నమోదైన కేసుల లోని నిందితులను వచ్చే (6) నెలల పాటు సత్ప్రవర్తనను కొనసాగించుటకు డీజే యజమానులకు రూ.2 లక్షలు, ట్రబుల్ మాంగర్స్ కు 1 లక్ష డీజే ఆపరేటర్లకు రూ.50,000/- స్వంత పూచీకత్తు పై పి.సాయి చైతన్య ఆదనపు జిల్లా మెజిస్ట్రేట్ – కమిషనర్ ఆఫ్ పోలీస్,నిజామాబాద్ ముందు బైండొవర్ చేయబడ్డారు.పై పూచీకత్తు కాలంలో మళ్ళీ నేరాలు చేసినట్లు అయితే పూచీకత్తు ఇచ్చిన రూపాయలను జప్తు చేయబడునని లేని యెడల జైలు శిక్ష విధించబడును.

### ప్రతివాదుల యొక్క వివరాలు

బోధన్ టౌన్ పోలీస్ స్టేషన్ – 02, బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ – 05, ఎడపల్లి పోలీస్ స్టేషన్ – 03, రుద్రూర్ పోలీస్ స్టేషన్ -03 , మొత్తం (13) కేసులలో నిందితులను బైండ్ ఓవర్ చేసినట్లు తెలిపారు.

## ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వల్ల నీరు,నేల కలుషితమావుతాయి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:ఆగస్టు 23(నేటి శుభోదయ): సిరికొండ మండల కేంద్రంలో గల పీ యం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల – కళాశాలలో ఏకో క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులు మట్టి గణపతులను తయారు చేసి వాటికి రంగులు వేసి తమ సృజనాత్మకతను ప్రదర్శించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ జి.రాజేష్ రెడ్డి మాట్లాడుతూ "ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వలన నీరు,నేల కలుషితమవుతాయి. జలచరాల ప్రాణాలకు ముప్పు ఏర్పడుతుంది.కానీ మట్టి గణపతులు మాత్రం సహజంగా కరిగిపోతాయి.ఇవి ప్రకృతికి మేలు చేస్తాయి.మీరు చిన్న వయసులోనే మట్టి గణపతులను తయారు చేయడం ద్వారా సమాజానికి పర్యావరణ పరిరక్షణపై మంచి సందేశం ఇస్తున్నారు.పండుగ అనేది భక్తితో పాటు బాధ్యతను కూడా కలిగి ఉండాలి.అందరం కలసి పర్యావరణానికి హాని చేయని మట్టి గణపతులనే ఏర్పాటు చేసుకోవాలి.ఇదే నిజమైన గణేశ భక్తి" అని ఆయన విలువైన సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏకో క్లబ్ ఇన్‌చార్జ్‌లు జమున,సాయి వినయ్,రాజేందర్ పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.విద్యార్థులు స్వయంగా మట్టి గణపతులను తయారు చేసి పర్యావరణ హిత రంగులతో అలంకరించి అందరినీ ఆకట్టుకున్నారు.

## స్వీపింగ్ యంత్రాల ద్వారా జరుగుతున్న నైట్ శానిటేషన్ పనులను పర్యవేక్షణలో భాగంగా మేయర్ కోవెలమూడి. రవీంద్ర





నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు : నగరపాలక సంస్థ పరిధిలో ప్రధాన రహదారుల్లో స్వీపింగ్ యంత్రాల ద్వారా జరుగుతున్న నైట్ శానిటేషన్ పనులను శుక్రవారం రాత్రి నగరంపాలెంలో పరిశీలించి, ప్రతి రోజు షుమారు 40 కిలోమీటర్ల మేర రోడ్లను శుభ్రం చేయడం జరుగుతుందని, రానున్న కాలంలో మరి కొన్ని యంత్రాల ద్వారా నగరంలోని అన్ని ప్రధాన రహదారులను స్వీపింగ్ యంత్రాల ద్వారా శుభ్రం చేయడానికి చర్యలు తీసుకుంటామన్నామని తెలియజేస్తున్న నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర (నాని), నగర కమిషనర్ పులి శ్రీనివాసులు . ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారులు,శానిటరీ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో భక్తి శ్రద్ధలతో గణేష్ ఉత్సవాల నిర్వహణకు సహకరించాలి

## శాంతి కమిటీ, స్తంభాద్రి గణేష్ ఉత్సవ కమిటీ, మండపాల నిర్వాహకులతో సమన్వయ సమావేశంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్




ఖమ్మం, నేటి శుభోదయ ::: వినాయక నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాన్ని శాంతి సామరస్యాన్ని కాపాడుకుంటూ భక్తి శ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని పోలీసు కమిషనర్ సునీల్ దత్ సూచించారు. ఆగస్టు 27 నుంచి ప్రారంభం కానున్న గణేశ్ నవరాత్రుల ఉత్సవాల కోసం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. నగరంలోని సూర్య తేజ పంక్షన్ హాల్ లో శాంతి కమిటీ, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, నిర్వాహకులతో వినాయక నవరాత్రి విగ్రహాల ఏర్పాట్లు. బందోబస్తుపై




పోలీసు కమిషనర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ కమిషనరేట్ పరిధిలో జరుపుకొనే అతి పెద్ద ఉత్సవాల్లో ఒకటైన గణేష్ వేడుకలను ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా జరుపుకోవాలన్నారు. ప్రధానంగా మండపాల ఏర్పాటుకు ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ముఖ్యంగా మండపాల్లో డిజీ ఏర్పాటుకు అనుమతి లేదని, నిబంధనలను మండపం నిర్వాహకులు, కమిటీలు పాటిందాలని సూచించారు. గణేష్ మండపంలో 24 గంటల పాటు విధిగా వాలంటీర్లు తప్పనిసరిగా ఉండేలా చూడాలని, అంతే కాకుండా భక్తుల సందర్శనను దృష్టిలో ఉంచుకుని మండపాలలో క్యూలైన్లను ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సూచించారు. గణేష్ మండపాల నిర్వాహకులు, కమిటీ వివరాలు, మండపాల బాధ్యత వహించే వారి వివరాలు, ఫోన్ నెంబర్లతో కూడిన ఫ్లెక్సీలను మండపంలో ఏర్పాటు చేయాలన్నారు. గణేష్ శోభాయాత్రలో ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా నిర్వహించడానికి పోలీసులతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

### అన్ని శాఖల సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు

వినాయక ఉత్సవాల భద్రతకు సంబంధించి, పోలీసు, నగరపాలక సంస్థ అగ్ని మాపక శాఖ, నీటి పారుదల శాఖ, వైద్య శాఖ, విద్యుత్, రవాణా తదితర శాఖల అధికారులు, సిబ్బందితో కలిసి సమన్వయంగా పనిచేస్తూ, శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు సజావుగా జరుపుకునేలా కృషి చేస్తున్నామని తెలిపారు.

### నిమజ్జనానికి ప్రత్యేక ఏర్పాట్లు

వినాయక నిమజ్జనోత్సవానికి జిల్లా పరిధిలో ప్రత్యేక ఏర్పాటు చేస్తున్నామని పోలీస్ కమిషనర్ వెల్లడించారు. గణేష్ నిమజ్జనం కోసం భారీ పోలీసు బందోబస్తుతో పాటు అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు స్విమ్మర్స్, నిమజ్జనానికి వినియోగించే క్రేన్స్, లైటింగ్స్, సీసీ టీవీ కెమెరాలు జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. నిమజ్జనం సందర్భంగా చెరువులు, ఇతర నిమజ్జన నీటి కుంటల వద్ద వీధి దీపాలు, ఫ్లడ్ లైట్లు, అవసరమున్న మేర క్రేన్లను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. భక్తుల సౌకర్యార్థం గణేశ్ నిమజ్జనం జరిగే చెరువు కట్టల వద్ద విద్యుత్ లైట్లను. బారికేడ్లు, వైద్య సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం కమిటీ సభ్యులు కొన్ని సమస్యలను సీపీ దృష్టికి తీసుకెళ్లగా, స్పందించిన సీపీ సమస్యలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

### గణేష్ మండపాల నిర్వాహకులకు సూచనలు

https://policeportal.tspolice.gov.in/ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకొని అనుమతి పొందాలి.

రిజిస్ట్రేషన్ దరఖాస్తు చేస్తున్నప్పుడు కమిటి అధ్యక్షుడు/ కార్యదర్శి/



సభ్యులు/ నిర్వాహకుల పేర్లు మరియు సంప్రదింపు నంటర్లు పొందుపర్చాలి. విగ్రహం ఏర్పాటు స్థలం ప్రైవేట్ వ్యక్తికి చెందినదైతే, సంబందిత వ్యక్తుల నుండి ఎటువంటి అభ్యంతర లేదని ధృవీకరణ పత్రం పొందాలి. నిర్వాహకులు "విగ్రహాలను రహదారిలో కాని వివాదాస్పద స్థలాల్లో ప్రతిష్ఠించవద్దని విజ్ఞప్తి. ప్రధాన రహదారులపై మరియు ట్రాఫిక్ రద్దీగా వుండే రహదారులపై విగ్రహాలను ఏర్పాటు చేయరాదు. విద్యుత్ శాఖ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ నివారించేందుకు. నాణ్యమైన విద్యుత్ తీగలు మరియు పరికరాలు గణేష్ పందల వద్ద ఉపయోగించాలి. మండపాల వద్ద ఉదయం 6గంటల నుండి రాత్రి 10 గంటల వరకు మైక్ తో కూడిన స్పీకర్లు మినహా డిజే లకు అనుమతి ఇవ్వబడదు. గణేష్ మండపాల జియో ట్యాగింగ్ కోసం నిర్వాహకులు పోలీసులకు సహకరించాలి. గణేష్ విగ్రహాల ఊరేగింపు సమయంలో అసౌకర్యాన్ని నివారించేందుకు గణేష్ విగ్రహాల ఎత్తు తక్కువగా వుండేలా నిర్వాహకులు చోరవ తీసుకోవాలని విజ్ఞప్తి. నిర్వాహకులు వారి రోజు వారి కార్యక్రమాలు, విగ్రహాలను నిమజ్జనం చేసే స్థలం మరియు మార్గాన్ని తప్పనిసరిగా సమర్పించాలి. ఏదైనా పెద్ద కార్యక్రమం "అన్నదానం" మరియు ఇతర సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాట్లు ఉంటే ముందుగా పోలీసులకు తెలియజేసినట్లయితే, పోలీసులు తగినంత బందోబస్తు ఏర్పాట్లు చేస్తారు. గణేష్ విగ్రహాల వద్ద నిర్వాహకులు అసభ్యకరమైన నృత్యాలు, కార్యక్రమాలు చేపట్టకూడదు. విగ్రహాల దగ్గర మద్యం అమ్మకూడదు లేదా సేవించకూడదు. విగ్రహాల వద్ద రాజకీయ ప్రసంగాలు అనుమతించబడవు. ప్రతి గణేష్ మండపంలో ఇద్దరు సభ్యులు 24 గంటలు ఉండేలా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేసుకోవాలి. ఏదైనా అవాంఛనీయ సంఘటనలు మరియు అనుమానాస్పద వ్యక్తులు ఎవరైనా గణేష్ పందళ్ల చుట్టూ తిరుగుతుంటే సంబంధిత పోలీసులకు సమాచారం ఇవ్వాలని నిర్వాహకులకు విజ్ఞప్తి. ప్రతి గణేష్ మండపం వద్ద నోటీసు బోర్డును, పాయింట్ బుక్ ఏర్పాటు చేసి తప్పనిసరిగా నిర్వాహకుల సంప్రదింపు నంబర్లు మరియు వివరాలను పొందుపర్చాలి. ప్రతి గణేష్ మండపం వద్ద తప్పనిసరిగా విద్యుత్ శాఖ మరియు పోలీసులు, మున్సిపల్ కార్పొరేషన్, అగ్నిమాపక శాఖ వంటి సంబంధిత అధికారులందరి సంప్రదింపు నంటర్లను అందుబాటులో వుంచాలి. అగ్ని ప్రమాదాలను నివారించడానికి ప్రతి మండపం దగ్గర తప్పనిసరిగా ఫైర్ ప్రూఫ్ ఉండేలా చూసుకోండి. తగినంత నీరు ఇసుక అందుబాటులో వుండాలి.విగ్రహాల వద్ద దీపాలను వెలిగించేటప్పుడు అగ్ని ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే తప్పనిసరిగా స్టీల్ ప్లేట్లో దీపాలు ఉండేలా నిర్వాహకులు చూసుకోవాలి. ఏలాంటి జంతువు కూడా మండపంల్లోకి ప్రవేశించకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి నిర్వాహకులు అపరిచితులను అనుమతించకూడదు. మరియు మండపంలోకి ఎలాంటి సామాన్లు లేదా పార్సెల్లను అనుమతించవద్దు. మరియు కార్లు/మోటార్ సైకిళ్లు/స్కూటర్/ఇతర వాహనాలను మండపం దగ్గరగా పార్కింగ్ చేయకూడదు. ఆర్గనైజర్లు తప్పనిసరిగా తమ మండపం వద్ద సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి. నిమజ్జనం కార్యక్రమానికి పరిమిత సంఖ్యలోనే అనుమతించబడతాడు. ఊరేగింపు వాహనం ముందుగానే సిద్ధం చేసుకోవాలి. వాహనం యొక్క డ్రైవర్ మద్యం సేవించకూడదు. సరైన డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలి. ఊరేగింపు రోజున నిర్వాహకులు పోలీసులకు సహకరించాలి. ఉరేగింపులో ఉన్నప్పుడు మరియు నిమజ్జనం సమయంలో క్యూ లైన్లు పాటించాలి. నిమజ్జనం జరిగే ప్రదేశాలలో చిన్న పిల్లలు రాకుండా చూసుకోవాలి. సోషల్ మీడియాలో వచ్చే



పుకార్లను నమ్మవద్దు. అలాంటి ప్రచారాలు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి. సోషల్ మీడియాలో అసభ్యకరమైన మరియు మతపరమైన సందేశాల రూపంలో పుకార్లు వ్యాప్తి చేసే వ్యక్తులపై పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకుంటారు. గణేష్ మండపాల వద్ద ఈవ్ టీజింగ్, రాజకీయ నినాదాలు లేకుండా చూసుకోవాలి. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాద్ రావు, ఏసీపీలు రమణమూర్తి. ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, మహేష్, విద్యుత్ శాఖ ఏడి నాగార్జున, యాదగిరి పాల్గొన్నారు.

# ఈ నెల రివ్యూ మీటింగ్ లో ప్రతి ఒక్క పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ల పని తీరును పరిశీలించారు

## నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి, ఐ.పి.ఎస్.,



విశాఖపట్నం జిల్లా (నేటి శుభోదయ ప్రతినిధి ఆగస్టు : 23 ): కాన్ఫరెన్స్ హాల్ నందు పోలీసు ఉన్నతాధికారులతో కలిసి ఏడీసీపీలు నుండి ఇన్స్పెక్టర్ స్థాయి అధికారులతో ఏర్పాటు చేసిన ఈ నెల రివ్యూ మీటింగ్ లో ప్రతి ఒక్క పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ల పనితీరును పరిశీలించారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని నగరంలో పండుగ ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతముగా జరిగేలా అన్ని పోలీసు స్టేషన్ అధికారులకు సీపీ స్పష్టమైన అదేశాలు జారీ చేశారు. నగరంలో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో యాక్టీవ్ గా ఉన్న రౌడీ షీటర్లు,వారిపై పెడుతున్న నిఘా చర్యలను ఆరా తీశారు, నిన్నటి వరకూ నమోదు చేసిన న్ డీపీస్ కేసు వివరాలను సమీక్షించి, నగరం గుండా ఏటువంటి న్ డీపీస్ రవాణా జరగకుండా పూర్తిగా



నిరోధించాలని తెలిపారు. ట్రాఫిక్, క్రైమ్, లా అండ్ ఆర్డర్ లకు నిర్వహించిన ఈ నెల రివ్యూ మీటింగ్ నందు ఆయా విభాగాల పనితీరును సీపీ పూర్తిగా సమీక్షించారు. నగరంలో పోలీస్ స్టేషన్లో లాంగ్ పెండింగ్ లో ఉన్న కేసులు యొక్క వివరాలు, కేసు పెండింగ్ ఉండడానికి గల కారణాలు తెలుసుకొని సదరు పెండింగ్లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించివలసిందిగా ఆదేశించారు, కోర్టు తీర్పు వెలువరించిన కేసుల వివరాలు తెలుసుకున్నారు. సిపి ఇచ్చిన నంబరు కు వచ్చిన ఫిర్యాదులు ఆధారముగా పలు సమస్యాత్మక ప్రాంతాలను సిపి తెలియజేసి, ఆయా ప్రాంతాలకు సంబంధించిన స్టేషన్ ఎస్.హెచ్.ఓ లతో ఆయా సమస్యలకు పూర్తి అడ్డుకట్ట వేసేలా నిర్ణీత సమయంలో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతీ స్టేషన్ పరిధిలో యెటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరుగకుండా పూర్తిగా నివారించాలని, ఆయా స్టేషన్ పరిధిలో గల నిర్మానుష్యప్రాంతాలను, సమస్యాత్మక ప్రాంతాలను పరిశీలిస్తూ విజిబుల్ పోలీసింగ్, పీకేట్, అవసరం మేరకు డికాయ్ టీంలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. స్టేషన్ పరిధిలో శాంతి భద్రతలు పూర్తి అదుపులో ఉండాలనీ, గంజాయి ఎక్కడా ఉండరాదని, ఈవ్ టీజింగ్, ట్రిపుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్ వంటి ఏ స్టేషన్ పరిధిలోనూ చోటు చేసుకోకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, అందుకు అదనంగా వెహికల్, మెన్ ఇతర అవసరాలు ఏమైనా ఉన్నచో తనకు తెలియజేయాలని తెలిపారు. నగరంలో అన్ని పోలీస్ స్టేషన్ల లో కేసులు నమోదు చేస్తున్న తీరు, అధికారులు ఫిర్యాదు దారులతో ప్రవర్తిస్తున్న తీరు పై ఆరా తీసి, తగు ఆదేశాలు జారీ చేశారు. పొక్సో కేసుల పైన ఆరా తీశారు, నగరంలో క్రైమ్ రేటు తగ్గు ముఖం పట్టేలా రాత్రి పూట నిఘా మరింత పటిష్టం చేయాలనీ తెలిపారు. వి ఎం ఎస్(విజిటర్స్ మానిటరింగ్ సిస్టమ్) ను పూర్తిగా లా – ఆర్డర్ మరియు క్రైమ్ సిబ్బంది అందరూ వినియోగిస్తూ నిందితులను మరింత వేగముగా గుర్తించాలని తెలిపారు. సైబర్ క్రైమ్ పై మరింత బలోపేతం చేసే చర్యలపై చర్చించారు, ప్రజలకు పూర్తి అవగాహన అయ్యేలా మరిన్ని అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు, పలు కొత్త సాఫ్ట్ వేర్ లను తీసుకొని వినియోగించాలని సూచించారు. ఉమెన్ సేఫ్టీ కు ప్రధమ ప్రాధాన్యత ఇవ్వాలని, మహిళల పైన వేదింపులు, మహిళ మిస్సింగ్ సంబంధిత కేసులలో జాప్యం లేకుండా తక్షణమే స్పందించి ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానంలో వారితో వ్యవహరించాలన్నారు,పొక్సో కేసుల పైన ఆరా తీశారు. కోర్టు నందు కేసులు ఎటువంటి జాప్యం లేకుండా, కన్విక్షన్ పడే కేసులు సంఖ్య పెరిగే విధముగా చేయుటకు, అధికారులు మరియు సిబ్బంది సందేహాలను నివృత్తి చేసేందుకు లోక్ ఆధాలత్ నందు గతంలో కంటే మరిన్ని ఎక్కువ కేసులు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్లను ఆహ్వానించి పలు న్యాయ సంబంధిత అంశాలపై పరస్పరం చర్చించి, పోలీసు అధికారులు పలు న్యాయ సంబంధిత అంశాలలో తమ సందేహాలను పబ్లిక్ ప్రాసిక్యూటర్లను ను అడిగి నివృత్తి చేసుకున్నారు. వచ్చే నెల నిర్వహించబోవు రివ్యూ మీటింగ్ నందు ప్రతి పోలీస్ స్టేషన్ గత నెల కంటే మెరుగ్గా, క్రైమ్ తగ్గు ముఖం పట్టే విధముగా పోలీసింగ్ ఉండాలని తెలిపారు. నగర పోలీసు అధికారులు మరియు సిబ్బంది పూర్తి పారదర్శకముగా తమ విధులు నిర్వర్తించాలని, విధులలో ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా, అధికార దుర్వినియోగానికి పాల్పడినా, అవినీతికి పాల్పడినా తక్షణమే వారిపై కఠిన చర్యలు ఉంటాయనీ తెలిపారు. ఈ సమావేశంలో డి.సి.పి-01(ఎల్- ఓ) అజితా వేజెండ్ల, ఐ.పి.ఎస్. డి.సి.పి-02(ఎల్- ఓ) డి.మేరీ ప్రశాంతి, ఐ.పి.ఎస్., డి.సి.పి (అడ్మిన్) శ్రీ కృష్ణ కాంత్ పటేల్,ఐ.పి.ఎస్., నగర ఏ.డి.సి.పి లు, ఏ.సి.పి లు, స్టేషన్ ఎస్.హెచ్.ఓ లు, ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# నికార్సైన కమ్యూనిస్ట్ సురవరం సుధాకర్ రెడ్డి



విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ప్రతినిధి ఆగస్టు : 23 ) గాజువాక పెద్ద గంట్యాడ భారత కమ్యూనిస్ట్ పార్టీ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మృతి సిపిఐ పార్టీ కి తీరని లోటని సిపిఐ నేతలు స్పష్టం చేసారు పెద గంట్యాడ పో తిన సన్యాసి రావు భవన్ లో శనివారం సురవరం సుధాకర్ రెడ్డి సంతాప సభ పెద గంట్యాడ సీపీఐ కార్యదర్శి పెదపూడి దుర్గా రావు అధ్యక్షతన జరిగింది . తొలుత సిపిఐ నేతలు సుధాకర్ రెడ్డి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు . అనంతరం సిపిఐ జిల్లా సమితి సభ్యులు జి.ఆనంద్ ,కె.పోతయ్య , సీనియర్ నాయకులు పల్లేటి పోలయ్య , ఎల్లేటి శ్రీనివాస్ మాట్లాడుతూ సురవరం సుధాకర్ రెడ్డి రెండు సార్లు నల్గొండ లోక్ సభ నుంచి ఎన్నికయ్యారని అన్నారు. ఏ. ఐ.ఎస్ ఎఫ్ జాతీయ నేత గా , సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి గా పెద .బడుగు ,బలహీన వర్గాల కోసం ఎంతో కృషిచేశారని కొనియాడారు. ఇంకా ఈ కార్యక్రమం లో పోలయ్య , పెద పూడి దుర్గా రావు, జి.ఆనంద్ ,ఎల్లేటి శ్రీనివాస్, పోతయ్య ,కె.మాధవ రావు పాల్గొన్నారు

# విద్యార్థుల జీవితాలతో చెలగాటమా

## రెవల్లి రాజు సామాజిక కార్యకర్త



ఆమనగల్లు,ఆగస్ట్ 23(నేటి శుభోదయ): ఆమనగల్లు మండల కేంద్రంలో అసంపూర్తిగా ఉన్న ఇంటర్మీడియట్ మరియు డిగ్రీ,పాలిటెక్నిక్ కళాశాలలను తక్షణమే నిర్మాణం చేపట్టాలని ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు ఏర్పాటు చేసిన దీక్షకు సంఘీభావం తెలిపిన సామాజిక కార్యకర్త రేవల్లి రాజు.దీక్షకు మద్దతుగా ఆయన మాట్లాడుతూ స్థానిక ప్రజా ప్రతినిధులకు నిజంగా పేద విద్యార్థుల భవిష్యత్తుపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా తక్షణమే అసంపూర్తిగా ఉన్న ఇంటర్మీడియట్,డిగ్రీ,పాలిటెక్నిక్ భవనాన్ని త్వరిత గతిన పూర్తి చేయాలని రేవల్లి రాజు డిమాండ్ చేశారు.లేనిపక్షంలో విద్యార్థి లోకం ముక్తకంఠంతో ఉద్యమానికి సిద్ధమవుతారని తెలియజేస్తున్నాం.ప్రజా పాలనలో విద్యార్థుల సమస్యలను తీర్చాల్సిన ప్రభుత్వం ప్రేక్షక పాత్ర వహిస్తే విద్యార్థులు చాలా నష్టపోయే ప్రమాదం ఉన్నది.కావున స్థానిక శాసనసభ్యులు ప్రత్యేక దృష్టి వహించి అసంపూర్తిగా ఉన్న భవనాన్ని పూర్తి చేయాలని డిమాండ్ చేస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు.



## పిల్లలకు సామాజిక చైతన్యం కలిగించేలా బ్యాగ్ లెస్ డే నిర్వహణ

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

### బ్యాగ్ లెస్ డే సందర్భంగా మాక్ పోలింగ్ నిర్వహణ

### మోమినాన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: పిల్లలకు సామాజిక చైతన్యం కలిగించేలా బ్యాగ్ లెస్ డే నిర్వహించడం జరుగుతుందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, స్థానిక మోమినాన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ బ్యాగ్ లెస్ డే సందర్భంగా పిల్లలకు సామాజిక చైతన్యం కలిగించేలా వివిధ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని





అన్నారు. మోమినాన్ ప్రభుత్వ పాఠశాలలో ప్రజాస్వామ్యం, ఎన్నికల ప్రక్రియపై అవగాహన కల్పించేలా మాక్ పోలింగ్ నిర్వహించడాన్ని అదనపు కలెక్టర్ అభినందించారు. ప్రతి నెలా 4వ శనివారం ప్రభుత్వ పాఠశాలల్లో బ్యాగ్ లెస్ నిర్వహించడం జరుగుతుందని, పిల్లలు పుస్తకాలు లేకుండా పాఠశాలకు వచ్చి వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలిపారు. అదనపు కలెక్టర్ పర్యటన సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మోపాల్,ముదక్ పల్లిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

### వసతి గృహాలు,ఎంపీడీఓ,తహసీల్దార్ కార్యాలయాల సందర్శన



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:ఆగస్టు 23(నేటి శుభోదయ): మోపాల్,ముదక్ పల్లిలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి శనివారం రాత్రి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ముదక్ పల్లి గ్రామంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర వసతి గృహాన్ని,మోపాల్ మండల కేంద్రంలోని బీసీ బాలుర హాస్టల్,ఎంపీడీఓ,తహసీల్దార్ కార్యాలయాలను సందర్శించారు.మోపాల్,ముదక్ పల్లి హాస్టళ్లను తనిఖీ చేసి,విద్యార్థుల హాజరును పరిశీలించారు.విద్యార్థులకు రాత్రి భోజనంలో అందించిన ఆహార పదార్థాలు మెనూకు అనుగుణంగా ఉన్నాయా అని పరిశీలించారు. భోజనం సక్రమంగా అందిస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.స్టడీ అవర్స్,కిచెన్,స్టోర్ రూమ్ లను తనిఖీ చేసి,వార్డెన్ లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని, ప్రతి రోజు ఫేస్ రికగ్నిషన్ ద్వారా వంద శాతం హాజరు నమోదు జరగాలని అన్నారు.వసతి గృహాలలో అందుబాటులో





ఉన్న తాగునీరు,టాయిలెట్స్ తదితర సదుపాయాలు పరిశీలించి,ఇంకనూ ఏమైనా సౌకర్యాలు అవసరం ఉన్నాయా అని ఆరా తీశారు. విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అన్నారు. అంతకుముందు కలెక్టర్ మోపాల్ ఎంపీడీఓ,తహసీల్దార్ కార్యాలయాలను సందర్శించారు.స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధత ఏర్పాట్ల గురించి ఎంపీడీఓ రాములు నాయక్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఓటరు జాబితాను పరిశీలించి,పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తగా పరిశీలన చేయాలని సూచించారు.ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సమర్థవంతంగా నిర్వహించేలా సన్నద్ధమై ఉండాలని అన్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్,భూభారతి దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యల గురించి డిప్యూటీ తహసీల్దార్ సరితను ఆరా తీశారు.దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.

## 31 డిఫెన్స్ మద్యం బాటిల్స్ తో తన ఇంటి వద్ద పట్టుబడి నారు




విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ప్రతినిధి ఆగస్టు : 23 ) అసిస్టెంట్ కమిషనర్, విశాఖపట్నం,సి హెచ్.వి. మహేష్ కుమార్ ఆదేశాల మేరకు ఎ. సి. ఎన్ఫోర్స్మెంట్ వింగ్, విశాఖపట్నం సిబ్బంది ఎక్సైజ్ నెరముల కొరకు నిర్వహించిన పెట్రోలింగ్ లో జీవీఎంసీ పరిధి లో గల, ఏ స్ ర్ కాలనీ,మల్కాపురం, విశాఖపట్నం వద్ద డిఫెన్స్ మద్యంను కలిగిన కే. శ్రీనివాస్ రావు%నా/రా% తాతారావు అనుబడు వ్యక్తి సుమారు 35000? విలువ గల 31 డిఫెన్స్ మద్యం బాటిల్స్ తో తన ఇంటి వద్ద పట్టుబడి నారు.నేర నిర్ధారణ అనంతరం సదరు ముద్దాయిని అరెస్టు చేసి గోపాలపట్నం ఎక్సైజ్ స్టేషన్ కు తదుపరి విచారణ నిమిత్తం అప్పగించడం జరిగినది. ఈ రైడ్ లో పాల్గొన్న సిబ్బంది పి, ఈ ఐ 'ఎస్ అయిన సి హెచ్.రాజేశ్వరి, ఎస్.శ్రీనివాస్, పి, ఈ ఎస్ ఐ 'ఎస్ ఎల్ . అరుణకుమారి, పి.అప్పారావు పి, ఈ హెచ్ సి కే.వెంకట్రావు పి, ఈసీ లు పి.మహేశ్వరీ,కే.ఎస్. వీరభద్ర జి.విజయ్ కుమార్ ,ఏ దేవిచంద్ర.పాల్గొన్నారు.

## ఆంధ్రకేసరి శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలు



విశాఖపట్నం ( నేటి శుభోదయ ప్రతినిధి ఆగస్టు : 23): శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు 154వ జయంతిని పురస్కరించుకుని నగర పోలీస్ కమిషనర్ కార్యాలయం ఆవరణలో టంగుటూరి ప్రకాశం పంతులు చిత్ర పటానికి నగర పోలీస్ కమిషనర్ డా.శంఖబ్రత బాగ్చి, ఐ.పి.ఎస్. పుష్పమాల వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా టంగుటూరి ప్రకాశం పంతులు స్మరించుకుంటూ భారత స్వాతంత్ర్య చరిత్రలో టంగుటూరి ప్రకాశం పంతులు (1872 ఆగస్టు 23 - 1957 మే 20) తెలుగువారి ఆత్మస్థైర్యానికి నిలువుటద్దంలా నిలిచిన నాయకుడు టంగుటూరి ప్రకాశం పంతులు ... దేశ స్వాతంత్ర్యం కోసం సమస్తమూ త్యాగం చేసిన దేశభక్తుడు... స్వాతంత్ర్యం అనంతరం పదవిలో ఉన్నా లేకున్నా ప్రజాసంక్షేమమే ఊపిరిగా బతికిన అసలైన ప్రజా నాయకుడు... ఉమ్మడి ఆంధ్ర తొలి ముఖ్యమంత్రిగా ఆ రోజుల్లోనే 14 నీటి పారుదల ప్రాజెక్టుల నిర్మాణాన్ని ప్రారంభించిన రైతు బాంధవుడు అయిన ప్రకాశం పంతులు రాష్ట్రానికి, దేశానికి అందించిన సేవలు చిరస్మరణయం అని గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపీ అధ్యక్షతన నగర పోలీసు ఉన్నతాధికారులు, కమిషనరేట్ సిబ్బంది, ఆర్మ్డ్ రిజర్వ్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొని ఆంధ్రకేసరి, ఆంధ్రరాష్ట్ర తొలి ముఖ్యమంత్రి శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు నివాళులు అర్పించారు.

## ఎరువులు షాపులపై విజిలెన్స్ అధికారులు దాడులు



విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ప్రతినిధి ఆగస్టు : 23 ) అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో ఎరువులు షాపులపై విజిలెన్స్ అధి కారులు శనివారం దాడులు నిర్వహించారు ఎరువుల స్టాక్ తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు ఎరువులు ఏ ధరలకు విక్రయిస్తున్నారో ఆరా తీశారు విక్రయించిన ఎరువులకు రసీదులు ఇస్తున్నారో లేదో అడిగి తెలుసుకున్నారు ఎరువులు పురుగు మందుల విక్రయాల్లో నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవని హెచ్చ రించారు ఈ దాడులు పట్టణ పోలీసులు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# స్త్రీ శక్తితోనే మహిళల్లో ఆర్థిక స్వావలంబన

### చంద్రబాబుకు మహిళలు నీరాజనాలు

### సీతంరాజు సుధాకర్ వెల్లడి



విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ప్రతినిధి ఆగస్టు : 23 ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళా పక్షపాతని మహిళల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని వారి ఆర్థికస్వావలంబన కోసం ఈ నెల 15వ తేదీన స్త్రీశక్తి పేరిట మహిళలకు ఉచిత బస్సు సర్వీసులను ప్రవేశపెట్టి దేశంలోనే అత్యుత్తమ ప్రజానాయకుడి గాను, పాలనా దక్షుడు గాను పేరొందారని విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ ఇన్చార్జి,ఎన్టీఆర్ వైద్య సేవ చైర్మన్ సీతంరాజు సుధాకర్ అన్నారు ఎన్నికల్లో కూటమి పార్టీలు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాల అమల్లో భాగంగా మహిళల కోసం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు సర్వీసులపై వారికి అవగాహన కల్పించేందుకు శనివారం సాయంత్రం 35వ వార్డు పండావీధిలో దక్షిణ నియోజకవర్గం లోని 14వార్డు లకు చెందిన మహిళలతో



ఏర్పాటు చేసిన సమా వేశానికి సుధాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ మహిళలు బస్సులో నిలబడి ప్రయా ణించకుండా రాష్ట్ర ప్రభుత్వం ఒకటి,రెండు నెలల్లో 1700 కొత్త పోస్టులను కొనుగోలు చేస్తున్నట్లు ప్రకటించారు ముఖ్యంగా విశాఖపట్నం రూరల్ ప్రాంతాల నుండి వ్యాపారాల కోసం విశాఖ పట్నం వస్తున్న మహిళలకు ఉచిత బస్సు సర్వీసుల వల్ల నెలకు 3000 రూపాయలకు పైగా ఆదా జరుగుతోందని ప్రతి మహిళ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ లకు రుణపడి ఉండాలని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అనేక పథకాలు ప్రవేశపెట్టిందని వాటి ప్రయోజనాలు ప్రజలు పొందుతున్నారని మున్ముందు కూటమి ప్రభుత్వం మరిన్ని పథకాలు, సేవలను అందిస్తుందని చెప్పారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల కోసం అనేక ఆలోచనలు చేస్తున్నారని విశాఖపట్నం ను అన్ని రంగాల్లోనూ అగ్ర గామిగా నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు ఈ సందర్భంగా సుధాకర్ ను మహిళలు శాలువా గజ మాల పూలకిరీటంతో సత్క రించారు ఈ సమావేశంలో కార్పొరేటర్లు విల్లూరి భాస్కర రావు,ఉరికిటి నారాయణ రావు కోడూరు అప్పల రత్నం గొలగాని వీరారావు,గోడె నరసింహాచారి,35వ వార్డు టిడిపి అధ్యక్షులు బుచ్చ రామిరెడ్డి,సీఎం రమణ, మైనార్టీ నాయకులు అబ్దుల్ చిన్న రహమాన్,మహిళా నాయకులు కేదారి లక్ష్మి, పద్మావతి,శ్రీదేవి,బుచ్చ కాంతమ్మ,రాధమ్మ చంద్రావతి మునెమ్మ, వెంకటరత్నం, సూరాడ రాజేశ్వరి,విల్లూరి చక్రవర్తి ఎర్నాకుల జగదీశ్వర రావు,వలిశెట్టి తాతాజీ నాయని నాగభూషణం, నాయని వెంకటరమణ తది తరులు పాల్గొన్నారు.

# వైసీపీలో ఫీడ్ బ్యాక్ వ్యవస్థ లేదా ?

- ఫీడ్ బ్యాక్.. అనేది అందరికీ చాలా అవసరం. స్విగ్గిలో ఫుడ్ ఆర్డర్ చేస్తే..
- ఫీడ్ బ్యాక్ ఇవ్వండి అని ఇచ్చే దాకా వదిలి పెట్టరు. అది ఒక్కటే కాదు..
- ఎవరైనా అంతే. ఎందుకంటే ఆ వచ్చే ఫీడ్ బ్యాక్‌ను బట్టి తాము తప్పులు ఏమైనా చేస్తే వెంటనే దిద్దుకుని బాగుపడాలని అనుకుంటారు.
- ఏం తప్పులు చేసినా భరించాల్సిన అవసరం కష్టమర్లకు ఉండదు.
- ఇది ఒక్క వ్యాపార సంస్థలకే కాదు.. ప్రజలతో సంబంధం ఉన్న ప్రతి ఒక్కరికి వర్తిస్తుంది. రాజకీయ పార్టీలకు అయితే ఇంకా చాలా ముఖ్యం.
- వైసీపీ అలాంటి వ్యవస్థను పట్టించుకుంటున్నట్లుగా లేదు.
- ఎన్డీఏకు సపోర్ట్ - క్యాడర్ అభిప్రాయాలేంటో తెలుసుకున్నారా ?



విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ప్రతినిధి ఆగస్టు : 23 ) ఒకప్పుడు టీడీపీ, జనసేన పార్టీ కలిసి పని చేశాయి. ఆ సమయంలో బీజేపీ పొత్తులో లేదు. కేంద్రంలో అధికారంలో ఉంది కాబట్టి.. వైసీపీ సహకరించింది అంటే.. క్యాడర్ కొంత వరకూ సర్దుకున్నారు. కానీ టీడీపీ, జనసేనతో కలిసి వైసీపీని పాతాళంలోకి బీజేపీ తొక్కేసింది. అలాంటప్పుడు మళ్లీ ఆ కూటమికి ప్రత్యక్షంగా మద్దతు ఇవ్వడం అనేది సాధారణ వైసీపీ కార్యకర్తలు జీర్ణించుకోలేకపోతున్నారు. ముఖ్యంగా ముస్లింలు, దళితులు. వారు సోషల్ మీడియాలో జగన్ పై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వారి అభిప్రాయాలను వైసీపీ ఎందుకు పట్టించుకోదు

### అన్నీ జగన్ కోసమే చేస్తే క్యాడర్ ఎందుకు ?

జగన్ రెడ్డి కోసమే వైసీపీ ఉందని.. ఆయన లాభం.. ప్రయోజనాల కోసం వైసీపీ పని చేస్తుందన్న విధంగా నిర్ణయాలు ఉంటున్నాయి. ఆయన వెనుక ఉన్న వారంతా ఆయన బానిసలని.. ఆయన ఏది చెబితే అది పాటిస్తారని అనుకుంటున్నారు. అందుకే పెళ్లిళ్లకు వెళ్లినప్పుడు కూడా కొంత మందికి మోకాళ్ల దండాలు పెట్టే డ్యూటీలను వేస్తున్నారు. ఈ మైండ్ సెట్ తో.. అందర్నీ -ఎల్లకాలం తన వెనుక తిప్పుకోగలం అనేది అమాయకత్వం. రోజు రోజుకు క్యాడర్ నమ్మకం కోల్పోతోంది. క్యాడర్ అభిప్రాయాలను.. ఇంత కాలం వారికి నూరిపోసిన భావజాలాన్ని కూడా తానే నవ్వులాటగా తీసుకునే పరిస్థితి వస్తే వారు మాత్రం ఏం చేయగలరు?

### ఓ సిద్ధాంతం లేకపోతే పార్టీ ఎలా ఉంటుంది ?

బీహార్‌లో లాలూ ప్రసాద్ యాదవ్ కు ఓ సిద్ధాంతం ఉంది. ఆయన బీజేపీని వ్యతిరేకిస్తారు. ఎందుకంటే.. దళితులు, ముస్లింలు ఆయనకు మద్దతిస్తారు. బీజేపీతో వెళ్తే వారు దూరమవుతారు. అందుకే లాలూ యాదవ్ జైలుకు వెళ్లడానికి కూడా సిద్ధపడ్డారు కానీ.. ఎప్పుడూ బీజేపీతో రాజీపడలేదు. పోరాడుతూనే ఉన్నారు. ఆ ప్రతిఫలంగానే .. పార్టీ బతికింది. కానీ జగన్ రెడ్డి ఏం చేస్తున్నారు?. తన ఓటు బ్యాంకును మోసం చేసి బీజేపీతో రాజీ పడిపోయారు. ఇప్పుడు ఆయన పార్టీని ఎలా బతికించుకోగలుగుతారు?. ఓటు బ్యాంక్ విశ్వాసం కోల్పోతే.. పార్టీల పునాదులు కదిలిపోతాయి. ఇప్పుడు వైసీపీకి అదే జరుగుతోంది.

## అక్రమ వడ్డీ,అధిక వడ్డీ వ్యాపారుల పై పోలీసుల మెరుపు దాడులు పోలీస్ కమిషనర్ ఆదేశాలతో విస్తృత స్థాయిలో దాడులు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:ఆగష్టు 23(నేటి శుభోదయ) : నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఐ.పి.యస్,ఆదేశాల మేరకు నిజామాబాద్,ఆర్మూర్,బోధన్ డివిజన్ పోలీసులు అక్రమ వడ్డీ వ్యాపారులపై శనివారం తెల్లవారుజామున దాడులు నిర్వహించారు.ఎలాంటి అనుమతులు లేకుండా,రిజిస్ట్రేషన్ సైతం లేకుండా అనేకమంది అక్రమంగా ఫైనాన్స్ లు ఏర్పడి,ఇలా అక్రమ వడ్డీ వ్యాపారం నిర్వహిస్తున్నారని ఫిర్యాదుల మేరకు ఈ దాడులు జరిపారు.సామన్య పేద కుటుంబాలకు చెందిన వారి అవసరాలను ఆసరాగా చేసుకొని,ఫైనాన్స్ పేరుతో వారి వద్ద నుండి అధిక వడ్డీలు వసూలు చేస్తూ వీరిని ఆర్థికంగా మరింత ఇబ్బందులకు గురి చేస్తున,ఈ అక్రమ వడ్డీ వ్యాపారులపై కఠినచర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య,ఐ.పి.యస్,హెచ్చరించారు.

**ఈ సందర్భంగా లభ్యమైన పూర్తి వివరాలు ఈ దిగువ విధంగా గలవు.**

1) చెక్కులు నిజామాబాదులో - 137,వాటి విలువ 10,14,11,370/- ఆర్మూర్ లో - 62,వాటి విలువ 30,36,000/- బోధనలో - 00 2).ప్రామిసరీ నోట్స్ నిజామాబాదులో= 170, వాటి విలువ=7,10,73,870/- ఆర్మూర్ లో =324, వాటి విలువ 4,97,10,000/- బోధన్ లో= 00 3).బాండ్ పేపర్స్ నిజామాబాదులో = 00 ఆర్మూర్ లో =49, వాటి విలువ=1,85,30,500 /- బోధన్ లో = 00 4).ల్యాండ్ డాక్యుమెంట్స్ నిజామాబాదులో=99 ఆర్మూర్ లో=05 బోధన్ లో = 00 5) నిజామాబాదులో నగదు మొత్తం రూపాయలు= 1,21,92,750/-

## ఒక్కసారి వాడి వదిలేసే ప్లాస్టిక్ వద్దే వద్దు

### స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్రను జయప్రదం చేయండి

### జేవి రత్నం, స్థాపక కార్యదర్శి, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జీవో




విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ప్రతినిధి ఆగస్టు : 23 ) ఒక్కసారి వాడి వదిలేసే ప్లాస్టిక్ వద్దే వద్దు అని గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జీవో వ్యవస్థాపక కార్యదర్శి జే వి రత్నం పేర్కొన్నారు. శనివారం ఉదయం మల్కాపురంలోని లోని సెయింట్ ఆన్స్ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, కోరమండల్ ఫెర్టిలైజర్స్ గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒల నేతృత్వంలో స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా రెండు వందల మంది విద్యార్థులకు గుడ్డ సంచులు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒక్కసారి వాడి వదిలేస్తే ప్లాస్టిక్ వద్దే వద్దన్నారు. ప్రతి ఒక్కరూ పర్యావరణహితంగా జీవించాలని కోరారు వస్తున్న వినాయక చవితి దృష్టిలోనికి తీసుకొని కాలుష్యం కలిగించే వ్యర్థాలను సముద్రాలలో జలవనరులలో కలపరాదన్నారు. మన గాలి నిరూ భూమి కాలుష్య రసాయనాలు భారలోహాల బారిన పడకుండా కాపాడవలసిన బాధ్యత మానవాళిదే అన్నారు. ప్రతి విద్యార్థి పర్యావరణహితంగా జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ గెసెల్లా, ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రేమ కుమారి, వైస్ ప్రిన్సిపాల్ జి లలిత, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎన్ ఆదిలక్ష్మి, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జీవో కోఆర్డినేటర్ జె రాజేశ్వరి, యాక్షన్ ఎయిడ్ కర్ణాటక సంస్థ, అనకాపల్లి ఫెసిలిటేటర్ ఐ కృష్ణ కుమారి తదితరులు మాట్లాడారు.

## ఏపీలో పెన్షన్ల పై తాజా అప్డేట్..




విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ప్రతినిధి ఆగస్టు : 23 ) ఏపీ లో సదరం సర్టిఫికేట్ లో 40% కంటే ఎక్కువ ఉండి టెంపరరీ దిజబిలిటీ అని ఉన్న వారికి పెన్షన్ కాన్సలేషన్ నోటీసులను ఎస్ ఎస్ పెన్షన్ పోర్టల్ డబ్ల్యు ఈ ఏ వారి లాగిన్ లో రిమూవ్ చేయడం జరిగినది. వీరి యొక్క పెన్షన్ యధావిధిగా కొనసాగుతుంది. అయితే అసలు సదరం సర్టిఫికేట్ జెనరేట్ కాని వారికి మాత్రం పెన్షన్ రద్దు అవుతుంది. అలాగే పెన్షన్ రకం మార్పు చేసిన వారికి కూడా కొత్తగా మార్పు చేసిన పెన్షన్ రకాన్ని బట్టి వారికి అమౌంట్ వస్తుంది. పెన్షన్ రద్దు అయిన వారిలో ఎవరైనా విడో పెన్షన్ పొందేందుకు అవకాశం ఉంటే వారికి ఎంపీడీఓ లాగిన్ లో అప్పీల్ తర్వాత ఆప్షన్ ద్వారా మార్పు చేస్తారు.

## మౌంట్ ఎల్బ్రస్ శిఖరాన్ని అధిరోహించిన

### ఏపీకి చెందిన డీఎస్పీ హర్షిత



విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ప్రతినిధి ఆగస్టు : 23 ) ఏపీకి చెందిన డీఎస్పీ హర్షిత యూరప్ లోనే అత్యంత ఎత్తయిన మౌంట్ ఎల్బ్రస్ శిఖరాన్ని (5,642 మీటర్లు) అధిరోహించి అరుదైన ఘనత సాధించారు. ఈ సందర్భంగా ఆమెను హోంమంత్రి అనిత అభినందించారు. డీఎస్పీ హర్షిత సాధించిన విజయం పోలీస్ యూనిఫామ్లో ఉన్న ప్రతి మహిళకు స్ఫూర్తిదాయకమన్నారు. దృఢ సంకల్పం, నిరంతర కృషి, అసమాన పట్టుదలతో ఆమె ఈ విజయం సాధించారని అనిత అన్నారు.

## రాజమండ్రి జైలు - జగన్‌కు అదో భయం!

విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ప్రతినిధి ఆగస్టు : 23) రాజమండ్రి జైలుకు వెళ్లేందుకు జగన్ రెడ్డి నిరాసక్తత చూపుతున్నారు. ఆ జైలంటే ఆయనకు భయంగా ఉంది. అక్కడికి వెళ్లి మిథున్ రెడ్డిని పరామర్శించాల్సి ఉంది. అందుకోసం డేట్ కూడా పదిరోజుల ముందే రెడీ చేసుకున్నారు. కానీ ఇప్పుడు మళ్లీ తూచ్ అన్నారు. రాజమండ్రి జైలుకు వచ్చేందుకు జగన్ రెడ్డికి తీరిక లేదని వైసీపీ తాజాగా ప్రకటించింది. మూడు రోజుల ముందు జైల్లో మిథున్‌రెడ్డిని పరామర్శించి జగన్ 25న వచ్చి ఓదారుస్తారని బొత్స ప్రకటించారు. రెండు రోజుల్లోనే మాట మార్చారు. ఇప్పుడు ఆయన పర్యటన రద్దు అయిందని వినాయక చవితి తర్వాత వస్తారని కొత్త కబుర్లు చెబుతున్నారు. లిక్కర్ స్కామ్ నిందితుల్ని తప్ప అందర్నీ జైలుకెళ్లి పరామర్శించారు జగన్. కానీ లిక్కర్ స్కాములో అరెస్ట్ అయిన వారు ఆయనకు అత్యంత ఆప్తులు. ఇంకా చెప్పాలంటే తన దురాశ కోసం బలైన వాళ్లు. వాళ్లను పరామర్శించడానికి జగన్ కు మనసు ఒప్పడం లేదు. మిథున్‌రెడ్డి జైలుకెళ్లి చాలా కాలం అవుతున్నా పరామర్శించకపోవడంతో విమర్శలు వస్తున్నాయి. దీంతో ఆయన సలహా బృందం.. పరామర్శించేందుకు వెళ్తున్నట్లుగా ఓ లీక్ పడేశారు. కానీ నిజంగా జగన్ కు రాజమండ్రి జైలుకు వెళ్లేందుకు ధైర్యం చాలడం లేదని అనుకోవచ్చు. చంద్రబాబుపై తప్పుడు కేసులు పెట్టి అదే జైల్లో పెట్టారు జగన్. యాభై రోజుల పాటు మానసిక ఆనందం పొందారు. ఇవాళ అదే జైల్లో .. తనవల్ల జైలు పాలైనా మిథున్ రెడ్డిని పరామర్శించేందుకు వెళ్లాల్సి వస్తోంది. ఇది ఆయనకు భయం కలిగిస్తుంది. రేపోమాపో ఆయన కూడా అదే జైలుకు వెళ్లాల్సి ఇస్తుందన్న భయంలో ఉన్నారు. అందుకే.. అక్కడికి పరామర్శకు వెళ్లేందుకు ఆయనకు ధైర్యం చాలడం లేదన్న సెటైర్లు వినిపిస్తున్నాయి.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620